


ESTD: 1999
www.voodayam.com

# వుదయం

కరీంనగర్ 01-03-2026 ఆదివారం సంపుటి : 14 | సంచిక :82
SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY
రూ. 4.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily
Simultaneously Published from Karimnagar, Hyderabad, Adilabad, Khammam, Guntur & Warangal
Follow us on




# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

## రాష్ట్రమంతటా 99 రోజుల కార్యాచరణ, ప్రత్యేక లోగో

- మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రణాళిక
- ఈ కార్యక్రమంలో ప్రతి అధికారి పాల్గొనాల్సిందే
- జీహెచ్ఎంసీని ప్రణాళికా బద్ధంగా విభజించాం
- కోర్ అర్బన్ రీజియన్‌లో పనుల కార్యాచరణపై దృష్టి పెట్టాలి
- ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి
- ప్రతి శాఖకు సొంత భవనం ఉండి తీరాల్సిందే
- సొంత భవనాల నిర్మాణాల కోసం బడ్జెట్ ప్రతిపాదనలివ్వండి
- ప్రభుత్వ కార్యాలయాల్లో అమల్లోకి ఈ ఫైల్ విధానం
- ప్రభుత్వ కార్యదర్శులతో సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

జూన్ 2న ఘనంగా తెలంగాణ పండుగ

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :** రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. 99 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమ కార్యాచరణ కోసం ప్రత్యేక లోగో రూపొందిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం చేపడుతోన్న కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమంలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులందరూ బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల ప్రణాళిక జరగబోతుందన్న సీఎం.. అప్పటి వరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా ఉంచాల్సిందేన్నారు. జూన్ 2 తెలంగాణ కు పండుగ అన్న సీఎం అంతా ఘనంగా జరుపుకోవాలని అధికారులకు సూచించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇందులో ప్రతి అధికారి పాల్గొనాల్సిందేననీ ఎవరికీ మినహాయింపు లు ఉండవన్నారు.

మిగతా 2లో



*ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. అభివృద్ధి పనులు.. ప్రజోపయోగా కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికకు శ్రీకారం చుట్టబోతున్నాం. జూన్ 2న తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల పండుగ సంబురంగా జరుపుకుందాం.*

*– సీఎం రేవంత్ రెడ్డి*

## ఈ ప్రభుత్వం మీది.. అండగా ఉంటాం

మదీనా బస్సు ప్రమాద బాధిత కుటుంబ సభ్యులకు సీఎం భరోసా
పరిహారం చెక్కుల అందజేత



7



# ఇరాన్‌పై క్షిపణుల వర్షం

## ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌ల సంయుక్త దాడి
## ప్రతి చర్యలకు దిగిన ఇరాన్

- ఒకవైపు అణు ఒప్పందంపై చర్చలు నడుస్తుండగానే ఇరాన్‌పై క్షిపణులతో దాడి
- ఇరాన్ ఎప్పుడూ సహనాన్ని, సంయమనాన్ని ప్రదర్శించింది
- దురాక్రమణదారులు చింతించేలా చేస్తాం : ఇరాన్ ప్రభుత్వం

**ఫిబ్రవరి 28, వుదయం డెస్క్ :** ఒకవైపు అణు ఒప్పందంపై చర్చలు నడుస్తుండగానే శనివారం ఇరాన్‌పై క్షిపణుల వర్షం ప్రారంభమైంది. అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త దాడి తర్వాత ఇరాన్ తన ప్రతిచర్యను ప్రారంభించడంతో శనివారం ఖతార్‌లోని అమెరికా సైనిక స్థావరం దగ్గర అత్యవసర సైరన్‌లు వినిపించాయి, అబుదాబి, బహ్రెయిన్ లలో కూడా పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. బహ్రెయిన్‌లో, అమెరికా నేవీ ఐదవ నౌకాదళం ప్రధాన కార్యాలయం క్షిపణి దాడికి గురైందని ఆ దేశ ప్రభుత్వం తెలిపింది. ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తన దురాక్రమణదారులను వారు చేసిన పనికి చింతించేలా చేస్తామని, ఇప్పుడు అమెరికా స్థావరాలు తమకు చట్టబద్ధమైన లక్ష్యాలు అని కూడా పేర్కొంది. శనివారం ఉదయం అమెరికా, ఇజ్రాయెల్ తమ దేశంపై దాడి ప్రారంభించిన తర్వాత విడుదల చేసిన తొలి ప్రకటనలో, తమ దేశంపై అమెరికా, యూదు పాలకులు పాల్పడుతున్న సైనిక దురాక్రమణ అంతర్జాతీయ చట్టాన్ని, ఐక్యరాజ్యసమితి చార్టర్ సూత్రాలను ఉల్లంఘిస్తోందని, ఉద్రిక్తతలను నివారించడానికి, ప్రాంతీయ స్థిరత్వాన్ని కాపాడటానికి ఇరాన్ ఎప్పుడూ సహనాన్ని, సంయమనాన్ని ప్రదర్శించిందని ఇరాన్ ప్రభుత్వం పేర్కొంది. పశ్చిమాసియా/మధ్యప్రాచ్య ప్రాంతంలో యుద్ధం మరింతగా వ్యాపిస్తుందని భయపడుతున్నందున అనేక దేశాలలో ఎయిర్ స్పేస్ (విమానాలు తిరగడానికి లేకుండా) మూసివేశాయి. అయితే, ఇరాన్ ప్రతీకార దాడులకు ప్రధాన లక్ష్యాలు అమెరికా లేదా ఇజ్రాయెల్ సైనిక స్థావరాలు కావచ్చు. ఏ యుఎస్ స్థావరాలు లక్ష్యంగా మారే అవకాశం ఉంది?

మిగతా 2లో

## పేదల ఇళ్ల జోలికి వస్తే భరతం పడ్తాం

- కాంగ్రెస్ పేదల ఇళ్లను కూల్చడమే పనిగా పెట్టుకుంది
- ఇవ్వాల్సింది పోయి.. లాక్కుంటోంది
- అసైన్డ్, ఇనాం, భూదాన్ భూములు ఎవరి చేతుల్లో ఉన్నాయో లెక్క తీయాలి
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- వెనుగుమట్ల నిరాశ్రయులకు పరామర్శ



2

## ఇరాన్ పై దాడి : అప్రమత్తమైన భారత విమానాశ్రయాలు

*దేశవ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాలు, ముఖ్యంగా ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయాలను, విమాన మళ్లింపులు, షెడ్యూల్ చేయని ల్యాండింగ్‌లు, ప్రయాణీకుల సౌకర్యాలను నిర్వహించడానికి సిద్ధంగా ఉంచినట్టు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడి జరిగిన నేపథ్యం పశ్చిమాసియా ప్రాంతంలో విస్తరిస్తున్న ఘర్షణల నడుమ సంసిద్ధత, ప్రతిస్పందన చర్యల పై అందరు భాగస్వాములతో కలిసి పౌర విమానయాన మంత్రి కె. రామ్ మోహన్ నాయుడు సమగ్ర సమీక్షను నిర్వహించారని మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన తెలిపింది.*

3



## ఛత్తీస్ గడ్ అసెంబ్లీలో 'మాజీ'ల హల్‌చల్

- సభను తిలకించిన 120 మంది మాజీ మావోయిస్టులు
- స్వాగతం పలికిన డిప్యూటీ సీఎం
- రెడ్ కార్పెట్ పరిచి, గులాబీ పూలు ఇచ్చి మరీ లోపలికి ఆహ్వానం
- ప్రజాసమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తాం : మావోలు



2

## 'పవర్' రికార్డ్



- ఒక్కరోజే గరిష్ఠంగా 6,057 మెగావాట్ల విద్యుత్ వినియోగం
- గత ఏడాది మార్చి 11న 5,816 మెగావాట్ల రికార్డ్
- ఈ సారి ఫిబ్రవరిలోనే భానుడి ప్రతాపం

2

## బాలికల ఆరోగ్య సంరక్షణతో భవిష్యత్తు సురక్షితం

- బాలికలు హెచ్ పి వి టీకాను తప్పక వినియోగించుకోవాలి
- కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రిలో రాష్ట్రవ్యాప్తంగా హెచ్‌పీవీ టీకాకరణ ప్రారంభం
- 90 రోజుల ప్రచారంలో భాగంగా 4 లక్షల బాలికలకు ఉచిత సింగిల్ డోస్ టీకా లక్ష్యం : వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర



రాష్ట్రవ్యాప్తంగా 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల సుమారు 4 లక్షల బాలికలకు 90 రోజుల వ్యవధిలో టీకాలు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టమని, ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక ముఖ్యమైన ముందడుగు అని తెలిపారు. జీవనశైలి మార్పులు, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి కారణాలతో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, తెలంగాణలో ప్రతి సంవత్సరం సుమారు 55 వేల నుండి 60 వేల క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని, వచ్చే ఐదేళ్లలో ఈ సంఖ్య 10 శాతం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ సవాలును ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించిందని తెలిపారు. ములుగు, ఆదిలాబాద్ వంటి దూర ప్రాంతాల్లో కూడా కీమోథెరపీ సేవలను విస్తరించడంతో పాటు ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశామని, మొబైల్ స్క్రీనింగ్ యూనిట్ల ద్వారా వ్యాధిని ముందుగానే గుర్తించే చర్యలు తీసుకుంటున్నామని, ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా విస్తృత పరీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు.

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్రంలో బాలికల ఆరోగ్యాన్ని కాపాడడం ద్వారా రాష్ట్ర భవిష్యత్తును సురక్షితం చేయవచ్చని రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర నరసింహ అభిప్రాయపడ్డారు. శనివారం హైదరాబాద్‌లోని కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో రాష్ట్రవ్యాప్తంగా హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకాకరణ కార్యక్రమాన్ని రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ తో పాటు కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాజస్థాన్ లోని అజ్మీర్ నుంచి వర్చువల్‌గా దేశవ్యాప్తంగా ప్రారంభించగా తెలంగాణకూ అనుసంధానంగా నిర్వహించబడింది. ఇందులో భాగంగా కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర జాతీయ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

మిగతా 2లో

## రోడ్లు ఉంటేనే పెట్టుబడులు, పరిశ్రమలు

- రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి నిర్మాణ రంగం కీలకం
- మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధికి సర్కార్ ప్రాధాన్యత
- అభివృద్ధి లక్ష్యంగా విజన్ 2047 లక్ష్యంతో ముందుకు
- బిల్డర్స్ నేషనల్ మేనేజింగ్ కమిటీ, జనరల్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. రోడ్లు, భవనాల నిర్మాణంలో నాణ్యతకు అత్యున్నత ప్రాధాన్యం కల్పిస్తూ వేగవంతమైన అభివృద్ధి లక్ష్యంగా విజన్ 2047 లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకమని, ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బిల్డర్లకు పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మేనేజింగ్ కమిటీ, జనరల్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి మాట్లాడారు.

మిగతా 2లో

# 'విద్యా' సిఫార్సులపై రచ్చ

## భగ్గుమన్న ఉపాధ్యాయ, రాజకీయ వర్గాలు

- ఉపాధ్యాయుల వేతనాలు హేతుబద్ధీకరించాలంటూ ప్రభుత్వానికి సిఫార్సులు
- జీతాలు కాదు, కమీషన్లు కట్ చేయాలని డిమాండ్
- ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని ఆల్టీమేటం

నివేదికను మూసీలో **పారేయండి**
కేంద్రమంత్రి బండి సంజయ్



2

విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించేలా **సిఎం నిర్ణయాలు**
మాజీ మంత్రి హరీశ్ రావు



2

టీచర్లపై **ఎందుకీ మంట**
ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు

*ఆకునూరి మురళి కమిషన్ నివేదికపై పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలోని ఓ శాఖలో సీనియర్ స్వీపర్ నెల జీతం రూ. 2 లక్షలు ఉందని స్వయంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు చెబుతుంటే, ఐఏఎస్‌కు సమానంగా వివిధ దశలను దాటుకుని వచ్చిన టీచర్లకు ఎందుకు జీతాలు మెరుగ్గా ఉండకూడదు? అని ప్రశ్నిస్తున్నాయి.*

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణలో విద్యాకమిషన్ సిఫార్సులపై ఉపాధ్యాయ, రాజకీయ వర్గాలు భగ్గుమన్నాయి. రాష్ట్రం లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వేతనాలు మార్కెట్ ప్రమాణాల కంటే గణనీయంగా ఎక్కువగా ఉన్నాయని, వీటిని సమీక్షించి హేతుబద్ధీకరించాలంటూ కమిషన్ చేసిన సిఫార్సులపై మండిపడుతున్నాయి. టీచర్లకు జీతాలు కాదు.. లీడర్లకు కమిషన్లు కట్ చేయాలి అని ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతుండగా, కమిషన్ నివేదికపై బీఆర్ఎస్, బీజేపీలు భగ్గుమంటున్నాయి.

మిగతా 2లో

## ఆరోగ్య సంరక్షణకు హెల్త్ మిషన్ 100



- గ్రామీణ మహిళలకు డిజిటల్ హెల్త్ ప్రొఫైల్
- రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 2 నుంచి జూన్ 9 వరకు నిర్వహణ
- టీ-డయాగ్నస్టిక్స్ ద్వారా 30 రకాల మెడికల్ పరీక్షలు ఉచితం
- 42 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు లబ్ధి



**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ఎఎంస్) :** ప్రజల ఆరోగ్య సంరక్షణకు పెద్దపీట వేసిన రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మహిళలు, వృద్ధులు, చిన్నారులలకు ప్రాధాన్యం ఇస్తూ మార్చి 2 నుంచి జూన్ 9 వరకు 'హెల్త్ మిషన్-100' పేరిట ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిద్ధమైంది. టీ–డయాగ్నస్టిక్స్ ద్వారా దాదాపు 42 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు 30 రకాల మెడికల్ పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నది. గ్రామీణ మహిళలకు డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందిచటంతో పాటు పలు కార్యక్రమాలకు తెలంగాణ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు కావాల్సిన సౌకర్యాలపై అధికారులు దృష్టి సారించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా.. మార్చి 2 నుంచి 31 వరకు.. పీహెచ్‌సీలలో గైనకాలజీ, పిల్లల, కంటి, ఎముకలు, దంత వైద్య నిపుణులతో ప్రత్యేక వైద్య సేవలు అందిస్తారు. 33 గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్‌లో ప్రత్యేక వృద్ధాప్య చికిత్స శిబిరాలు, స్క్రీనింగ్ పరీక్షలు చేయనున్నారు. రక్తహీనత, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్, ఐరన్ మాత్రల పంపిణీ చేయనున్నారు. స్కూళ్లు, అంగన్ వాడీ కేంద్రాల్లో ఆర్‌బీఎస్‌కే ద్వారా విద్యార్థులకు కంటి చూపు పరీక్షలు, పోషకాహారం, వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వనున్నారు. ఏప్రిల్ 1 నుంచి 15 వరకు క్యాన్సర్‌ను నోటిఫైడ్ వ్యాధిగా ప్రకటించటం, క్యాన్సర్ కేర్ పాలసీ, క్యాన్సర్ రిజిస్ట్రీ ఏర్పాటు, బాధితులకు వైద్య సేవలు, ఆరోగ్య మహిళ కింద క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు, జిల్లా డే–కేర్ క్యాన్సర్ కేంద్రాల్లో కీమోథెరపీ సేవల మ్యాపింగ్ వంటివి నిర్వహించనున్నారు. హైదరాబాద్ నగరంలోని కింగ్ కోఠి, వనస్థలిపురం, కరీంనగర్, ఆసిఫాబాద్, నిజామాబాద్ ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా వడదెబ్బ చికిత్స గదులు ఏర్పాటు చేస్తారు. మే 16 నుంచి జూన్ 9 వరకు పట్టణ పీహెచ్‌సీలను పాలీ క్లినిక్స్‌గా అప్‌గ్రేడ్ చేయటంతో పాటు ఐటీడీఏ ప్రాంతాల్లో సికిల్‌సెల్, థలసీమియా స్క్రీనింగ్‌కు మొబైల్ మెడికల్ యూనిట్ల ఏర్పాటు చేయనున్నారు. హీమోఫీలియాపై దృష్టి సారించి పాఠశాలలు, హాస్టల్స్‌లో ఆహార తనిఖీలు చేపట్టనున్నారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రచార విజయాల ప్రదర్శన, జూన్ 7న ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు.



# 'పవర్' రికార్డ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ఎఎంస్) :** ఎండలు ముదరనే లేదు.. అప్పుడే భానుడు ప్రతాపం చూపుతున్నాడు. మార్చి నెల ప్రారంభం కాకముందే ప్రచండ రూపం చూపుతున్నాడు. దీంతో రాష్ట్రంలో ఒక్కసారిగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. ఈ క్రమంలో తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీ ఎన్పీడీసీఎల్) పరిధిలో విద్యుత్ వినియోగం సరికొత్త గరిష్ట స్థాయిని తాకింది. శనివారం ఒక్కరోజే గరిష్టంగా 6,057 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైంది. ఫిబ్రవరిలో ఈ స్థాయిలో విద్యుత్ వినియోగం ఉండడం ఇదే తొలిసారి అని ఆ సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడించారు. గత ఏడాది మార్చి 11న నమోదైన 5,816 మెగావాట్ల అత్యధిక డిమాండ్ రికార్డును ఈ ఏడాది ఫిబ్రవరిలోనే దాటేయడం గమనార్హం అన్నారు. శనివారం మీడియాకు ప్రకటన విడుదల చేసిన ఆయన... నిరంతర విద్యుత్ సరఫరాను అందించేందుకు ముందస్తు ప్రణాళికలతో చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని వివరించారు. 35 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లు ప్రారంభించామన్నారు. 366 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేశామన్న ఆయన 7600 ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచామన్నారు. ఓవర్‌లోడ్ ఉన్న 33 కేవీ 8 ఫీడర్ల ను విభజన చేశామనీ 1200 కి.మీ మేర 33 కేవీ ప్రత్యామ్నాయ (ఆల్టర్నేట్) లైన్ల ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. లో వోల్టేజి తగ్గించడానికి 392 కెపాసిటర్ బ్యాంకులు పెట్టామని చెప్పారు. వేసవి కాలంలో మరింత పెరగనున్న డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు ఎన్పీడీసీఎల్ యంత్రాంగం పూర్తి సన్నద్ధతతో ఉందని సీఎండీ స్పష్టం చేశారు.

### రోడ్లు ఉంటేనే పెట్టుబడులు

# పరిశ్రమలు

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధికి ప్రధాన పునాది మౌలిక వసతులేనన్న మంత్రి రోడ్లు బలంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని చెప్పారు. కనెక్టివిటీ బాగుంటేనే పరిశ్రమలు క్యూ కడతాయన్నారు. అందుకే తాము రోడ్లు, భవనాల రంగంలో భారీగా పనులు చేపట్టామని చెప్పారు. ప్రస్తుతం దాదాపు ఒక లక్ష కోట్ల రూపాయల విలువైన పనులు రాష్ట్రంలో కొనసాగుతున్నాయని చెప్పారు. హైబ్రిడ్ అన్యుటీ మోడల్(హ్యామ్)ప్రాజెక్టులు, రీజినల్ రింగ్ రోడ్, నేషనల్ హైవేల విస్తరణ, స్టేట్ హైవేలు, ఫ్లైఓవర్లు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు – పనులు ప్రతి ప్రాంతంలో వేగంగా జరుగుతున్నాయన్నారు. రీజినల్ రింగ్ రోడ్ తెలంగాణ భవిష్యత్తును మార్చే ప్రాజెక్ట్ అని అన్న మంత్రి.. ఇది హైదరాబాద్ చుట్టూ ట్రాఫిక్ భారాన్ని తగ్గించడంతో పాటు పరిసర జిల్లాల్లో కొత్త అభివృద్ధి మార్గాలను తెరుస్తుందన్నారు. ఇది ఆర్థిక కారిడార్లకు దారి తీస్తుందని మంత్రి వెంకట్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అయితే ప్రభుత్వాలు ప్రణాళికలు చేస్తాయన్న మంత్రి.. బడ్జెట్ లో భారీ నిధులు కూడా కేటాయిస్తాయన్నారు. ప్రాజెక్టులూప్రకటిస్తాయని చెప్పారు. కానీ ఆ ప్రణాళికలకు ప్రాణం పోసేది మాత్రం మీరేనని బిల్డర్లను ఉద్దేశించి చెప్పారు. మీరు వేసే రోడ్లు ప్రజల ప్రయాణాన్ని సులభం చేస్తాయన్నారు. మీరు నిర్మించే వంతెనలు దూరాలను తగ్గిస్తాయనీ కట్టే భవనాలు సేవలకు నిలయాలు అవుతాయన్నారు. అందుకే నిర్మాణ రంగం అంటే తనకు కేవలం కాంట్రాక్ట్ కాదనీ అది రాష్ట్ర నిర్మాణం అని అభివర్ణించారు.

# 'విద్యా' సిఫార్సులపై రచ్చ

మొదటి పేజీ తరువాయి

ఉపాధ్యాయుల జోలికి వస్తే గుణపాఠం తప్పదని ప్రతిపక్షాలు హెచ్చరించడంతో, రాష్ట్ర రాజకీయాల్లో వేతనాల చర్చ రచ్చగా మారింది.

*నివేదికను మూసీలో పారేయండి : కేంద్రమంత్రి బండి సంజయ్*

ఉపాధ్యాయుల వేతనాలపై విద్యా కమిషన్ చేసిన సిఫార్సులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. కమిషన్ ఇచ్చిన రిపోర్టును తీసుకెళ్లి మూసీలో పారేయాలి, లేదంటే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఉపాధ్యాయుల పట్ల సమాజంలో తప్పుడు అభిప్రాయాలు రేకెత్తించేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. శనివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. ఈ రిపోర్టు ఇచ్చిన వ్యక్తులకు నైతికత, అవగాహన లేవు. ఇది ఏసీ రూమ్‌లో కూర్చుని రాసి ఇచ్చిన నివేదిక అని విమర్శించారు. ఈ విషయంలో ఉపాధ్యాయ వర్గం అంతా జాగృతం కావాలని పిలుపునిచ్చారు. డీఏ, పీఆర్సీ, రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ ఇవ్వాలని, విద్యా శాఖకు మంత్రిని కేటాయించాలంటూ నివేదిక ఇవ్వాల్సిన కమిషన్.. అందుకు భిన్నంగా రిపోర్టు ఇచ్చిందని ఆరోపించారు. కమిషన్ చైర్మన్‌కు క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియవని, ఎవరితోనూ మాట్లాడకుండా తప్పుడు నివేదిక ఇచ్చారని దుయ్యబట్టారు. సీఎం ఆదేశం మేరకే ఆకునూరి మురళి ఈ తప్పుడు నివేదిక ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

*టీచర్ల జీతంపై ఎందుకీ మంట...? ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు*

ఆకునూరి మురళి కమిషన్ నివేదికపై పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలోని ఓ శాఖలో సీనియర్ స్వీపర్ నెల జీతం రూ. 2 లక్షలు ఉందని స్వయంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు చెబుతుంటే, ఐఏఎస్‌కు సమానంగా వివిధ దశలను దాటుకుని వచ్చిన టీచర్లకు ఎందుకు జీతాలు మెరుగ్గా ఉండకూడదు? అని ప్రశ్నిస్తున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి స్పందిస్తూ ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్థను బాగుచేసేందుకు సిఫార్సులు ఇవ్వమని ప్రభుత్వం కోరితే, కమిషన్ మాత్రం జీతాల గురించి మాట్లాడుతోంది అని విమర్శించారు.

*విద్యావ్యవస్థ భ్రష్టుపట్టించేలా : మాజీ మంత్రి హరీశ్ రావు*

విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించేలా సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలు ఉన్నాయని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్‌లో అసలు విద్యావేత్తలు ఉన్నారా? అని ప్రశ్నించారు. స్కూల్, కాలేజీ, యూనివర్సిటీ స్థాయిలో కనీసం పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఒక్కరినైనా కమిటీలో చూపిస్తారా అని నిలదీశారు. ఈ కమిటీ చైర్మన్ ఒక రిటైర్డ్ ఐఏఎస్. పైగా ఆయనొక ఇంజినీర్. ఆఫీసులు నడపడం వేరు, చదువులు చెప్పడం వేరు అని విమర్శించారు.ఇదీలావుంటే డీఏ, పీఆర్సీ, రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాల విషయంలో ఇప్పటికే ప్రభుత్వంపై విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోవిద్యాకమిషన్ ఉపాధ్యాయుల జీతాల అంశాన్ని ప్రస్తావించడం రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతోంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటి నుంచే పార్టీలు తమ అస్త్రశస్త్రాలను సిద్దం చేసుకుంటున్న వేళ టీచర్ల జీతాల వ్యవహారం రాష్ట్ర రాజకీయాన్ని ఎటువైపు తీసుకువెళ్లబోతోంది? ఈ విషయంలో ప్రతిపక్షాల విమర్శలకు ప్రభుత్వం ఎలా చెక్ పెడుతుంది? విద్యా కమిషన్ సిఫార్సులపై ఎలా ముందుకు వెళ్లబోతోంది? అనేది ఉత్కంఠగా మారింది.

# ఇరాన్‌పై క్షిపణుల వర్షం

మొదటి పేజీ తరువాయి

అమెరికా నేవీ ఐదవ నౌకాదళానికి బహ్రెయిన్ ప్రధాన కార్యాలయం. గల్ఫ్, ఎర్ర సముద్రం, అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రంలోని కొన్ని ప్రాంతాల బాధ్యతను ఇది వహిస్తుంది. ఖతార్ రాజధాని దోహా వెలుపల ఎడారిలో ఉన్న 24 హెక్టార్ల అల్ ఉదీద్ వైమానిక స్థావరం, యుఎస్ కేంద్ర కమాండ్‌కు ప్రధాన కార్యాలయం, ఇది పశ్చిమాన ఈజిప్ట్ నుండి తూర్పున కజకిస్తాన్ వరకు సైనిక కార్యకలాపాలను నిర్దేశిస్తుంది. ఇది మధ్యప్రాచ్యంలో అతిపెద్ద అమెరికా స్థావరం. దాదాపు 10,000 మంది సైనికులను కలిగి ఉంది. జూన్ 2025లో ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ దాడుల సమయంలో కూడా ఇది ఇరానియన్ దాడికి గురైంది. కువైట్‌లో, అమెరికా ఆర్మీ సెంట్రల్ ఫార్వార్డ్ కార్యాలయం అయిన క్యాంప్ అరిఫ్జాన్, ఇరాక్ సరిహద్దు నుండి దాదాపు 40 కి.మీ దూరంలో దాని కఠినమైన భౌగోళిక పరిస్థితుల కారణంగా 'ది రాక్' అని పిలిచే అలీ అల్ సలేం వైమానిక స్థావరం వంటి అమెరికా సైనిక స్థావరాలు ఉన్నాయి. తరువాత 2003 ఇరాక్ యుద్ధంలో స్థాపించిన క్యాంప్ బ్యూరింగ్ ఉంది. ఇది ఇరాక్, సిరియాలో మోహరించే యూనిట్లకు స్టేజింగ్ పోస్ట్ అని యుఎస్ ఆర్మీ వెబ్‌సైట్ తెలిపింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో అల్ ధఫ్రా వైమానిక స్థావరం ఆ దేశ రాజధాని అబూధాబీకి దక్షిణంగా ఉంది. అమెరికా ఎయిర్‌ఫోర్స్ సెంట్రల్ కమాండ్ ప్రకారం, అది యుఎఇ వైమానిక దళంతో ఆ ప్రదేశాన్ని పంచుకోవడమే కాక, ఇస్లామిక్ స్టేట్ తీవ్రవాద గ్రూపుకు



వ్తిరకేంగా జరిగిన కార్యకలాపాలకు, అలాగే ఆ ప్రాంతం అంతటా నిఘా మోహరింపులకు మద్దతు ఇచ్చిన కీలకమైన అమెరికా కేంద్రం. యుఎఇలో, దుబాయ్‌లోని జెబెల్ అలీ పోర్ట్, అధికారిక సైనిక స్థావరం కాకపోయినా, మధ్యప్రాచ్యంలో యుఎస్ నేవీకి అతిపెద్ద నౌకాశ్రయం. ఇది విమాన వాహక నౌకలు, ఇతర నౌకలను క్రమం తప్పకుండా నిర్వహిస్తుంది. ఇరాక్‌లో, యుఎస్ పశ్చిమ అన్బార్ ప్రావిన్స్‌లో ఐన్ అల్ అసద్ వైమానిక స్థావరాన్ని కలిగి ఉంది, ఇది ఇరాకీ భద్రతా దళాలకు మద్దతు ఇస్తుంది,నాటో మిషన్‌కు దోహద పడుతుందని వైట్ హౌస్ తెలిపింది. ఇరానియన్ జనరల్ ఖాసిం సోలైమానిని అమెరికా చంపినందుకు ప్రతీకారంగా 2020లో ఇరాన్ క్షిపణి దాడులు ఈ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకున్నాయి.

ఉత్తర ఇరాక్‌లో పాక్షికంగా స్వయం ప్రతిపత్తి కలిగిన కుర్దిస్తాన్ లో కూడా ఒక స్థావరం ఉంది. ఎర్బిల్ వైమానిక స్థావరం శిక్షణా విన్యాసాలు, యుద్ధ విన్యాసాలు నిర్వహించే అమెరికా సంకీర్ణ దళాలకు కేంద్రంగా పనిచేస్తుంది.

*సౌదీ అరేబియాకు యుద్ధం విస్తరిస్తుందా?*

వైట్ హౌజ్ ప్రకారం సౌదీ అరేబియాలో 2,321 మంది అమెరికన్ సైనికులు ఉన్నారు, వారు సౌదీ ప్రభుత్వ సమన్వయంతో పనిచేస్తారు, వాయు, క్షిపణి రక్షణ సామర్థ్యాలను అందిస్తారు, అమెరికా సైనిక విమానాల ఆపరేషన్‌కు మద్దతు ఇస్తారు. కొన్ని దళాలు రాజధాని రియాద్‌కు దక్షిణంగా దాదాపు 60 కి.మీ దూరంలో, ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్ వద్ద మోహరించారు. ఇది పేట్రియాట్ క్షిపణి బ్యాటరీలు, టెర్మినల్ హై ఆల్టిట్యూడ్ ఏరియా డిఫెన్స్ సిస్టమ్‌లతో సహా అమెరికా సైనిక ఆస్తులకు తోడ్పాటు ఇస్తుంది. జోర్డాన్‌లో అమెరికా ఉనికి రాజధాని అమ్మాన్‌కు ఈశాన్యంగా 100 కి.మీ దూరంలో ఉన్న అజ్రాక్‌లోని ఒక స్థావరంలో ఉంది. రాయిటర్స్ వార్తా సంస్థ ప్రకారం, లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్‌లోని 2024 నివేదిక ప్రకారం, లెవాంట్ ప్రాంతం అంతటా మిషన్లలో పాల్గొంటున్న అమెరికా వైమానిక దళ కేంద్ర 332వ విభాగాన్ని మువాఫాక్ అల్ సాల్టి ఎయిర్ బేస్ నిర్వహిస్తుంది.

# ఛత్తీస్ గడ్ అసెంబ్లీలో 'మాజీ'ల హల్ చల్

**సభను తిలకించిన 120 మంది మాజీ మావోయిస్టులు**

**ఘన స్వాగతం పలికిన డిప్యూటీ సీఎం విజయ్ శర్మ**

**రెడ్ కార్పెట్ పరిచి, గులాబీ పూలు ఇచ్చి మరీ లోపలికి ఆహ్వానం**

**ప్రజాసమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తామని వెల్లడి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :** ఛత్తీస్‌గఢ్ శాసనసభలో శనివారం ఓ చారిత్రాత్మక, భావోద్వేగపూరితమైన దృశ్యం ఆవిష్కృతమైంది. దశాబ్దాల పాటు అడవుల్లో తుపాకీ పట్టి పోరాటం చేసిన సుమారు 120 మంది లొంగిపోయిన మావోయిస్టులు ప్రజాస్వామ్య దేవాలయం వంటి అసెంబ్లీని సందర్శించారు. ఈ సందర్భంగా వారందరికీ రాష్ట్ర డిప్యూటీ సీఎం విజయ్ శర్మ ఘన స్వాగతం పలికారు. అనంతరం గౌరవ సూచకంగా రెడ్ కార్పెట్ పరిచి, గులాబీ పూలు ఇచ్చి మరీ లోపలికి ఆహ్వానించారు. ఇందులో ఝీరామ్ ఘాట్ ఘటన మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న రూ.కోటి రివార్డు ఉన్న తక్కళ్లపల్లి వాసుదేవ రావు అలియాస్ రూపేష్ అలియాస్ ఆశన్న, రూ.25 లక్షల రివార్డు ఉన్న చైతూ లాంటి అగ్రశ్రేణి మాజీ కమెండర్లు ఉండటం విశేషం. కాగా మాజీ మావోయిస్టులు అసెంబ్లీ గ్యాలరీలో కూర్చుని సభానడకను, ప్రజాస్వామ్య ప్రక్రియను ఆసక్తిగా గమనించారు. సభాపతి వీరి రాకను ప్రత్యేకంగా సభలో ప్రకటించి అభినందించార. మరోవైపు ఈ పర్యటనకు ముందు రోజే డిప్యూటీ సీఎం విజయ్ శర్మ తన నివాసంలో వీరికి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన పునరావాస పథకం ప్రయోజనాలు పొందడానికి మార్చి 31, 2026 ఆఖరి తేదీ అని, ఆలోపు మిగిలిన వారు కూడా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. అసెంబ్లీ సందర్శన తర్వాత మావోయిస్టు మాజీ అగ్రనేత ఆశన్న అక్కడి మీడియాతో మాట్లాడారు. తాము అడవుల్లో ఉన్నప్పుడు దేని కోసం అయితే పోరాడామో, ఇప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల సమస్యల కోసం తమ శక్తిమేర పని చేస్తామని అన్నారు. తమ పట్ల ప్రభుత్వం వ్యవహరించే మార్పు ప్రస్ఫుటంగా కనిపిస్తోందని చెప్పారు. జైల్లో ఉన్న మరికొందరు సహచరుల విడుదల గురించి కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆలోచించన చేయాలని తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న కోరారు. అనంతరం డిప్యూటీ సీఎం విజయ్ శర్మ మాట్లాడుతూ.. తుపాకీ పట్టిన చేతులతో మావోయిస్టులు రాజ్యాంగ పుటలను పట్టుకోవడం శుభపరిణామమని అన్నారు. ఆయుధాలు వీడితే చేరదీసి ఆదరిస్తామని చెప్పిన ఆయన లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పునరావాస నిధుల పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేవని స్పష్టం చేశారు. ఇప్పటికే రూ.10 కోట్లకు పైగా నిధులు కేటాయించామని విజయ్ శర్మ వెల్లడించారు.

### బాలికల ఆరోగ్య సంరక్షణతో

# భవిష్యత్తు సురక్షితం

మొదటి పేజీ తరువాయి



క్యాన్సర్‌ను నోటిఫైబుల్ డిసీజ్‌గా ప్రకటించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ క్యాన్సర్ రెండవ స్థానంలో ఉందని, తెలంగాణలో ప్రతి సంవత్సరం సుమారు 32 వేల కేసులు నమోదవుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ క్యాన్సర్ 99.7 శాతం హ్యూమన్ పాపిలోమా వైరస్ వల్ల వస్తుందని, సమయానికి టీకా తీసుకోవడం ద్వారా దీన్ని నివారించవచ్చని తెలిపారు. ఈ ప్రమాదాన్ని తగ్గించడానికి హెచ్‌పీవీ టీకాకరణ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పీ వీ) అనేది ఒక సాధారణ వైరస్, ఇది ప్రధానంగా సర్వైకల్ క్యాన్సర్‌కు కారణమవుతుందని చెప్పారు. ఈ వైరస్ శరీరంలోకి ప్రవేశించిన తర్వాత దీర్ఘకాలంలో గర్భాశయ ముఖద్వారం కణాల్లో మార్పులు కలిగించి క్యాన్సర్‌కు దారితీస్తుందన్నారు. ప్రారంభ దశలో లక్షణాలు కనిపించకపోవడంతో ఇది నిశ్శబ్దంగా వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. అందుకే ప్రభుత్వం ముందస్తు నివారణ చర్యలపై దృష్టి సారిస్తూ టీకాకరణ, స్క్రీనింగ్, మొబైల్ డయాగ్నస్టిక్ సేవలు, ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా సేవలను బలోపేతం చేసున్నట్లు మంత్రి వివరించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ. 3వేల నుండి రూ. 4 వేల వరకు ఖర్చయ్యే హెచ్ పి వి టీకాను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తోందని మంత్రి తెలిపారు. తొలి దశలో ప్రభుత్వ జనరల్, ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో టీకా అందుబాటులో ఉంటుందన్న ఆయన తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు దేవ హర్షిణి, గాయత్రి దేవి, కావ్యశ్రీ, శ్రీలక్ష్మి , హారికలకు హెచ్‌పీవీ టీకాలు ఇవ్వగా, వారికి టీకాకరణ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, కమిషనర్ డా. సంగీత సత్యనారాయణ, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ నరేందర్, డైరెక్టర్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ అజయ్, హైదరాబాద్ డీఎంహెచ్ వో డా. వెంకటి, పర్యవేక్షకులు సంతోష్ కుమార్, వివిధ విభాగాల వైద్యులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల జోలికి వస్తే భరతం పడ్తాం

**కాంగ్రెస్ పేదల ఇళ్లను కూల్చడమే పనిగా పెట్టుకుంది**

**ఇవ్వాల్సింది పోయి.. లాక్కుంటోంది**

**అసైన్, ఇనాం, భూదాన్ భూములు ఎవరి చేతుల్లో ఉన్నాయో లెక్క తీయాలి**

**మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్**

**వెనుగుమట్ల నిరాశ్రీయులకు పరామర్శ**



**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :** కబ్జాలు చేసిన పెద్దలను వదిలేసి కేవలం నిరుపేదల ఇండ్లు కూల్చివేయటం ఏంటని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అసైన్డ్, ఇనాం, భూదాన్ భూములు ఎవరి చేతుల్లో ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. ఆ లెక్కలు తీసే దమ్ము, ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా అని సవాల్ చేశారు. పేదల ఇళ్ల జోలికి వస్తే ప్రభుత్వం భరతం పడతామని హెచ్చరించారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల కూల్చివేతల బాధితులను శనివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ఈ భూములపై గతంలో కేసీఆర్ ప్రభుత్వం కూడా కన్నేసిందని నాడు ప్రజల తిరుగుబాటును చూసి కేసీఆర్ వెనక్కి తగ్గారన్నారు. రేవంత్ రెడ్డికి పేదల ఇళ్లను కూల్చడం మాత్రమే తెలుసన్నారు. పేదలకు భూములు ఇవ్వకపోగా ఉన్నది కూడా లాక్కుంటోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లపై కన్నేసిందని ఆరోపించారు. వెనుగుమట్లలో అధికారులు, పోలీసులు దౌర్జన్యం చేశారన్న ఆయన.. వంటసామాగ్రినీ ఎత్తుకుపోయారని మండిపడ్డారు. శత్రుదేశం దాడి చేసినట్లుగా ప్రభుత్వం పోలీసులను మోహరించి పేదల ఇళ్లను కూల్చడం దారుణమన్నారు. పేదల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో ఈ ఘటనతో తేటతెల్లమైందన్నారు. కూల్చిన చోటే కొత్త ఇండ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీసీఎల్ఏ సుమోటోగా ఒక ఆర్డర్ ఇచ్చి యుద్ధభూమిని తలరించేలా ఇళ్లను కూలగొట్టిందని మండిపడ్డారు.

# విజ్ఞానం ప్రయోగశాలల గోడల మధ్య పరిమితవ్వొద్దు

**ఆవిష్కరణలు ప్రాయోగిక ఫలితాలుగా మారాలి**

**భవిష్యత్తు భారత్ కు డీప్-టెక్ దిశానిర్దేశం**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :** విజ్ఞానం.. ప్రయోగశాలల గోడల మధ్యే పరిమితం కాకూడదని, పరిశోధన ప్రచురణల వరకే ఆగిపోకూడదని, ఆవిష్కరణలు ప్రాయోగిక ఫలితాలుగా మారాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు. 2047 నాటికి.. భారత్ సాంకేతిక స్వావలంబన కలిగిన, పరిశోధన ప్రాధాన్యమున్న, సుస్థిరత ఆధారిత దేశంగా ఎదగాలని ఆకాంక్షించారు. వినియోగంతో కాకుండా సృష్టితోనే శాశ్వత వృద్ధి సాధ్యపడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా శనివారం హైదరాబాద్ లోని రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ నిర్వహించిన సస్టైనబుల్ భారత్ 2047 కోసం పరిశోధన, డీప్ టెక్నాలజీల జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన భారత్ ప్రస్తుతం కీలకమైన "డీప్–టెక్ క్షణం"లో నిలిచిందన్నారు. కృత్రిమ మేధస్సు, సెమీకండక్టర్ వ్యవస్థలు, వాతావరణ సాంకేతికతలు, ఆధునిక తయారీ, భౌగోళిక మేధస్సు వంటి రంగాల్లో జరుగుతున్న పురోగతులు రాబోయే దశాబ్దాల్లో దేశ పోటీతత్వాన్ని నిర్ణయిస్తాయని చెప్పారు. డీప్ టెక్నాలజీలు ఐచ్ఛికం కాదన్న మంత్రి.. అవి జాతీయ పురోగతికి అత్యవసరమన్నారు. నేడు ఈ రోజు పరిశోధనలో పెట్టుబడి పెట్టే దేశాలే భవిష్యత్తులో నాయకత్వం వహిస్తాయని చెప్పారు. పరిశ్రమలు వాస్తవ సమస్యలను గుర్తించాలన్న మంత్రి.. అకాడెమియా మిషన్ మోడ్‌లో స్పందించాలన్నారు. దీనికి ప్రభుత్వం అనుకూల విధానాలను అమలు చేయాలి అని సూచించారు. ఈ మూడు వర్గాల సమన్వయం వ్యవస్థీకృతంగా మారినప్పుడే ఆవిష్కరణ రూపాంతరం చెందుతుందని వెల్లడించారు. డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఏఐ ఆధారిత నిర్ణయ వ్యవస్థలు, ప్రిడిక్టివ్ అనలిటిక్స్ ద్వారా ప్రజా సేవలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని చెప్పారు. సస్టైనబుల్ భారత్‌కు సమర్థవంతమైన, వాతావరణ స్పందన కలిగిన, డిజిటల్‌గా అనుసంధానమైన మౌలిక వసతులు అవసరమని పేర్కొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

మొదటి పేజీ తరువాయి



ఈ నెల 4న అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశమై.. వారి పని తీరు నివేదికల గురించి మాట్లాడతానని పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ కార్యదర్శులతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ కార్యక్రమాలు, సంస్కరణలపై వారికి దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోన్న కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయని చెప్పారు. ఢిల్లీలో కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణపైన కొన్ని విమర్శలు వచ్చాయన్న సీఎం.. అదే హైదరాబాద్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందని చెప్పారు. ఇదంతా ప్రజాప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషి ఫలితమేనన్నారు. మెరుగైన, పారదర్శక పాలన కోసం అవసరమైన సంస్కరణలు, మార్పులు చేపడుతున్నామని సీఎం అధికారులకు వివరించారు. ఇందులో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను ప్రణాళికా బద్ధంగా మూడు భాగాలుగా విభజించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణపైన అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఫ్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉందన్న సీఎం... ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. మిగతా రంగాల కంటే ప్రధానంగా పారిశ్రామికీకరణలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని సీఎం ఆకాంక్షించారు. అందుకోసం అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే సేవా రంగంలో వస్తున్నపెను మార్పులు గమనంలోకి తీసుకోవాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. అలా జరగాలంటే అధికారులందరికీ తమ శాఖలపై సంపూర్ణ అవగాహన ఉండాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పాలన పరుగులు పెట్టాలంటే శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలని సీఎం తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ప్రతి శాఖకు సొంత భవనం ఉండి తీరాల్సిందేనని చెప్పారు. సొంత భవనాల నిర్మాణాల కోసం బడ్జెట్ ప్రతిపాదనలో పొందుపర్చాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధితో పాటు కేంద్ర ప్రాయోజిత పథకాలపైనా ప్రతి శాఖ దృష్టి పెట్టాలనీ ఆ విషయంలో అధికారులు అప్రమత్తం గా ఉండాలని సీఎం సూచించారు. అలా జరగాలంటే సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలన్నారు. ఆన్లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ ఫైల్ విధానం ఉండాలన్న సీఎం.... నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందేనని హెచ్చరించారు. విదేశీ పర్యటనల నేపథ్యంలో వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలనీ ఆ మేరకు అధికారులందరూ బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవడం ద్వారా రాష్ట్ర పురోగతిలో భాగస్వాములు కావాలన్నారు. సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలనీ ఇందులో సాంకేతికత ను వినియోగించుకోవాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం ఈ విషయాన్ని అధికారులందరూ ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలన్నారు. అభివృద్ధి విషయంలో ఏ మాత్రం రాజీ పడే ప్రస్తే లేదని సీఎం తేల్చి చెప్పారు. ఈ మేరకు 30 వేల ఎకరాల్లో నిర్మించ తలపెట్టిన ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని ని మార్చబోతోందని జోస్యం చెప్పారు. మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామన్న సీఎం... నిర్వాసితులను ప్రతిపక్షాలు పక్కదారిపట్టించకుండా ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో డిజిటల్ గవర్నెన్స్ పై దృష్టి పెట్టాలన్నారు. అలాగే విద్యను టాప్ ప్రీయారిటీ అంశంగా తీసుకుని నాణ్యమైన విద్య అందించడంలో అధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తామన్న సీఎం.. రాష్ట్రంలో వంద నియోజకవర్గాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకోబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వైద్యానికీ పెట్టపీట వేసిందని సీఎం చెప్పారు.



# జాతీయం - అంతర్జాతీయం



## ఇరాన్ ప్రతీకార దాడులు



**ఫిబ్రవరి 28, వుదయం డెస్క్ :**
తనపై ఇజ్రాయెల్, యునైటెడ్ స్టేట్స్ దాడి చేసిన కొద్ది గంటలలోనే మధ్య ప్రాచ్యంలో ఉన్న అమెరికన్ సైనిక స్థావరాలపై ఇరాన్ ప్రతీకార దాడులు చేసింది. ఆపరేషన్ ట్రూత్‌ఫుల్ ప్రామిస్ 4 పేరుతో వారు చేపట్టిన ఈ దాడిలో ఇరాన్‌కు చెందిన సైన్యం ఆ ప్రాంతంలోని అనేక స్థావరాలపై దాడి చేసిందని పారామిలటరీ రెవల్యూషనరీ గార్డ్ వెల్లడించింది. తమ ఆపరేషన్ ట్రూత్‌ఫుల్ ప్రామిస్ 4 తొలిదశలో ఇరాన్ సైన్యం బ్రహెయిన్‌లోని అమెరికా ఫిఫ్త్ ఫ్లీట్ (నౌకాదళం)ను, ఖతార్, యుఎఇలోని స్థావరాలపై, ఇజ్రాయెల్ సైనిక స్థావరాలపై దాడి చేసిందని ఐఆర్‌జిసి ఒక ప్రకటనలో తెలిపింది.
కాగా, యునైటెడ్ స్టేట్స్ ఫిఫ్త్ ఫ్లీట్ కేంద్ర కార్యాలయానికి ఎంత నష్టం కలిగిందనే విషయం తెలియరాలేదు. ఈ స్థావరం బహ్రెయిన్ రాజధాని కేంద్ర మనామాకు ఆగ్నేయంగా ఉంటుంది.
కాగా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఒకరు మరణించారన్న వార్త మినహా ఈ ప్రాంతాలలో నష్టం గురించి వార్తలు పెద్దగా వెలువడలేదు. యుఎఇ రాజధానిపై ఇరాన్ చేసిన క్షిపణ దాడిలో దాని నుంచి విడివడిన ముక్క కారణంగా ఒకరు మరణించారు. ఈ మరణం గురించి ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న వామ్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది.
కాగా, ఈ దాడులు కింగ్డమ్‌లో ఉన్న ప్రాంతాలలో దాడులు జరిగాయని అమెరికాకు బహ్రయిన్ రాయబారి తెలిపారు. ఆయన ఇతర వివరాలు ఇవ్వలేదు. ఈ దాడులు సార్వభౌమత్వాన్ని పూర్తిగా ఉల్లంఘించడమే అని అబ్దల్లా అల్‌ఖలీఫా పేర్కొన్నారు.
ఘర్షణలు పెరుగుతున్న నేపథ్యంలో వ్యూహాత్మక జలాలు అయిన పెర్షియన్ గల్ఫ్, రెడ్ సీ, హిందూ మహాసముద్రంలోని కొన్ని ప్రాంతాలపై దృష్టి పెట్టాలి. ఈ ప్రాంతం కీలకమైన మూడు సముద్ర చోక్‌పాయింట్లకు కేంద్రం సూయెజ్ కెనాల్, రెడ్‌సీ చివర్లో గల బాబ్ అల్ మందేబ్, ఇరాన్, ఒమాన్ మధ్య గల స్ట్రెయిట్ ఆఫ్ హొర్మూజ్. తమపై దాడి చేస్తే స్ట్రెయిట్ ఆఫ్ హొర్మూజ్‌ను మూసివేస్తామని తెహ్రాన్ పదే పదే హెచ్చరిస్తూ వస్తోంది. ఒకవేళ అదే జరిగితే, ప్రపంచ చమురు షిప్‌మెంట్లలో గణనీయమైన భాగం రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఇలా ఉండగా, యెమన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులతో ఇరాన్ సమర్ధించడం అన్నది వాణిజ్య షిప్పింగ్ లేన్లలోనూ, ఇజ్రయెల్ వాటిపైన దాడులు తిరిగి చేస్తామనే సూచించింది.తమ దేశంపై ఉమ్మడిదాడులపై స్పందిస్తూ, ఈ సైనిక దాడికి స్పందించి తీరుతామని ఇరాన్ విదేశాంగ శాఖ పేర్కొంది. చర్చలకు సిద్ధంగా ఉన్నట్టుగానే, మా మాతృదేశాన్ని రక్షించుకునేందుకు సిద్ధంగా ఉంటామని పేర్కొంది.
పొరుగుదేశమైన ఖతార్‌లో తమ ఎయిర్‌స్పేస్‌లోకి ప్రవేశించకముందే పలు క్షిపణులు తమ సైన్యం అడ్డుకుందని ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ముందస్తుగానే ఆమోదించిన భద్రతా ప్రణాళికకు అనుగుణంగా, వాటిని కనుగొనగానే కూల్చివేశామని పేర్కొంది. తమ దేశాన్ని కాపాడుకునేందుకు ఖతారీ సాయుధ దళాల వద్ద పూర్తి సామర్థ్యాలు, పరిరక్షణలు ఉన్నాయని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## హెచ్‌పివి టీకా డ్రైవ్‌ను ప్రారంభించిన ప్రధాని

**జైపూర్, ఫిబ్రవరి28 (వుదయం) :**
శనివారం రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. రాజస్థాన్‌లో తన పర్యటనలో భాగంగా అజ్మీర్‌లో ఆయన ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిల్లోమావైరస్ (హెచ్‌పీవీ) టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించే లక్ష్యంతో ఈ వ్యాక్సినేషన్‌ను కేంద్రం దేశవ్యాప్తంగా ప్రారంభించిన విషయం విదితమే. ఈ కార్యక్రమం ద్వారా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రతి ఏడాది 14 సంవత్సరాల వయస్సు గల సుమారు 1.15 కోట్ల మంది బాలికలను లక్ష్యంగా చేసుకుని.. ఈ టీకాలు వేయనున్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఈ టీకాను ఉచితంగా వేస్తారు. ఈ ఏడాది తొలిసారిగా రాజస్థాన్ పర్యటనలో భాగంగా అజ్మీర్ వచ్చిన మోడీ రూ.16,686 కోట్లకు పైగా విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించి, పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు



చేశారు. వాటిలో రాష్ట్ర స్థాయిలో 34 ప్రాజెక్టులను రూ. 8,554 కోట్లతో చేపట్టనున్నారు. అలాగే 8,132 కోట్ల విలువైన తొమ్మిది జాతీయ రహదారి,ఇంధన ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపనలతోపాటు ప్రారంభోత్సవాలను చేపట్టారు. రాజస్థాన్‌లో ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన దాదాపు 21,863 మంది యువ అభ్యర్థులకు ప్రధాని నియామక లేఖలను అందజేశారు. రెవెన్యూ శాఖలో పట్వారీలు, కాంట్రాక్ట్ అకౌంటింగ్ అసిస్టెంట్లు, పశువుల సహాయకులు, చీఫ్ హెల్త్ ఆఫీసర్లు, పబ్లిక్ హెల్త్ కేర్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, నర్సింగ్ ఇన్‌ఛార్జ్‌లతోపాటు ఆరోగ్య సంరక్షణ, పరిపాలనా సిబ్బంది ఈ నియామక పత్రాలు పొందిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, గవర్నర్ హరిభౌ కిసన్ రావు బాగ్డే, బీజేపీ రాష్ట్ర చీఫ్ మదన్ రాథోడ్‌తోపాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు.

## అలర్ట్‌పై విమానశ్రయాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 (వుదయం) :**
దేశవ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాలు, ముఖ్యంగా ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయాలను, విమాన మళ్లింపులు, షెడ్యూల్ చేయని ల్యాండింగ్‌లు, ప్రయాణీకుల సౌకర్యాల అవసరాలను నిర్వహించడానికి కార్యాచరణ అప్రమత్తంగా ఉంచినట్టు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రయెల్ ఉమ్మడి దాడి జరిగిన నేపథ్యం పశ్చిమాసియా ప్రాంతంలో విస్తరిస్తున్న ఘర్షణల నడుమ సంసిద్ధత, ప్రతిస్పందన చర్యల పై అందరు భాగస్వాములతో కలిసి పౌర విమానయాన మంత్రి కె. రామ్ మోహన్ నాయుడు సమగ్ర సమీక్షను నిర్వహించారని మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన తెలిపింది.
పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి, మంత్రిత్వ శాఖలోని ఇతర సీనియర్ అధికారులు, భారత విమానాశ్రయాల అథారిటీ (ఎఎఐ), పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డిజిసిఎ), విమానయాన నిర్వాహకులు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన విమానాశ్రయ నిర్వాహకులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. కొన్ని ప్రాంతాలలో బహుళ గగనతల పరిమితులు, నోటాములు జారీ అయిన నేపథ్యంలో ప్రయాణీకుల భద్రత, కార్యాచరణ కొనసాగింపు, నిజసమయ సమన్వయాన్ని నిర్ధారించడంపై సమీక్ష దృష్టి సారించింది, అని ప్రకటన వివరించింది.



**ప్రయాణికులకు సూచనలు**
మిడిల్ ఈస్ట్ విమానాలలో బుక్ చేసుకున్న ప్రయాణీకులు నవీకరించిన ప్రయాణ సమాచారం, షెడ్యూల్ మార్పుల కోసం సంబంధిత విమానయాన సంస్థలతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరపాలని సూచించారు. అసౌకర్యాన్ని తగ్గించడానికి ఆలస్యం, దారి మళ్లింపు లేదా మళ్లింపుల గురించి ప్రయాణీకులతో ముందస్తుగా కమ్యూనికేట్ చేయాలని విమానయాన సంస్థలకు సూచించామని మంత్రిత్వ శాఖ నొక్కి చెప్పింది. ప్రయాణికులు,సిబ్బంది భద్రత ఇప్పటికీ చాలా ముఖ్యమైనది. సురక్షితమైన, క్రమబద్ధమైన, సమర్థవంతమైన విమాన కార్యకలాపాలను నిర్ధారించడానికి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోంది. పరిస్థితి నిరంతరం పరిశీలనలో ఉంది. అవసరమైతే మరిన్ని నవీకరణలు అనుసరిస్తాయి అని ప్రకటన పేర్కొంది.

**తరలింపు మాటేమిటి?**
ఇప్పటివరకు, ఈ ప్రాంతంపై గగనతలం తమ హద్దుల్లో లేనందున తరలింపు ఆపరేషన్ కోసం ఎటువంటి ప్రణాళికలు ప్రకటించలేదు. ప్రధాన వైమానిక సంస్థలు ఎయిర్ ఇండియా, ఇండిగో ఇప్పటికే మధ్యప్రాచ్యానికి రాకపోకలు నిలిపివేసాయి. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కూడా విదేశాంగ మంత్రిత్వ శాఖతో సన్నిహితంగా సంప్రదింపులలో ఉంది. తద్వారా భారత విమానాలు లేదా విదేశాలలో ఉన్న భారతీయ పౌరులకు సంబంధించిన ఏవైనా అత్యవసర అవసరాలు ఎదురైనప్పుడు సజావుగా సమాచార ప్రవాహాన్ని, తగిన సమన్వయాన్ని నిర్ధారించడమే ఈ సంప్రదింపుల లక్ష్యం అని ప్రకటన తెలిపింది.
అంతర్జాతీయ సర్వీసులను నిర్వహిస్తున్న భారతీయ విమానయాన సంస్థలు సంబంధిత అధికారులు జారీ చేసిన ఎయిర్‌స్పేస్ అడ్వైజరీలు, నోటామ్‌లు (ఎయిర్ మిషన్లకు నోటీసు), రూట్ పరిమితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైన చోట, ప్రపంచ భద్రతా ప్రోటోకాళ్లు, స్థిరపడిన ఆకస్మిక ప్రణాళిక విధానాలకు అనుగుణంగా, సకాలంలో విమానాలను మళ్లించడం లేదా మరొక మార్గం ద్వారా తీసుకెళ్లడాన్ని నిర్ధారించాలని విమానయాన సంస్థలను ఆదేశించారు అని ప్రకటన వివరించింది.

## ఇరాన్- ఇజ్రాయెల్ ఘర్షణలో పెరుగుతున్న మృతుల సంఖ్య



**వుదయం డెస్క్, ఫిబ్రవరి 28 :**
శనివారం ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులలో మినాబ్‌లోని ప్రాథమిక బాలికల పాఠశాలపై ఒక క్షిపణి పడడంతో విద్యార్థులు సహా మొత్తం నలభై మంది మరణించారని ఇరాన్ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఐఆర్ఎన్ఐ వార్తా సంస్థ పేర్కొంది. దక్షిణ ఇరాన్‌లోని హొర్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లో ఉన్న ఒక నగరం మినాబ్. అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడిగా ఇరాన్‌పై శనివారం దాడులకు పాల్పడడంతో మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరగడంతో తెహ్రాన్ నుంచి తక్షణ ప్రతిస్పందన వెలువడింది. అనేక గల్ఫ్ దేశాలలో పేలుళ్లు, అత్యవసర అలెర్టులు వెలువడ్డాయి.
తనపై జరుపుతున్న దాడులకు ప్రతీకారంగా, ఇజ్రాయెల్, బెహ్రయన్, యుఎఇ, ఖతార్‌లపై ఒకేసారి బాలిస్టిక్ క్షిపణులను ఇరాన్ ప్రయోగించింది. దుబాయ్‌లో మరొక భారీ పేలుడు జరిగిన శబ్దం వినిపించినట్టు రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది.
యుఎఇ, బహ్రయన్, ఖతార్, జోర్డాన్, కువైట్‌లపై ఇరాన్ దాడి చేయడాన్ని సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది. దేశ సార్వభౌమాధికారం, అంతర్జాతీయ చట్ట సూత్రాలను నిరంతరం ఉల్లంఘించడం వల్ల తీవ్ర పరిణామాలు ఉంటాయని సౌదీ అరేబియా హెచ్చరించింది. ఇరాన్ లక్ష్యాలపై ముందస్తు దాడులు నిర్వహించినట్లు ఇజ్రాయెల్ తెలిపింది, అయితే, వాషింగ్టన్ ఒక ప్రధాన పోరాట చర్యలో నిమగ్నమై ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధృవీకరించారు. దాడుల తర్వాత ఇరాన్‌లోని అనేక ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించాయని వార్తలు వచ్చాయి.
ఇంతలో, ఇరాన్ నుంచి ప్రయోగించిన క్షిపణులను గుర్తించిన తర్వాత దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో సైరన్లు మోగించామని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. టెల్ అవీవ్‌లో కూడా పేలుళ్లు సంభవించినట్లు వార్తలు వచ్చాయి.

## భారతీయులకు విదేశాంగ శాఖ సూచనలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 (వుదయం) :**
ప్రాంతీయ ఉద్రిక్తతలు తీవ్రమైన నేపథ్యంలో మధ్య ప్రాచ్యంలోని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న భారత జాతీయులకు భారత్ తక్షణ ప్రయాణ, రక్షణ సూచనలు చేసింది. క్షీణిస్తున్న భద్రతా పరిస్థితి పౌరులకు ప్రమాదకరంగా పరిణమించవచ్చని హెచ్చరిస్తూ, ఈ ఘర్షణతో ప్రభావితమైన దేశాలలో నివసిస్తున్న వారిని అప్రమత్తంగా ఉంటూ, ఎక్కువగా తిరగకుండా, స్థానిక అధికారులు, ఇండియన్ మిషన్లు జారీ చేసిన నియమాలను సన్నిహితంగా అనుసరించమని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచించింది. ఎంబసీలు అత్యవసర హెల్ప్‌లైన్లను క్రియాశీలకం చేసి, పరిణామాలను అనుక్షణం పర్యవేక్షిస్తున్నారు.

**అప్రమత్తంగా ఉండండి**
యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇజ్రాయెల్, ఇరాన్, సౌదీ అరేబియాలో ఉంటున్న భారత జాతీయులను అత్యంత జాగ్రత్తగా ఉండవలసింది సూచించారు. అవసరంలేని ప్రయాణాలు చేయవద్దని, సైనిక స్థావరాలు, సున్నిత ప్రాంతాలకు దూరంగా ఉండమని, ఆయా ప్రభుత్వాలు జారీ చేసే భద్రతా ప్రోటోకాళ్లకు కఠినంగా కట్టుబడి ఉండాలని కోరింది. తీవ్ర ఘర్షణలు లేదా హెచ్చరిక స్థాయిలు పెరుగుతున్న దేశాలలో, భారతీయులు అవసరమైనంతవరకూ ఇంటి లోపలే ఉండాలని, అత్యవసర సంప్రదింపు





వివరాలను సులభంగా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. గగనతల పరిమితులు, రవాణా అంతరాయాలలో మార్పులు వంటి రియల్ టైమ్ నవీకరణలను అందించడానికి ఎంబసీ సోషల్ మీడియా ఛానెల్‌లను ఉపయోగిస్తున్నారు.
ఈ సలహాలు ముందుజాగ్రత్త చర్యలే అయినప్పటికీ, ప్రాంతీయ వాతావరణం తీవ్రత అంచనాను ప్రతిబింబిస్తాయని అధికారులు నొక్కి చెప్పారు. భారత జాతీయుల భద్రత, సంక్షేమాన్ని నిర్ధారించడానికి భారత మిషన్లు స్థానిక అధికారులతో సన్నిహిత సమన్వయంతో ఉన్నాయి.

**అత్యవసర లైన్లు తెరిచే ఉంటాయి**
మార్గదర్శకత్వం లేదా మద్దతు కోరుకునే భారతీయ పౌరులకు సహాయం చేయడానికి హెల్ప్‌లైన్‌లు,ప్రత్యేక ఇమెయిల్ చిరునామాలు ఏర్పాటు చేశారు. చిక్కుకుపోయిన ప్రయాణికులు లేదా అత్యవసర డాక్యుమెంటేషన్ అవసరమయ్యే కేసులు సహా అత్యవసర పరిస్థితులకు స్పందించడానికి కాన్సులర్ బృందాలను సిద్ధంగా ఉంచారు.
భారత పౌరులు ఇప్పటికే తమ సమీపంలోని రాయబార కార్యాలయంలో నమోదు చేసుకోకపోతే, వెంటనే నమోదు చేసుకోవాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది. తరలింపు లేదా మరిన్ని భద్రతా చర్యలు అవసరమైతే అధికారులు త్వరగా సంప్రదించడానికి ఇది వీలు కల్పిస్తుంది.
పెద్ద ఎత్తున తరలింపు ప్రణాళికల గురించి తక్షణ ప్రకటన లేనప్పటికీ, అత్యవసర ఏర్పాట్లు సమీక్షలో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలోని భారతీయ పౌరులను రక్షించడానికి ప్రభుత్వం నిరంతరం పరిస్థితిని అంచనా వేస్తోందని మరియు తగిన చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వం నొక్కి చెప్పింది.

## వారి ఘర్షణల్లో జోక్యం చేసుకోను

### పాక్, అఫ్గనిస్థాన్ పరస్పర దాడులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందన

**వుదయం, డెస్క్ :**
ప్రస్తుతం పాకిస్థాన్, అఫ్గనిస్థాన్ మధ్య కొనసాగుతోన్న ఘర్షణల్లో జోక్యం చేసుకోడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిరాకరించారు. ఇదే సమయంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌లు గొప్ప వ్యక్తులని ట్రంప్ ప్రశంసలు కురిపించారు. అఫ్గన్‌పై దాడుల గురించి అడిగిన ప్రశ్నకు అమెరికా అధ్యక్షుడు స్పందిస్తూ.. ''నేను (జోక్యం చేసుకునే వాడిని), కానీ అక్కడ గొప్ప ప్రధాని ఉన్నారు, అక్కడ గొప్ప జనరల్ ఉన్నారు.. వారు ఇద్దరూ నేను నిజంగా గౌరవించే వ్యక్తులు అని అనుకుంటున్నాను. పాకిస్థాన్ అద్భుతంగా బాగా పనిచేస్తుందని నేను అనుకుంటున్నాను'' అని వ్యాఖ్యానించారు. అఫ్గన్‌తో బహిరంగ యుద్ధం ప్రారంభమైందన్న పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్ వ్యాఖ్యల నేపథ్యంలో ట్రంప్ నుంచి ఈ స్పందన వచ్చింది. కాగా కాబూల్, కాందహార్ సహా అఫ్గన్‌లోని 29 ప్రాంతాల్లో దాడులు చేసినట్టు పాకి



స్థాన్ శుక్రవారం ప్రకటించింది. ఈ దాడుల్లో తాలిబన్లు, ఉగ్రవాదులు సహా 297 మంది హతమయ్యారని తెలిపింది. అటు తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబినుల్లాహ్ ముజాహిద్ సైతం తాము 55 మంది పాకిస్థాన్ సైనికులను హతమార్చామని, అనేక మందిని బందీలుగా పట్టుకున్నామని పేర్కొన్నారు. అఫ్గన్‌లో తాలిబన్లు 2021లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ దేశంపై పాక్ జరిపిన అతిపెద్ద దాడి ఇదే కావడం విశేషం. మరోవైపు.. అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మాత్రం.. తాలిబన్ల దాడుల నుంచి తనను తాను రక్షించుకునే హక్కు పాకిస్థాన్‌కు ఉందని చెప్పారు. దీనికి తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు.
ఈ క్రమంలో ఉగ్రవాద నిరోధక చర్యల్లో తాలిబన్ల విధానాలపై విమర్శలు గుప్పించారు. ఉగ్రవాదాన్ని నిరోధించడంలో తాలిబన్లు తమ నిబద్ధతను నిలబెట్టుకోవడంలో నిరంతరం విఫలమవుతున్నారన్నారు. హింస ఈ ప్రాంతాన్ని అస్థిరపరిచేందుకు అవకాశం కల్పించిందన్న ఆయన.. ఉగ్రవాద సమూహాలు తమ దాడులకు అఫ్గన్‌ను లాంచ్ ప్యాడ్‌గా మార్చుకుంటున్నాయని ఆరోపించారు. ఇదిలాఉండగా, బ్రిటన్, చైనాలు మాత్రం పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ మధ్య ఉద్రిక్తతల పట్ల ఆందోళన వ్యక్తం చేశాయి. ఇరు దేశాలూ సంయమనం పాటించాలని కోరాయి. కాల్పుల విరమణకు తాము మధ్యవర్తిత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపాయి.

## ఇరాన్‌పై దాడితో గగనతలం మూసివేత

**ఫిబ్రవరి 28, వుదయం డెస్క్ :**
తాజాగా ఇరాన్ ఇజ్రాయెల్ సంక్షోభం తీవ్రతరం కావడంతో యూరోప్, గల్ఫ్, విస్తృత మధ్య ప్రాచ్యం ప్రాంతంలో విమానాల రాకపోకలను రద్దు చేయడం, నిలిపివేయడం, దారి మళ్లించడం వంటివాటితో పాటు విమానాల రాకపోకలకు అవకాశం లేకుండా ఎయిర్‌స్పేస్‌ను మూసివేయడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. స్థానికంగా దారి మళ్లించడం అన్నది ప్రాంతీయంగా విమానాల రాకపోకలను పూర్తిగా మూసివేయడంతో వేలాదిమంది ప్రయాణీకులు నిలిచిపోయారు. దీనితో మధ్యప్రాచ్యంలో సుదీర్ఘమార్గాల గురించి వైమానిక సంస్థలు ఆలోచించవలసి వస్తోంది.

**ఇరాన్- ఇజ్రాయెల్ ఘర్షణ- రద్దులు, మూసివేతలు**
క్షేత్రస్థాయిలో దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఫిబ్రవరి 25న డచ్ వైమానిక కంపెనీ కెఎల్ ఎం ఆమ్స్టరడమ్ టెల్ అవీవ్‌ల మధ్య విమానాలను 1 మార్చి 2026 నుంచి నిలిపివేస్తామని ప్రకటించింది. కేవలం ఒకే ఘటనను అది బహిరంగంగా నిందించకపోయినప్పటికీ ఈ మార్గం వాణిజ్యపరంగా లేదా కార్యాచరణ పరంగా అసాధ్యంగా ఉందని అది పేర్కొంది.
ఇతర యూరోపియన్, గల్ఫ్ వైమానిక సంస్థలు కూడా త్వరగా నిర్ణయాలు తీసుకున్నాయి. విజ్ ఎయిర్ ఇజ్రాయెల్ నుంచి, ఇజ్రాయెల్‌కు సేవలను నిలిపివేసింది, యుఎఇ (దుబాయ్ & అబుధాబి), అమ్మన్‌లు కనీసం 7 మార్చి వరకు నిలిపివేయగా, లుఫ్తాన్సా దుబాయ్, టెల్ అవీవ్, బీరూట్, మస్కట్‌లకు వారాంతపు విమానాలను నిలిపివేసింది. బాగ్దాద్, రష్యా, ఇరాక్, కువైట్, ఇజ్రాయెల్‌కు ఒమన్ ఎయిర్ విమానాలను




నిలిపివేసింది. ఈ దేశాలన్నీ కూడా ఏదో ఒక సమయంలో పూర్తిగా లేక పాక్షికంగా ఎయిర్‌స్పేస్‌ను మూసివేసి, ప్రాంతీయ ట్రాఫిక్ కోసం కీలక కేంద్రాలను ప్రభావవంతంగా మూసివేశారు.

**రద్దు చేసిన, నిలిపివేసిన విమానాలు**
**కెఎల్ఎం :** ఆమ్‌స్టర్డం టెల్ అవీవ్ విమానాలను 1 మార్చి 2026 నుంచి నిలిపివేసింది.
**విజ్ ఎయిర్ :** ఇజ్రాయెల్‌కు, అక్కడి నుంచి అన్ని విమానాలను నిలిపివేసింది. అలాగే, యుఎఇ, జోర్డాన్‌లోని అమ్మన్‌కు మార్చి 7వరకూ నిలిపివేసింది.
**లుఫ్తాన్సా :** దుబాయ్ నుంచి, దుబాయ్‌కు, టెల్ అవీవ్, బీరూట్, మస్కట్‌లకు వారాంతపు ఫ్లైట్లను రద్దు చేసింది.
**ఒమన్ ఎయిర్ :** బాగ్దాద్‌కు విమానాలను నిలిపివేసింది.
**టర్కిష్ ఎయిర్‌లైన్స్ / ఎటిఏ ఎయిర్‌లైన్స్ / ఫెష్మ్ ఎయిర్:** అనేక ఇస్తాంబుల్ తెహ్రాన్ విమానాలను ఫిబ్రవరి 27న రద్దు చేశారు. ప్రాంతీయ ఉద్రిక్తతలు తీవ్రం కావడంతో ఉదయపు సేవలను కూడా నిలిపివేసింది.
**మల్టిపుల్ గల్ఫ్ కారియర్స్ :** కువైట్, ఇరాక్, యుఎఇ ఎయిర్‌స్పేస్‌లో అంతరాయాలవల్ల ఇరాన్‌కు వెళ్లే అన్ని విమానాలను రద్దు చేశారు. కువైట్ అయితే ఇరాన్‌కు వెళ్లే అన్ని విమానాలను తదుపరి నోటీసు వరకూ రద్దు చేస్తున్నట్టు పేర్కొంది.

**విమానాల రాకపోకలను ప్రభావితం చేస్తూ మూసివేసిన ఎయిర్‌స్పేస్**
**ఇజ్రాయెల్ :** అన్ని పౌర విమానాలకు ఎయిర్‌స్పేస్‌ను మూసివేసింది. టెల్ అవీవ్‌లోని ప్రధాన ఎయిర్‌పోర్ట్‌లో అక్కడకు వచ్చే, అక్కడి నుంచి వెళ్లే విమానాలు రద్దు అయ్యాయి.
**ఇరాన్:** సైనిక కార్యకలాపాల కారణంగా ఇరాన్ నుంచి వెళ్లే, అక్కడకు వచ్చే పౌర విమానాలకు ఎయిర్‌స్పేస్‌ను మూసివేసింది.
**ఇరాక్ :** దేశంలోకి వచ్చే, అక్కడి నుంచి బయలుదేరే అన్ని విమానాలను నిలిపివేసింది. తమ ఆకాశంలో ఎగురుతున్న అన్ని విమానాలను క్లియర్ చేసిన తర్వాత ఈ చర్య తీసుకుంది.
**కువైట్:** ఇరాన్‌కు వెళ్లే అన్ని విమానాలను తదుపరి నోటీసు ఇచ్చే వరకూ నిలిపివేసింది.
**రష్యా:** ఇరాన్‌కు, ఇజ్రాయెల్‌కు వెళ్లే అన్ని విమానాలను నిలిపివేసింది.
**యుఎఇ :** విమానాలకు, ప్రయాణీకులకు తమ ఎయిర్‌స్పేస్‌ను తాత్కాలికంగా మూసివేసింది.
**సిరియా :** దక్షిణ ఎయిర్ కారిడార్ల ద్వారా విమానాలను నిలిపివేసింది.

## మోదీపై కాంగ్రెస్ విమర్శలు



**వుదయం డెస్క్ :** పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రశంసలు కురిపించడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. గతేడాది పహల్గామ్‌లో ఉగ్ర దాడులకు కారణమైన వారిని ట్రంప్ కొనియాడటమేంటని ప్రశ్నించింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించింది.
అఫ్గానిస్థాన్‌తో యుద్ధంలో పాకిస్థాన్‌కు డొనాల్డ్ ట్రంప్ పూర్తిగా మద్దతు పలకడం భారత విదేశాంగ విధానానికి ఎదురుదెబ్బ అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించిన ఆయన.. ఇప్పటికే అమెరికాతో మన ఆర్థిక దౌత్యం పూర్తిగా విఫలమైందన్నారు. వాణిజ్య ఒప్పందం తర్వాత కూడా భారత్ నుంచి దిగుమతి చేసుకొనే సోలార్ మాడ్యూల్స్‌పై ట్రంప్ భారీ సుంకాలు విధించిన విషయాన్ని గుర్తుచేశారు. మన వ్యూహాత్మక దౌత్యానికి అధ్యక్షుడు ట్రంప్ పదేపదే అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు.

**పాక్‌పై ట్రంప్ ప్రశంసలు..**
పాకిస్థాన్‌అఫ్గానిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నవేళ అమెరికా అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ యుద్ధాన్ని ఆపడంలో జోక్యం చేసుకుంటారా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. 'జోక్యం చేసుకుంటా. కానీ, పాక్ వైపు ఉంటా. అక్కడి ప్రధాని, సైనిక జనరల్‌లను ఎంతో గౌరవిస్తా. పాక్ అద్భుతంగా పనిచేస్తోందని అనుకుంటున్నా'' అని చెప్పడం గమనార్హం.


PARTICULARS OF OWNERSHIP IN RESPECT OF
'VOODAYAM'
FORM IV

| | | |
|---|---|---|
| 1. Place of publication | : | **Karimnagar** |
| 2. Periodicity of publication | : | Daily (M) |
| 3. Printer's Name | : | **SIRIKONDA MARIA** |
| Nationalily | : | Indian |
| Address | : | H.No. 1-1-571/3, Golconda X Roads, Gandhi Nagar, Hyderabad - 500020, Telangana. |
| 4. Publisher's Name | : | **SIRIKONDA MARIA** |
| Nationalily | : | Indian |
| Address | : | H.No. 1-1-571/3, Golconda X Roads, Gandhi Nagar, Hyderabad - 500020, Telangana. |
| 5. Editor's Name | : | **SIRIKONDA AUGUSTIN** |
| Nationalily | : | Indian |
| Address | : | H.No. 1-1-571/3, Golconda X Roads, Gandhi Nagar, Hyderabad - 500020, Telangana. |
| 6. Names and address of Individuals who own the news paper and partners of share holders holding more than one percent of the total capital | : | **SIRIKONDA MARIA** H.No. 1-1-571/3, Golconda X Roads, Gandhi Nagar, Hyderabad - 500020, Telangana. |

I, **SIRIKONDA MARIA** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.
**Date: 01.03.2026**
Sd/-
**SIRIKONDA MARIA,**
**Publisher.**



"దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పదే పదే ఓడిపోతూ వస్తోంది. ఆ కోపంలో భారత్‌ను అపకీర్తిపాలు చేయడం ద్వారా ప్రతీకారం తీర్చుకుంటోంది. కాంగ్రెస్ ఒకప్పుడు ఐఎన్‌సి అంటే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, కానీ ఇప్పుడు ఐఎన్‌సి లేదు; అంటే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లేదు. నేడు ఐఎన్‌సికి బదులుగా అది ఎంఎంసి అయింది- ముస్లిం లీగ్- మావోయిస్ట్ కాంగ్రెస్. అందుకే అది దేశాన్ని ద్వేషిస్తుంది, దేశాన్ని అప్రతిష్టపాలు చేయడానికి మాటువేసి ఉండి, చొరబడుతోంది. ఇటువంటి దుష్ప్రవర్తనను దేశం ఎప్పటికీ క్షమించదు."

\- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

## వేమన పద్యం

వాన రాకడయును బ్రాణంబు పోకడ
కానబడ దదెంత ఘనునికైన
గానబడిన మీద గలియెట్లు నడుచురా
విశ్వదాభిరామ! వినురవేమ



## సంపాదకీయం

# అకారణ జైలు జీవితాలు

ఢిల్లీ మద్యం విధానం (2021-22) కుంభకోణం కేసు నుంచి ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్య మంత్రి మనీష్ సిసోడియా, బి ఆర్ ఎస్ మాజీ నేత కవిత లపై జేసిన ఆరోపణలకు సరైన సాక్ష్యాధారాలు లేవని ఢిల్లీ హై కోర్టు స్పెషల్ జడ్జి నిర్ధారించడంతో వీరికి ఈ అభియోగాల నుంచి విముక్తి లభించింది. సుదీర్ఘ కాలం నడిచిన ఈ కేసు విచారణ సమయంలో ప్రధాన నిందితులైన ఈ ముగ్గురూ వేర్వేరు కాలాల పాటు జైలు శిక్ష అనుభవించారు. మనీష్ సిసోడియా 17 మాసాల పాటు, కేజ్రీవాల్ అయిదు మాసాల పాటు, కవిత ఆరు మసాలపాటు జైల్లో ఉన్నారు. 2021-22లో అప్పటి ఢిల్లీ రాష్ట్ర పాలక పక్షం ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్నికల ఖర్చు కోసం కొత్త లిక్కర్ పాలసీ ని రూపొందించి దాని ద్వారా దక్షిణాది మద్యం టోకు వర్తకుల నుంచి రూ 100 కోట్లు వసూలు చేసి వారికి రూ 950 కోట్లు ప్రయోజనం కల్పించదలిచారన్నది ప్రధాన అభియోగం. ఇందులో పలువురు దక్షిణాదివారితో బాటు 23 మంది నిందితులున్నారు. ఈ కేసును సి బి ఐ తో బాటు ఎన్ఫోర్స్మెంటు డైరెక్టొరేట్ (ఇడి) కూడా నడిపించింది. దేశ అత్యున్నత దర్యాప్తు సంస్థలు రెండూ, సంవత్సరాల పాటు రాత్రింబవళ్ళు శ్రమించినా కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయాయి. మరి హైకోర్టులోనో, సుప్రీంకోర్టులోనో ఏమి జరుగుతుందనే సంగతి అటుంచితే స్పెషల్ జడ్జి గాలించి తేల్చిన దానిని బట్టి సి బి ఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ నిండా లోపాలే. అవినీతి ఆరోపణ నుంచి విముక్తి లభించింది. సి బి ఐ గాని, ఇ డి గాని నిరూపించలేకపోయాయి, అంతమాత్రాన అవినీతి జరగలేదని గట్టిగా అనలేమనే వారూ ఉంటారు. అందుచేత కేజ్రీవాల్ మీద పడిన బురద పూర్తిగా వదిలిపోలేదని అనుకోడానికి ఆస్కారం మిగిలే ఉంటుంది. దేశంలో రాజకీయ అవినీతిని ప్రక్షాళన చేయాలని దానికి చిహ్నంగా మారిన యు పి ఎ-2 ప్రభుత్వాన్ని దించాలనే డిమాండ్ మీద అన్నా హజారే నాయకత్వంలో ఢిల్లీ కేంద్రంగా సాగిన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన కేజ్రీవాల్ కు ఈ తీర్పు తిరిగి ఊపిరిని ఇచ్చింది. అలాగే రాజకీయంగా ముందుకు పోవాలనుకుంటున్న కవితకు కూడా. కొత్త జన హిత పాలనా విధానాలతో అధికారానికి వచ్చిన కేజ్రీవాల్‌ను గద్దె దింపడానికి కేంద్రంలోని ఎన్ డి ఎ ప్రభుత్వం తన జోడుగుర్రాలైన సి బి ఐ, ఇ డి లను దుర్వినియోగ పరిచిన కేసుగా లిక్కర్ కుంభకోణం నిలిచిపోతుందా? భవిష్యత్ పరిణామాలు చెప్పాలి. నేరం నిరోపణ కాకపోయినా జైలుశిక్ష, అప్రతిష్ఠ తప్పలేదు. ఈ కేసు నిందితుల్లోని దక్షిణాదివారిని దక్షిణాది గ్రూపు గా ఛార్జ్ షీట్‌లో పేర్కొనడాన్ని స్పెషల్ జడ్జి జితేంద్ర సింగ్ తప్పు పట్టి సి బి ఐ కి జ్ఞానోదయం కలిగించారు.

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# ఇక చమురు ధరలు పెరుగనున్నాయా?

ఇరాన్‌పై అమెరికా- ఇజ్రాయెల్ దాడి, వెంటనే తెహ్రాన్ ప్రతీకార దాడులు, విస్తృత ప్రాంతీయ యుద్ధ భయాన్ని పెంచడమే కాక, ఇంధన మార్కెట్లు అంతరాయానికి సిద్ధంగా ఉండేలా ఒత్తిడి చేస్తోంది. ఇప్పటికే భౌగోళిక రాజకీయ షాక్‌లకు సున్నితంగా ఉన్న ముడి చమురు ధరలు, సరఫరా మార్గాలను లేదా ఉత్పత్తి మౌలిక సదుపాయాలు ధ్వంసం అయితే తీవ్రంగా పెరిగే అవకాశముందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.




### ప్రధాన చమురు ఉత్పత్తిదారు ఇరానే

దశాబ్దాలుగా అమెరికా ఆంక్షలు విధించినప్పటికీ, ఆర్గనైజేషన్ ఆఫ్ పెట్రోలియం ఎక్స్‌పోర్టింగ్ కంట్రీస్ (ఒపెక్) సభ్యదేశమైన ఇరాన్ ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యధిక చమురును ఉత్పత్తి చేసే అగ్ర 10 దేశాలలో ఒకటిగా ఉంది. 1974లో ఇరాన్ చమురు ఉత్పత్తి రోజుకు ఆరు మిలియన్ బారెళ్లుగా ఉండేది. ఇది అమెరికా, సౌదీ అరేబియా తర్వాత ప్రపంచంలోనే మూడవ అత్యధిక చమురు ఉత్పత్తి చేసే దేశంగా నిలిచింది. ఒపెక్ ప్రకారం, నేడు, దేశ చమురు ఉత్పత్తి రోజుకు 3.1 మిలియన్ బ్యారెళ్లని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రపంచంలోనే మూడవ అత్యధిక నిరూపితమైన చమురు నిల్వలను ఇరాన్ కలిగి ఉండడంతో అది కీలక దేశ హోదాను పొందింది. ఆంక్షలు దాని చమురు ఎగుమతులను పరిమితం చేసి ఉండవచ్చు, కానీ ఆ దేశం ఇప్పటికీ రోజుకు 1.3 మిలియన్ల నుండి 1.5 మిలియన్ బ్యారెళ్ల చమురును ఎగుమతి చేస్తుంది, అందులో 80 శాతానికి పైగా చైనాకు వెళుతుందని ఆర్థిక మార్కెట్ల సంస్థ సాక్సో బ్యాంక్ చమురు విశ్లేషకుడు తెలిపారు. ఇరాన్ చమురు క్షేత్రాలు, చమురు ఎగుమతి సౌకర్యాలు లేదా చమురు శుద్ధి చేసే పరిశ్రమలపై ప్రత్యక్ష దాడి అంటే ప్రపంచం భారీగా చమురు ఉత్పత్తిని కోల్పోయినట్టే.

### హోర్ముజ్ జలసంధి - అసలైన ఘర్షణ చెలరేగగల కేంద్రం

అయితే, చమురు సరఫరాలకు ప్రధాన ముప్పు కేవలం ఇరాన్ చమురు ఉత్పత్తికి సంబంధించింది కాదు, అది హోర్ముజ్ జలసంధికి సంబంధించింది. అమెరికా ఇంధన సమాచార ప్రాధికరణ సంస్థ (ఇఐఎ) ప్రకారం, 2024లో ఈ సంధిద్వారా రవాణా అయ్యే చమురు సరఫరాలు రోజుకు 20 మిలియన్ బారెళ్లు, ఇది మొత్తం ప్రపంచ చమురు వినియోగంలో 20 శాతానికి సమానం.

ఈ సంధి చాలా ఇరుకుగా ఉంటుంది. కేవలం 50కిమీల వెడల్పుతో, నిస్సార జలాలు కూడా కలిగి ఉండటం వల్ల చమురు సరఫరాలకు అంతరాయం కలిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. నిజానికి, గత సంక్షోభాలలో ప్రతీకార చర్యగా ఇరాన్ ఈ ప్రాంతాన్ని అనేకసార్లు లక్ష్యంగా చేసుకుంది. ప్రస్తుతం దీనిని పూర్తిగా నిరోధించకపోయినా, ట్యాంకర్ల భీమా ఖర్చులు పెరుగుతాయని, షిప్పింగ్ నాటకీయంగా నెమ్మదిస్తుందని, ఇది చమురు ధరలను వెంటనే ప్రభావితం చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఇఐఎ ప్రకారం, సౌదీ అరేబియా, యుఎఇలు మాత్రమే రోజుకు 2.6 మిలియన్ బ్యారెళ్లను మళ్లించడానికి పరిమిత బైపాస్ మౌలిక సదుపాయాలను కలిగి ఉన్నాయి. ఇది ఈ ప్రాంతం గుండా వెళ్ళే సాధారణ చమురు పరిమాణంతో పోలిస్తే ఇప్పటికీ చాలా తక్కువ.

### ఇరానియన్ చమురు ఎందుకు ముఖ్యమైనది?

ఇరాన్ చమురు ఉత్పత్తి చేయడానికి కూడా చాలా చౌకగా ఉంటుంది, బ్యారెల్‌కు 10 డాలర్లు మాత్రమే ఖర్చవుతుంది. గల్ఫ్ రాష్ట్రాలైన సౌదీ అరేబియా, ఇరాక్, కువైట్, యుఎఇ లోని చమురు ఉత్పత్తిదారులు మాత్రమే ఇంత తక్కువ ఉత్పత్తి ఖర్చులను అనుభవిస్తున్నారు. అమెరికా, కెనడాలో చమురు ఉత్పత్తి బ్యారెల్‌కు 40 నుంచి 60 డాలర్లు ఖర్చవుతుంది. అందువల్ల ఇరాన్ అధిక చమురు ధరల నుండి బాగా ప్రయోజనం పొందుతోంది. ఈ ఘర్షణ చమురు ధరలను బ్యారెల్‌కు 100 డాలర్ల కంటే ఎక్కువగా పెంచితే, చమురు ఎగుమతి అవుతున్నంత వరకు, పరిమాణాలు తగ్గినప్పటికీ, ఇరాన్ తన చమురు ద్వారా అధికంగా సంపాదిస్తుంది. అయితే, ఇరాన్‌పై ఆంక్షలు, ముఖ్యంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ పాలకులపై గరిష్ట వత్తిడి చేస్తున్న విధానాలు, ఇరాన్ చమురు ఎగుమతి సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఇరాన్ నుండి చమురు దిగుమతి చేసుకుంటున్న టీపాట్ రిఫైనరీలు అని పిలిచే స్వతంత్ర చైనీస్ చమురు శుద్ధి కర్మాగారాలను కూడా అమెరికా లక్ష్యంగా చేసుకుంటోంది. చైనా ఇప్పటికీ ఇరాన్ నుండి రాయితీ ధరకు చమురును దిగుమతి చేసుకుంటోంది.

### ప్రాంతీయంగా ప్రభావం, ప్రమాదాలు

అమెరికా సైనిక స్థావరాలను నిర్వహిస్తున్న గల్ఫ్ దేశాలు సహా ఇరాన్ పొరుగు దేశాలు ప్రతీకార చర్యలను ఎదుర్కొంటున్నాయి. ఈ ప్రాంతం అంతటా కీలకమైన కేంద్రాలపై దాడి చేయడానికి ఇరాన్ తగినంత ఇంటర్మీడియట్-రేంజ్ క్షిపణులను కలిగి ఉందని మెడిటరేనియన్ ఫౌండేషన్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్‌కు చెందిన పియరీ రజౌక్స్ అన్నారు. సంభావ్య లక్ష్యాలలో చమురు టెర్మినల్స్, హైడ్రోకార్బన్ కేంద్రాలు, విద్యుత్ కేంద్రాలు, డీశాలినేషన్ ప్లాంట్లు ఉన్నాయి. గల్ఫ్ ఇంధన మౌలిక సదుపాయాలపై ఏదైనా దాడి జరిగితే ధరలు తక్షణమే పెరగవచ్చు.

### ధరల పరిస్థితేమిటి?

చమురు మార్కెట్లు ఇప్పటికే అత్యంత మితంగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా పరిమితంగా ఇవ్వగల సామర్థ్యం మాత్రమే కలిగి ఉన్నాయని జెపి మోర్గాన్ చేజ్ ఇటీవలి విశ్లేషించింది. మధ్యప్రాచ్య తీవ్ర అంతరాయం నేపథ్యంలో, ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల కంటే ఎక్కువగా పెరగవచ్చు. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు ముడి చమురు ఇప్పుడు కీలకమైన అంశం అని మార్కెట్ వ్యూహకర్తలు హెచ్చరిస్తున్నారు, భారత్ తన చమురులో ఎక్కువ భాగాన్ని దిగుమతి చేసుకుంటుంది. ధరలు పెరగడం వాణిజ్య లోటును పెంచుతుంది, కరెన్సీలను బలహీనపరుస్తుంది, ద్రవ్యోల్బణాన్ని ప్రేరేపిస్తుంది, కేంద్ర బ్యాంకులు రేటు కోతలను ఆలస్యం చేయవలసి వస్తుంది.

రష్యా ఉక్రెయిన్‌పై 2022లో దాడి చేసిన ప్రారంభ దశలో కనిపించని 100 డాలర్లు, ఆపైన చమురుకు తిరిగి రావడం కూడా అమెరికా వినియోగదారులను దెబ్బతీస్తుంది.

### ద్రవ్యోల్బణం, ప్రపంచ వృద్ధి

ఇది రవాణా ఖర్చులు, ఆహార ధరలు, తయారీ ఖర్చులను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుంది. ఇది ప్రపంచ ద్రవ్యోల్బణం తిరిగి పెరిగే అవకాశాన్ని పెంచుతుంది. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్య విధానాన్ని మరింత క్లిష్టతరం చేస్తుంది. ఇంధన-ఆకలితో ఉన్న ఆసియా, యూరప్ ఆర్థిక వ్యవస్థలకు, దీర్ఘకాలిక సంక్షోభ ప్రభావం గణనీయంగా ఉంటుంది. వాస్తవ సరఫరాల లభ్యత ఉన్నప్పటికీ, సరఫరా అంతరాయాల భయం చమురు ధరలు గణనీయంగా పెరగడానికి కారణం కావచ్చు. తరచుగా వాస్తవికత కంటే చమురు ధరల విషయంపై అవగాహన కీలక పాత్ర పోషిస్తుంది. హోర్ముజ్ జలసంధికి అంతరాయం కలిగితే లేదా ఈ ప్రాంతంలోని సౌకర్యాలపై దాడి జరిగితే, ప్రపంచం త్వరలో మూడు అంకెలు కలిగిన చమురు ధరలను ఎదుర్కోవలసి రావచ్చు అని నిపుణులు అంటున్నారు.

## విపత్తుల్లో మానవాళికి రక్షణ గొడుగు

# సివిల్ డిఫెన్స్

WORLD CIVIL DEFENCE

ఎస్ఎల్‌బిసి సొరంగంలో చిక్కుకొని పోయిన ఎనిమిది మందిని కాపాడడానికి దేశంలోని ప్రముఖ విపత్తు నిర్వహణ నిష్ణాత సంస్థలు సమన్వయంతో పని చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లభించలేదు. ఇలాంటి సందర్భాల్లోనే పౌర రక్షణ లేదా సివిల్ డిఫెన్స్ విభాగాలు తమ అమూల్య సేవలను అందిస్తాయి. పౌర రక్షణకు ప్రభుత్వ ప్రత్యేక యంత్రాంగం ఉన్నప్పటికీ ప్రతి పౌరుడు కనీస అవగాహన కలిగి ఒక పౌర రక్షకుడిగా అన్ని వేళల్లో సిద్ధంగా ఉండాలి. విపత్తులు చెప్పి రావు. సత్వరమే స్పందించని యెడల ఆస్తి ప్రాణ నష్టాలు నమోదు అవుతాయి. విపత్తు నియంత్రణకు పౌరులు సైనికుల్లా ముందుకు రావాలి. విపత్తు నిర్వహణ విభాగాలకు తమ తోడ్పాటును అందించాలి.

### ప్రపంచ పౌర రక్షణ దినం:

విపత్తు నిర్వహణ ద్వారా నష్టాలను తగ్గించడానికి 'అంతర్జాతీయ పౌర రక్షణ సంస్థ' చొరవతో 1990 నుంచి ప్రతి ఏట 01 మార్చి రోజున "ప్రపంచ పౌర రక్షణ దినం" లేదా "వరల్డ్ సివిల్ డిఫెన్స్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. పౌర రక్షణ సంస్థలు లేదా సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్లు ఆపద కాలాలు, ఆకస్మిక విపత్తులు, అత్యవసర సేవలను అందించడం, పలు సంస్థల సమన్వయ సహకారాలు, ప్రజల చొరవతో మెరుగైన విపత్తు స్పందన కొనసాగిస్తూనే ఉన్నాయి. ప్రకృతి విపత్తులెన్నో వరదలు, భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, అంతర్గత సంక్షోభాలు, యుద్ధాలు, ఆకస్మిక ప్రమాదాలు లాంటివి జరిగినపుడు పౌర రక్షణ సేవలు అందించడం జరుగుతుంది. పౌర రక్షణ సేవకుల శిక్షణ, అవగాహన, ప్రచారం, అత్యవసర అభ్యాసాలు లాంటివి నిర్వహించడం నిరంతరం జరుగుతూనే ఉన్నది.

### ప్రపంచ పౌర రక్షణ దినం-2026 ఇతివృత్తం

2026 ప్రపంచ పౌర రక్షణ దినం ఇతివృత్తంగా "సుస్థిర భవిష్యత్తుకు పర్యావరణ ప్రమాదాల నియంత్రణ (మేనేజింగ్ ఎన్విరాన్‌మెంటల్ రిస్క్స్ ఫర్ ఏ రిసిలియెంట్ అండ్ సస్టేనబుల్ ఫ్యూచర్)" అనబడే అంశాన్ని నిర్ణయించి అవగాహన కల్పిస్తున్నారు. విపత్తుల సమయంలో పౌర రక్షణ విభాగాలు ముందస్తు హెచ్చరికలు చేయడం, ప్రాణ ఆస్తి నష్టాలను తగ్గించడం, వైద్య సేవలు- ప్రథమ చికిత్స సేవలతో ఈపదల్లో కూరుకుపోయిన వారిని కాపాడడం, సమాజాన్ని జాగృత పరచడం, విపత్తు నిర్వహణ సంస్థల సమన్వయ సహకార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. మానవాళికి ఆకస్మికంగా వచ్చిపడే విపత్తుల నుంచి తక్కువ నష్టాలతో బయటపడడానికి మనకి మనమే రక్షణ కల్పించుకోవాలి. ప్రతి పౌర సమూహంలో ఒక విపత్తు నిర్వహణ సం ఘం ఏర్పడి తగు శిక్షణను పొంది ఉండడం మంచిది.

(01 మార్చి "ప్రపంచ పౌర రక్షణ దినం" సందర్భంగా)



మధుసూదన్ రెడ్డి
9949700037



తెలంగాణలో ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన హైదరాబాద్ సమీపంలోని చిలుకూరు బాలాజీ దేవాలయంతో అనుబంధంగా ఉన్న అర్చక వంశంలో ఒక విలక్షణ వ్యక్తిత్వం సౌందర రాజన్. ఆలయ ప్రధానార్చకులుగా సేవలందిస్తున్న రంగరాజన్ తండ్రిగా మాత్రమే కాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో అర్చక వర్గానికి మార్గదర్శకుడిగా, దేవాదాయ వ్యవస్థతో సంభాషణలు నడిపిన సమన్వయకర్తగా, అవసరమైన సందర్భాల్లో న్యాయస్థానాల మార్గాన్ని ఆశ్రయించిన ధర్మపరుడిగా ఆయన పాత్ర విశేషంగా గుర్తించదగినది. ఆయన మరణం కేవలం ఒక కుటుంబానికి చెందిన శాస్త్రాలకు విరుద్ధంగా ఏ నిర్ణయం ఉండకూడదని, అయితే పరిపాలనా పారదర్శకత అవసరమని ఆయన స్పష్టం చేసేవారు. అర్చకుల హక్కుల పరిరక్షణలో చట్టబద్ధ మార్గాన్ని అనుసరించడం అవసరమైతే వెనుకాడలేదు. కొన్ని సందర్భాల్లో ఆలయ స్వరూపాన్ని కాపాడటానికి న్యాయస్థానాల మార్గం ఆశ్రయించడం జరిగింది. కోర్టు

*చిలుకూరు క్షేత్రం హుండీ లేని విధానం, సమాన దర్శన విధానం, వాణిజ్య ప్రకటనలకు దూరంగా ఉండటం వంటి ప్రత్యేకతలతో ప్రసిద్ధి చెందింది. ఈ విధానాల వెనుక నిలిచిన విలువల పరిరక్షణలో కుటుంబ పెద్దగా సౌందర రాజన్ కీలక పాత్ర పోషించారు. భక్తి వ్యాపారంగా మారకూడదనే ధృఢనిశ్చయం ఆయనకు మూలసూత్రం. ఆలయ పరిపాలనలో పారదర్శకత, పూజా క్రమంలో క్రమశిక్షణ, భక్తులతో సమానత్వం——ఈ మూడు అంశాలను ఆయన నిరంతరం ప్రాముఖ్యపరిచారు. ఉమ్మడి రాష్ట్ర కాలంలో అర్చక వర్గం అనేక సవాళ్లను ఎదుర్కొంది. దేవాదాయ శాఖ నియంత్రణ, వేతన సమస్యలు, వంశపారంపర్య అర్చక హక్కుల పరిరక్షణ, ఆలయ ఆస్తుల నిర్వహణ వంటి అంశాలపై విభిన్న స్థాయిల్లో చర్చలు జరిగాయి. ఈ సందర్భాల్లో సౌందర రాజన్ సమన్వయ పూర్వక దృక్పథంతో ముందుకు వచ్చారు. ఆయన దృష్టిలో ప్రభుత్వంతో విభేదం తలెత్తినా, సంభాషణ ద్వారానే పరిష్కారం సాధ్యమని నమ్మకం. అందుకే దేవాదాయ శాఖ అధికారులతో పలుమార్లు సంప్రదింపులు జరిపి, అర్చక వర్గ సమస్యలను స్పష్టంగా వివరించారు. అర్చకుల వేతన భద్రత, సేవా నియమావళి స్పష్టత, ఆలయ స్వతంత్రత వంటి అంశాలను ప్రస్తావిస్తూ, సంప్రదాయం మరియు పరిపాలన మధ్య సమతౌల్యం అవసరమని వాదించారు. దేవాదాయ వ్యవస్థలో మార్పులు వచ్చినప్పుడు అర్చక వర్గంలో ఆందోళనలు వ్యక్తమయ్యాయి. పూజా విధానాలపై జోక్యం, పరిపాలనా నియంత్రణ పెరగడం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ఈ సందర్భాల్లో సౌందర రాజన్ సమాధానకర వైఖరిని అవలంబించారు. ఆగమ శాస్త్రాలకు విరుద్ధంగా ఏ నిర్ణయం ఉండకూడదని, అయితే పరిపాలనా పారదర్శకత అవసరమని ఆయన స్పష్టం చేసేవారు.*

# చిలుకూరు సంప్రదాయ శిఖరం అస్తమయం



వ్యక్తి వియోగం మాత్రమే కాదు; ఒక సంప్రదాయానికి, ఒక విలువాధారిత ధోరణికి, అర్చక సమాజానికి మౌన బలంగా నిలిచిన పెద్దమనిషి అస్తమయం. సౌందర రాజన్ జీవితం ఆచరణలో ధర్మం ఎలా నిలవాలో చూపించిన ఉదాహరణగా నిలిచింది. చిన్ననాటి నుంచే వేద, ఆగమ, పూజా క్రమాలపై పట్టు సాధించి, అర్చక వృత్తిని జీవన సాధనగా స్వీకరించారు. ఆయన దృష్టిలో ఆలయం కేవలం పూజా స్థలం కాదు; అది సమాజ నైతికతను నిలబెట్టే కేంద్రము. ఆ కేంద్రములో అర్చకుని పాత్ర అత్యంత బాధ్యతా యుతమని భావించేవారు. చిలుకూరు క్షేత్రం హుండీ లేని విధానం, సమాన దర్శన విధానం, వాణిజ్య ప్రకటనలకు దూరంగా ఉండటం వంటి ప్రత్యేకతలతో ప్రసిద్ధి చెందింది. ఈ విధానాల వెనుక నిలిచిన విలువల పరిరక్షణలో కుటుంబ పెద్దగా సౌందర రాజన్ కీలక పాత్ర పోషించారు. భక్తి వ్యాపారంగా మారకూడదనే ధృఢనిశ్చయం ఆయనకు మూలసూత్రం. ఆలయ పరిపాలనలో పారదర్శకత, పూజా క్రమంలో క్రమశిక్షణ, భక్తులతో సమానత్వం——ఈ మూడు అంశాలను ఆయన నిరంతరం ప్రాముఖ్యపరిచారు. ఉమ్మడి రాష్ట్ర కాలంలో అర్చక వర్గం అనేక సవాళ్లను ఎదుర్కొంది. దేవాదాయ శాఖ నియంత్రణ, వేతన సమస్యలు, వంశపారంపర్య అర్చక హక్కుల పరిరక్షణ, ఆలయ ఆస్తుల నిర్వహణ వంటి అంశాలపై విభిన్న స్థాయిల్లో చర్చలు జరిగాయి. ఈ సందర్భాల్లో సౌందర రాజన్ సమన్వయ పూర్వక దృక్పథంతో ముందుకు వచ్చారు. ఆయన దృష్టిలో ప్రభుత్వంతో విభేదం తలెత్తినా, సంభాషణ ద్వారానే పరిష్కారం సాధ్యమని నమ్మకం. అందుకే దేవాదాయ శాఖ అధికారులతో పలుమార్లు సంప్రదింపులు జరిపి, అర్చక వర్గ సమస్యలను స్పష్టంగా వివరించారు. అర్చకుల వేతన భద్రత, సేవా నియమావళి స్పష్టత, ఆలయ స్వతంత్రత వంటి అంశాలను ప్రస్తావిస్తూ, సంప్రదాయం మరియు పరిపాలన మధ్య సమతౌల్యం అవసరమని వాదించారు. దేవాదాయ వ్యవస్థలో మార్పులు వచ్చినప్పుడు అర్చక వర్గంలో ఆందోళనలు వ్యక్తమయ్యాయి. పూజా విధానాలపై జోక్యం, పరిపాలనా నియంత్రణ పెరగడం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ఈ సందర్భాల్లో సౌందర రాజన్ సమాధానకర వైఖరిని అవలంబించారు. ఆగమ వ్యవహారాలు ఆయనకు ప్రతిష్ఠాపరమైన పోరాటాలు కాదు; ధర్మసంబంధ పరిరక్షణ చర్యలు. ఆలయ సంప్రదాయాలు శాసన బద్ధంగా రక్షించ బడాలని, అర్చకుల వంశపారంపర్య సేవా హక్కులు గౌరవించ బడాలని ఆయన అభిప్రాయం. న్యాయస్థానాల్లో వాదనలు వినిపించిన సందర్భాల్లో కూడా ఆయన ధోరణి పరస్పర గౌరవంతో కూడినదే. చట్టపరమైన ప్రక్రియల పట్ల గౌరవం, సంప్రదాయ పరిరక్షణ పట్ల నిబద్ధత——ఈ రెండింటి మధ్య సమన్వయం ఆయన లక్షణం. ఉమ్మడి రాష్ట్రంలో అర్చకుల మధ్య ఏర్పడిన విభేదాలను సర్దుబాటు చేయడంలో కూడా ఆయన పాత్ర విశేషం. వేతనాలు, సేవా విభజన, పూజా క్రమ ప్రాధాన్యత వంటి అంశాలపై తలెత్తిన విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించేందుకు కృషి చేశారు. యువ అర్చకులకు శిక్షణ, ఆగమ అవగాహన, న్యాయపరమైన హక్కులపై స్పష్టత కల్పించడం వంటి కార్యక్రమాల్లో ఆయన సలహాలు మార్గదర్శకంగా నిలిచాయి. అర్చక వృత్తి కేవలం ఆచార పరిమితి కాదని, సమాజంతో మమేకమయ్యే బాధ్యత కూడా ఉందని చెప్పేవారు. భక్తుల సందేహాలు, సామాజిక ప్రశ్నలు, ఆధునికతతో వచ్చే మార్పులు——ఇవన్నింటిని సమన్వయ దృష్టితో చూడాలని సూచించారు. సౌందర రాజన్ వ్యక్తిత్వంలో వినయం ప్రధాన లక్షణం. పెద్ద సభలు, ప్రచారాలు ఆయనకు ఇష్టం ఉండేది కాదు. కానీ అవసరమైనప్పుడు స్పష్టంగా మాట్లాడేవారు. దేవాదాయ శాఖతో జరిగిన చర్చల్లోనూ, న్యాయస్థానాల ముందూ ఆయన వాదనలో శాస్త్రబద్ధత, చట్టబద్ధత, సంస్కారబద్ధత కనిపించేవి. సంప్రదాయం పేరుతో అన్యాయాన్ని సమర్థించ రాదు; పరిపాలన పేరుతో సంప్రదాయాన్ని తొక్కరాదు——ఈ రెండు అంచుల మధ్య సమతౌల్యం సాధించడమే ఆయన ధోరణి. చిలుకూరు క్షేత్రం దేశవ్యాప్తంగా భక్తుల విశ్వాసాన్ని పొందడానికి కారణం కేవలం ఆధ్యాత్మికత మాత్రమే కాదు; ఆధ్యాత్మికతను పరిరక్షించిన అర్చక కుటుంబాల నిబద్ధత. సౌందర రాజన్ ఆ నిబద్ధతకు ప్రతీక. ఆయన కుటుంబంలో నాటిన విలువలు ప్రధానార్చకులుగా ఉన్న రంగరాజన్ సేవల్లో ప్రతిఫలించాయి. సమాజంతో సన్నిహిత బంధం, భక్తులతో సమానత్వం, పరిపాలనతో సంభాషణ——ఈ మూడు స్థంభాలు ఆయన వారసత్వం. మరణంతో ఆయన శరీరంగా దూరమైనా, ఆయన ఆలోచనలు, మార్గదర్శకత్వం, ధర్మపరమైన పోరాటస్ఫూర్తి కొనసాగుతూనే ఉంటాయి. అర్చక వర్గ సమస్యల పరిష్కారానికి ఆయన చూపిన చట్టబద్ధ మార్గం భవిష్యత్తు తరాలకు దిశానిర్దేశం. దేవాదాయ శాఖతో సమన్వయం, అవసరమైతే కోర్టు మార్గం, కానీ ఎప్పుడూ ధర్మాన్ని కేంద్రముగా ఉంచడం——ఈ విధానం ఆయన జీవిత సారాంశం. సౌందర రాజన్ జీవితం ఒక సందేశం: సంప్రదాయ పరిరక్షణకు సంభాషణ అవసరం, సంభాషణ విఫలమైతే చట్టబద్ధ మార్గం అవసరం, కానీ ఎప్పుడూ వినయం మరియు ధర్మబద్ధత విడువకూడదు. చిలుకూరు బాలాజీ క్షేత్ర చరిత్రలో, అర్చక సమాజ పరిణామంలో, దేవాదాయ వ్యవస్థతో సంబంధాల రూపకల్పనలో ఆయన పాత్ర చిరస్మరణీయం. భక్తుల హృదయాల్లో, అర్చక వర్గ చైతన్యంలో, ఆలయ నిత్య కైంకర్యాలలో ఆయన స్ఫూర్తి నిలిచి ఉంటుంది. ఇదే ఆయనకు సముచిత నివాళి.



సంగనబట్ల
9440595494



# గ్రేటర్ హైదరాబాద్



## గణపతి స్వామి ప్రతిష్ఠాపన



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధి బహదూర్పల్లి డివిజన్ లోని వినాయక్ నగర్ ఇందిరమ్మ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ విజయ గణపతి స్వామి ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ గణపతి స్వామి ఆలయ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, శివనూరి మల్లేష్, ప్యాక్స్ డైరెక్టర్ జీవయ్య, దుండిగల్ సర్కిల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, సత్తయ్య గౌడ్, సోమయ్య, వెంకట్ రావు, శ్యామ్ రావు, మోహన్ రావు, మధు జోగి, శంకర్, వెంకటయ్య, ఖలీం, సద్దాం, శివరామరాజు, ధర్మారెడ్డి, రవి నాయక్, చందు, మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కల్యాణం



**రామచంద్రాపురం, ఫిబ్రవరి 28 (వుదయం):**

రామచంద్రాపురం మండల పరిధిలోని భారతి నగర్ డివిజన్ ఓల్డ్ ఎం.ఐ.జీ కాలనీలోని శ్రీ రామాలయంలో శ్రీరాములవారి పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ వేడుకలకు పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి దంపతులు హాజరై కళ్యాణంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ ఎస్. శ్రీనివాస్, ధనుంజయ్, సభ్యులు జనార్దన్ రెడ్డి, నారాయణ, కిషోర్, కుమార్, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు చిన్న ఈశ్వర్, సంపత్, రాణి యాదవ్ మరియు ఇతర నాయకులు హాజరయ్యారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కాలనీ వాసులు, భక్తుల సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది.

## హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



**సిద్దిపేట (మండపల్లి), ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి):**

ప్రజలందరూ రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో అస్పృశ్యత నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సిద్దిపేట పోలీసులు పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట జిల్లా పరిధిలోని మండపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ, గ్రామంలో కుల వివక్షకు తావు లేకుండా అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని, బాధితులకు న్యాయం చేకూరుతుందని పేర్కొన్నారు. పౌర హక్కుల పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జీపీఓ వి. కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి భవానీ, ఉప సర్పంచ్ బాలకిష్టయ్య, గ్రామ వార్డు సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రమాణ-2026

- అలరించిన సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు
- విద్యార్థులతో మిన్నంటిన కోలాహలం







**పటాన్చెరు, ఫిబ్రవరి 28 (వుదయం):**

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో, ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన వార్షిక సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు (ప్రమాణ 2026) శనివారం నిర్వహించిన ఈడీఎం నైట్ తో విజయవంతంగా ముగిశాయి. ఈ రెండు రోజుల వేడుకలు విద్యార్థులు, ఇతరుల నుంచి అద్భుతమైన స్పందన కనిపించింది. గీతం హైదరాబాదు ప్రాంగణాన్ని సాంకేతిక, సృజనాత్మక, సాంస్కృతిక వ్యక్తీకరణ యొక్క శక్తివంతమైన సంగమంగా మార్చింది.

ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసిద్ధ చలనచిత్ర దర్శకుడు బోయపాటి శ్రీను ప్రమాణ 2026ను లాంఛనంగా ప్రారంభించి, విద్యార్థులను ఉన్నతాశయాల వైపు ప్రేరేపించేలా స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. ప్రసిద్ధ భారతీయ సినిమా దర్శకుడు, స్క్రీన్ రైటర్ హరీష్ శంకర్ కూడా విద్యార్థులను తమ కలలను ఆసక్తి, ధైర్యంతో అనుసరించాలని ప్రేరేపిస్తూ ఉత్సాహభరిత, ప్రేరణాత్మక ప్రసంగం చేశారు.

గ్రాండ్ ఆటో ఎక్స్‌పోతో ఆరంభమైన ప్రమాణ 2026, విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేలా పలు కార్యక్రమాలకు నెలవుగా మారింది. సాంస్కృతిక సాయంత్రాలలో ది డెక్కన్ ప్రాజెక్ట్, హెడ్ లైనర్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ప్రఖ్యాత నేపథ్య గాయని గీతా మాధురి తన శ్రావ్యమైన గాత్రవిన్యాసంతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు. తరువాత హైఎనర్జీ డీజే యువతతో చిందులేయించింది.

ఇక ముగింపు వేడుక మరింత శోభాయమానంగా మారి విద్యార్థుల కేరింతలతో మార్మోగిపోయింది. కాశ్యప్ - ది మ్యూజికల్ సెన్సేషన్, డీజే స్వాట్రెక్స్ ల అద్భుతమైన ప్రదర్శనతో గ్రాండ్ ఫినాలే ఉత్సాహాన్ని రెట్టింపు చేసి, మరపురాని ఈడీఎం అనుభూతిని అందించింది. నృత్యం, సంగీతం, స్కిట్లు, సాంస్కృతిక యుద్ధాలతో ఉన్నత స్థాయి పోటీలు విద్యార్థులకు వారి ప్రతిభ, సృజనాత్మకతను ప్రదర్శించడానికి అసాధారణమైన వేదికను అందించింది.

హైదరాబాదు చుట్టుపక్కల కళాశాలల నుంచి విద్యార్థులను ప్రమాణ 2026 ఆకర్షించి, వారిలో ఆరోగ్యకరమైన పోటీ, సహకార స్ఫూర్తిని పెంపొందించింది. గీతం హైదరాబాద్ నాయకత్వం ఖచ్చితమైన ప్రణాళిక, తిరుగులేని మద్దతు ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేయడానికి దోహదపడింది.

ప్రమాణ 2026తో, గీతం మరోసారి ఆవిష్కరణ, ప్రతిభ, సమగ్రాభివృద్ధిని పెంపొందించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించడమే గాక, సృజనాత్మకత, శ్రేష్ఠతకు కేంద్రంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.

## సైన్స్ ఫెయిర్‌తో సృజనాత్మకత

**మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్**



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి):**

నిజాంపేట్ సర్కిల్ ఎస్ ఆర్ డి జి స్కూల్ లో సైన్స్ ఫెయిర్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ఆర్ డి జి స్కూల్ విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను వీక్షించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిసైల్ మెన్ ఆఫ్ గా పేరు పొందిన ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. ఉన్నత విద్యను అభ్యసించి భావి భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చదువుతోనే సమాజంలో మనిషికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ డిజి స్కూల్ డీన్ సతీశ్వర్, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు యాకూబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**రంగారెడ్డి, ఫిబ్రవరి 28 (వుదయం) :**

రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం మహిళా విభాగం చైర్ పర్సన్ శ్రీమతి రేవతి ఆధ్వర్యంలో ఈరోజు టిజిఒఒస్' భవన్ లో రంగారెడ్డి జిల్లా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉత్సవాల పోస్టర్ ను టిజిఒ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ శ్యామ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ రామారావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి, మహిళా విభాగం రాష్ట్ర కోశాధికారి శ్రీమతి శాంతి శ్రీ, శ్రీమతి శిరీష, శ్రీ నరహరి, శ్రీ షౌకత్ మొదలగు వారు పాల్గొన్నారు.

## 'అర్రైవ్ అలైవ్' రోడ్డు భద్రతపై అవగాహన

**ముఖ్య అతిథిగా హాజరైన ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్**



**సిద్దిపేట, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**

సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమాళ్ ఆదేశానుసారం, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా శనివారం సిద్దిపేట పట్టణంలోని మాడ్యులస్ హై స్కూల్ విద్యార్థులకు అర్రైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట ట్రాఫిక్ విభాగం ఏసీపీ సుమన్ కుమార్ గారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతుల ద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో సోదాహరణంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నతనం నుండే ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, తమ కుటుంబ సభ్యులను కూడా నిబంధనలు పాటించేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ విజయ భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో చదివితే విజయం సొంతం

**విద్యార్థులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి**

- అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతుల ప్రోత్సాహకం..
- పటాన్చెరులోనే కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థలు..
- ఉద్యోగాల కల్పన కోసం అన్ని వసతులతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల..
- 14 వేల మంది పదవ తరగతి విద్యార్థులకు సొంత నిధులచే పరీక్షా సామాగ్రి పంపిణీ..





**రామచంద్రాపురం, ఫిబ్రవరి 28 (వుదయం):**

ఆత్మవిశ్వాసంతో చదివితే విజయం మన సొంతం అవుతుందని.. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికబద్ధంగా చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని 10వ తరగతి విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో తన సొంత నిధులతో పదోతరగతి విద్యార్థుల కోసం తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ ప్రేరణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులతో మోటివేషనల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదవ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని.. ఇలాంటి సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు.. ప్రణాళిక బద్ధంగా చదివేందుకు ఈ తరగతులు ఎంతగానో ఉపకరిస్తున్నాయని తెలిపారు. చదువు అంటే కేవలం ర్యాంకులు ఒక్కటే కాదని.. ప్రతి విద్యార్థి చదువుతోపాటు నైతిక విలువలు, మానసిక సామర్థ్యం, శారీరక ధారుఢ్యం పెంపొందించుకోవాలని కోరారు. విద్యార్థులను ప్రోత్సహించడం కోసం ప్రతి సంవత్సరం మండల స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సొంత నిధులతో నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నామని తెలిపారు. విభిన్న సంస్కృతులకు నిలయమైన పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో.. పటాన్చెరులో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యా సంస్థలు నెలకొల్పడం జరిగిందని గుర్తు చేశారు.

ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో పారిశ్రామిక రంగానికి అవసరమైన ఉద్యోగులను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వంతో చర్చించి పాలిటెక్నిక్ కళాశాల సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆధునిక వసతులతో అత్యాధునిక ల్యాబ్ సైతం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారులు రాములు, సుధాకర్, మండల విద్యాధికారి పీపీ రాథోడ్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మధు, సీనియర్ నాయకులు రామచంద్రా రెడ్డి, నర్రా బిక్షపతి. ఐలేష్ యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్



**సిద్దిపేట, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మరియు సిద్దిపేట జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి గౌరవనీయులు జస్టిస్ పుల్ల కార్తీక్ గారు శనివారం సిద్దిపేట జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక హరిత మినర్వా హోటల్ వద్ద జిల్లా కలెక్టర్ కె. హైమావతి గారు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి, వారికి మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు. జిల్లా కోర్టును సందర్శించిన జస్టిస్ పుల్ల కార్తీక్ గారు, అక్కడ ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయశాఖ అధికారులు మరియు సిబ్బందితో కలిసి న్యాయపరమైన అంశాలు, కేసుల పరిష్కారం మరియు ఇతర విధి నిర్వహణ సంబంధిత విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు మరియు న్యాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కొడకంచి పాఠశాలలో స్వయం పాలన



**జిన్నారం, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**

జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈవోగా సుస్మిత ఎంఈఓ గా నీరజ ఉపాధ్యాయులుగా జీవన్ కావ్య మనోజ్ఞ మౌనిక వ్యవహరించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశం మొగులయ్య సునంద తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం

**రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**రంగారెడ్డి, ఫిబ్రవరి 28 (వుదయం) :**

ఆహార భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్ఠికాహారం అందించాలని ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్, హయత్ నగర్ మండలంలో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా చౌక ధర దుకాణాలను, అంగన్వాడి కేంద్రాన్ని, విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ హాస్టల్, స్కూల్, వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ ను కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, భారతి, జ్యోతిలతో కలిసి రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ జాతీయ ఆహార భద్రతా చట్టం 2013 అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, అంగన్వాడీలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రణాళిక బద్ధంగా మెనూ ను రూపొందించిందని, దానికి అనుగుణంగా మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఆహార భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులందరికీ చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. లబ్దిదారులకు చట్టబద్ధమైన హక్కులు అమలు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, బరువు తక్కువ ఉన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలకు కోడిగుడ్లు, పోషకాహారం కచ్చితంగా అందించాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల రిజిస్టర్లు, కేటాయింపు ఉత్తర్వులు, ఈపోస్ లావాదేవీలను పరిశీలించారు. లబ్దిదారులకు బియ్యం సకాలంలో అందుతున్నాయా, అక్రమాలు జరుగుతున్నాయా అనే అంశాలపై వివరాలు తీసుకున్నారు. ఐసిడిఎస్, పీఎం పోషణ పథకాల అమలు, పోషకాహార సరఫరా నాణ్యత, ప్రసూతి ప్రయోజన పథకం అమలు, ఎన్ఎఫ్ఎస్ఏ కింద అర్హ కుటుంబాల గుర్తింపు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పనితీరు, సామాజిక తనిఖీలు, విజిలెన్స్ కమిటీల పనితీరు, గోదాముల పరిస్థితి, నాణ్యత సంరక్షణ చర్యలపై చర్చించారు. నాణ్యమైన ఆహార ధాన్యాలు పారదర్శకంగా, సకాలంలో లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల, విద్యార్థుల సమస్యలను తెలిపేందుకు పాఠశాల, చౌక ధర దుకాణాల ఆవరణలో అధికారుల ఫోన్ నెంబర్లతో కూడిన ఫిర్యాదు పట్టికను అమర్చాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీలలో పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని అందించాలని చైర్మన్ సూచించారు. ఎప్పటికప్పుడు రేషన్ నిల్వలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అదేవిధంగా సరుకులపై గడువు తేదీని పరిశీలించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కమిషన్ చైర్మన్ పర్యటనలో ఆర్డీఓలు అనంత్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, డిఇఓ సుసిందర్ రావు, డీఎంహెచ్ఓ లలితా దేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత, జిల్లా మేనేజర్ హరీష్, సంక్షేమ శాఖ అధికారులు రామరావు, రామేశ్వరి దేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ కలెక్టర్‌గా దీపక్ తివారి





**వికారాబాద్: ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి)**

వికారాబాద్ జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా దీపక్ తివారి,ఐఏఎస్ శనివారం సాయంత్రం 6.00 గంటలకు ఐడీఓసి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో తొలి సంతకం చేసి అధికారికంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాజేశ్వరి, ఎసి ఎల్ బి సుధీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి,నూతన కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది హాజరై నూతన కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి , ఐఏఎస్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా పని చేసే అవకాశం లభించడం తనకు గౌరవంగా మరియు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకత, విద్యా, వైద్యం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతమైన సేవలందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పడం వంటి అంశాల్లో సమగ్రంగా ముందుకు సాగాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. శాఖల వారీగా, మండలం వారీగా రివ్యూ చేస్తానని, మీరు చేపట్టే పనులు అభివృద్ధి ఫోటోలు మరియు పూర్తి వివరాల తో నోట్ సమర్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, కాడ అభివృద్ధి అధికారి వెంకట్ రెడ్డి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


**Classified Ads English / Telugu**

వుదయం తెలుగు దిన పత్రిక ద్వారా

@ Rs. 300/-

Pay for 3 Get Free 2 Classifieds

- బహిరంగ ప్రకటనలు
- లీగల్ నోటీసులు
- ఉద్యోగ
- వ్యాపార

5 — 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించడండి 9553256199 7013538549

Change of Name | Lost of Documents | Legal Notices
Wanted Employees | Real Estate | Public Notices
Advertise Classifieds Rs. 300/-

వుదయం | Powered by ProjectWe4 Technologies

## పుష్కరాల కొరకు నిధుల కేటాయింపునకు కృషి




**వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం**

**జగిత్యాల, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**

2027 గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయో వృద్ధుల దివ్యాంగుల ట్రాన్స్‌జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు 2027గోదావరి పుష్కరాలపై జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయంలో పుష్కరాల ఏర్పాట్ల పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ ) బి.రాజాగౌడ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు ఈవై (ఈ వై) కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు. 2015 గోదావరి పుష్కరాలకు జగిత్యాల జిల్లాలోని వివిధ పుష్కర ఘాట్ల వద్ద 1.50 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేశారని ఈసారి 2027 గోదావరి పుష్కరాలకు 4 కోట్ల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేశారు. ఇందుకు సంబంధించి చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు సంక్షేమ శాఖ మంత్రికి వివరించారు. అధికారులు తయారు చేసిన పనుల్లో కొన్ని మార్పులు చేర్పులు చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..గోదావరి పుష్కరాలకు బాసరా నుంచి భద్రాచలం వరకు నిధులు కేటాయిస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారన్నారు. ప్రస్తుతం అధికారులు జగిత్యాల జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనులకు రూ.940 కోట్లతో అంచనాలు తయారు చేశారని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని పారిశుద్ధ్య పనులతో పాటు పార్కింగ్ సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ప్రభుత్వం తరపున అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. పుష్కరాల సందర్భంగా విఐపి భక్తుల లాగే సామాన్య భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. గోదావరి నది తీరం వెంట ఉన్న ఆలయాలను ఆగమ శాస్త్రం ప్రకారం అభివృద్ధి చేయాలని సూచించారు. గత పుష్కరాల కంటే భిన్నంగా అభివృద్ధి పనులు చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గోదావరి పుష్కరాలకు నిధుల కేటాయింపు కొరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుస్తానని తెలిపారు. మరోసారి 10 రోజుల్లో పుష్కరాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. కోరుట్ల నియోజకవర్గం నుండే జిల్లాలో గోదావరి నది ప్రవేశిస్తుందని అలాగే పుష్కర స్నానాలకు జిల్లా తో పక్క జిల్లా భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఘాట్ల నిర్మాణాలు ఆలయాల వద్ద మౌలిక వసతులు భద్రత ఏర్పాట్లు చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని వచ్చే 2027 గోదావరి పుష్కరాలకు సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం రోడ్డు విస్తరణ లైటింగ్ ఇతర ఏర్పాట్లు ఆలయాల అభివృద్ధి కి ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర సంక్షేమ శాఖ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచనలు పాటిస్తూ కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రవహిస్తున్న గోదావరి నది తీరం వెంట ఉన్న ఘాట్లను ఆలయాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అందుకు తగిన బందోబస్త్ భద్రత పార్కింగ్ స్థలాల పై పూర్తి స్థాయిలో పోలీస్ సిబ్బందిని నియమించి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమీక్షలో పంచాయితీ రాజ్ శాఖ ఆర్ అండ్ బి శాఖ విద్యుత్ శాఖ ఇరిగేషన్ మిషన్ భగీరథ సంబంధిత జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్ ఆలయాల ఈవో లు తహసీల్దార్ లు ఎంపిడిఒలు పోలీసు శాఖ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**మహబూబాబాద్, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**

జిల్లా వ్యాప్తంగా బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని కలెక్టర్ శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ, బయ్యారం మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న తీరును స్వయంగా, సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, తాగునీరు అందించాలని సూచించారు, సీసీ కెమెరాల ద్వారా నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో (18) పరీక్ష కేంద్రాల ద్వారా మొదటి సంవత్సరం 4158, రెండవ సంవత్సరం 4129, మొత్తం 8287 విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఈ రోజు (3822) మంది పరీక్షలకు హాజరు కాగా, (65) మంది గైర్హాజరయ్యారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్.మదర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.



## వంద శాతం ఫలితాలతో సత్తా చాటాలి

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ చాటి వంద శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గద్వాల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలను కలెక్టర్ తిలకించారు. మిల్లెట్స్‌తో పాటు ఇతర పౌష్టికాహారంతో కూడిన ఫుడ్ ఫెస్టివల్ ను తిలకించి విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని పేర్కొన్నారు. పరీక్షల భయం లేకుండా మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడానికి విద్యార్థులు ప్రశాంతంగా చదువుకోవాలన్నారు. వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏకాగ్రతతో చదివితే మంచి మార్కులు పొందేందుకు అవకాశం ఉందన్నారు. పరీక్షల సమయంలో తగినంత నిద్రపోవడమే కాక పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. గత పరీక్షల్లోని ప్రశ్నాపత్రాలను పరిశీలించి పునశ్చరణ చేసుకుంటే పరీక్షలపై మంచి అవగాహన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు జహురుద్దీన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఉపాధిని పరిశీలించిన కేంద్ర బృందం

**పర్యటన వివరాలను కలెక్టర్‌కు వివరించిన కేంద్ర బృందం**

**సూర్యాపేట, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**

జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలన నిమిత్తం కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ నుంచి వచ్చిన కేంద్ర బృందం సభ్యులు ఈనెల 26 నుంచి పర్యటించింది. తుంగతుర్తి మండలం తుంగతుర్తి గొట్టిపర్తి గ్రామపంచాయతీల ఉపాధి హామీ పనులను, రికార్డులను పరిశీలించారు. ఈనెల 27న నూతనకల్ మండలం దర్శించర్ల, సోమ్లా తండా గ్రామ పంచాయతీలను సందర్శించి ఉపాధి హామీ పనులను రికార్డులను పరిశీలించారు.ఈ నెల 28న శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సందర్శన వివరాలను కేంద్ర కమిటీ సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కేంద్ర బృందం సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దిల్ కుష్ మీనా, సంజయ్ పాండే, జాగృతి రాయ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజారక్షణలో పోలీసుల కృషి వెలకట్టలేనిది

**ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర**

**మూడు దశాబ్దాల పోలీసు సేవలకు ఘన వీడ్కోలు**

**శాలువా, పూలమాలలతోఘనంగా సత్కారం**

**కామారెడ్డి, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**

పోలీసు వ్యవస్థలో దశాబ్దాల పాటు నిస్వార్థ సేవలు అందించి పదవి విరమణ పొందుతున్న అధికారుల సేవలు వెలకట్టలేనివని జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర కొనియాడారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై డి.శ్రీరామ్, కలెక్టర్ ఆఫీస్ ఎస్సై డి.ఉదయ్ శేఖర్ ల పదవీ విరమణ కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పదవీ విరమణ పొందుతున్న అధికారులను, వారి సతీమణులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. కుటుంబాలకు దూరంగా ఉంటూ, ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమించడం గర్వకారణమని అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో వీరి పాత్రను అభినందించారు. కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై డి. శ్రీరామ్, ఎస్సై డి. ఉదయ్ శేఖర్ 1989లో పోలీసు కానిస్టేబుల్స్‌గా తమ వృత్తి జీవితాన్ని ప్రారంభించి, సుమారు 37 ఏళ్ల పాటు పోలీసు శాఖలో వివిధ హోదాల్లో అత్యుత్తమ సేవలు అందించారు. వీరిద్దరి సుదీర్ఘ ప్రస్థానం నిబద్ధతతో కూడినదని, దశాబ్దాల పాటు ప్రజల రక్షణ కోసం వారు చేసిన కృషి వెలకట్టలేనిదని ఆయన కొనియాడారు. పోలీసు విధుల్లో వారు గడించిన అపారమైన అనుభవం, వృత్తి పట్ల చూపిన అంకితభావం నేటి యువ పోలీసు అధికారులకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఎస్పీ పేర్కొన్నారు. క్లిష్ట సమయాల్లోనూ ధైర్యంగా బాధ్యతలు నిర్వహించి, వ్యవస్థలో తమదైన ముద్ర వేసిన ఇలాంటి అధికారుల సేవలను శాఖ ఎల్లప్పుడూ స్మరించుకుంటుందని ఆయన అభినందించారు. పదవీ విరమణ అనంతరం వీరు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి పూర్తి ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో గడపాలని ఎస్పీ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్బీ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, కృష్ణ, పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల కరతాళ ధ్వనుల మధ్య అధికారులకు సాదరంగా వీడ్కోలు పలికారు.

### జిల్లాలో 30 పోలీసు యాక్ట్ అమలు..

కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (మార్చి 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర శనివారం తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని చెప్పారు. అలాగే ప్రజాధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించండి

- కలెక్టర్ బి.చంద్రశేఖర్
- వైద్య కళాశాలలో నూతన జిమ్ ప్రారంభం

**నల్లగొండ, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**

కాబోయే వైద్యులు పట్టణ ప్రాంతం తో పాటు, గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన నల్లగొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న వైద కళాశాల వార్షికోత్సవ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణ ప్రాంతంలో ప్రజలకు 75 శాతం నాణ్యమైన వైద్య సంరక్షణ సేవలు అందుబాటులో ఉన్నాయని, అయితే ఈ శాతం గ్రామీణ ప్రాంతంలో కేవలం 35% మాత్రమే ఉన్నాయన్నారు. ప్రభుత్వపరంగా ఆరోగ్య సదుపాయాలతో పాటు, ప్రాథమిక వైద్యరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ, ఇంకా 65% మంది గ్రామీణ ప్రాంతంలో ప్రజలు సరైన వైద్యశాలు పొందలేకపోతున్నారని, అందువల్ల వైద్యులందరూ గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ అంతంలేని





చదువని, భవిష్యత్తులో పీజీ, స్పెషలైజేషన్‌కి ఇది ఉపయోగపడుతుందని, అంతేకాక ఎంచుకున్న సబ్జెక్టులో నిష్ణాతులు కావాల్సిన అవసరం ఉందని, అందుకు వైద్య విద్యార్థులు భవిష్యత్తులో మంచి సబ్జెక్టులు ఎంచుకొని విజయం సాధించాలని ఆశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన జిమ్‌ను ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఫిబ్రవరి 28 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, విద్యా బోధన తీరు, పరిసరాల పరిశుభ్రత, పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా ప్రభుత్వం మెనూ ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు అందించే భోజనం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతపై





విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షల సమీపిస్తున్నందున విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని, సులభంగా జీర్ణమయ్యే ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులు తయారుచేసిన మట్టి ఆకృతులను పరిశీలించారు. అనంతరం మండలంలోని దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎంపికైన లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఇంటి నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## రాయితీపై డ్రోన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ**

**మంచిర్యాల, ఫిబ్రవరి 28, (వుదయం ప్రతినిధి) :**



రాయితీపై డ్రోన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ ఆర్.కె.వి.వై. – ఎస్.ఎం.ఎ.ఎం. 2025-26 సంవత్సరానికి గాను జిల్లాకు 10 వ్యవసాయ డ్రోన్లను కేటాయించామని, ఇందులో 3 డ్రోన్లు మంచిర్యాల డివిజన్, 3 డ్రోన్లు చెన్నూర్ డివిజన్, 2 డ్రోన్లు బెల్లంపల్లి డివిజన్, 2 భీమిని డివిజన్‌లకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కేటాయించామని తెలిపారు. ఈ డ్రోన్లను 40 శాతం / రూ.4 లక్షల రాయితీపై అందించామని, జిల్లాలోని ఎఫ్.పి.ఓ.లు/ స్వయం సహాయక సంఘాలు/ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రూప్ కేటగిరీ కింద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఉద్యానవన, ఆయిల్ పామ్ యంత్ర పరికరాలకు వ్యక్తిగతంగా రైతులు దరఖాస్తు చేసుకునే విధంగా సంబంధిత ఎ.డి.ఎ.లు, వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రూప్ కేటగిరి కిద డ్రోన్ల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ తప్పనిసరి అని తెలిపారు.

## గంజాయి మత్తు నుంచి యువతను కాపాడుకుందాం

**గంజాయి రహిత నగరంగా మారుద్దాం**

**అక్రమ ఇసుక రవాణాకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించండి**

**పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం**




**వరంగల్ క్రైం, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**

దేశ భవిష్యత్తుయిన యువత గంజాయి మత్తు బానిసలు కాకుండా గంజాయి విక్రయించే మూలాలపై దృష్టి పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని శనివారం కాకతీయ మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముందుగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులు, వారెంట్లు, అధికారులు, సిబ్బంది పనితీరుపై వరంగల్



పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నేరాల నియంత్రణకై తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేస్తూ కమిషనరేట్ పరిధిలో పేకాటరాయుళ్ళపై కఠినంగా వ్యవహరించాలని, ప్రధానంగా శివారు ప్రాంతాల్లో స్థానిక పోలీసులు నిరంతరం నిఘా పెట్టాలని, చోరీలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని, అధికంగా చోరీలు జరిగే ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అదే విధంగా యం.జి.యం, రైల్వే స్టేషన్ల ప్రాంతాల్లో సైతం సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు, కృషి చేయాలని, స్టేషన్ అధికారులు తమ పరిధిలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేయాలని, గంజాయి వినియోగదారున్ని పట్టుకోవడంతో మన బాధ్యత అయిపోతుందని అనుకొంకుండా గంజాయిని విక్రయించే వారి గుర్తించి అరెస్టు చేయాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణాపై స్టేషన్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎవరైన ఆలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అధికారులు ద ష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత, శుభంనాగ్‌తో పాటు అదనపు డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, అర్.ఐలు ఎస్.ఐలు పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వం మీది.. అండగా ఉంటాం..

మదీనా బస్సు ప్రమాద బాధిత కుటుంబ సభ్యులకు సీఎం భరోసా

బాధిత కుటుంబాలకు పరిహారం చెక్కుల అందజేత

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**



ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మదీనా బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మదీనాలో ప్రమాద ఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకు పంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు తక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనా పంపించామన్నారు. అక్కడి భారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నతుల్ బఖీలో చేయించామన్నారు. సహజంగా దేశం బయట జరిగే ప్రమాదాల్లో మృతిచెందిన వారికి ప్రభుత్వాలు పరిహారం చెల్లించవని.. కానీ తాము మాత్రం మానవతా దృక్పథంతో సహాయం చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇటీవల నాంపల్లి అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు పరిహారం చెల్లించామని సీఎం తెలిపారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితో కలవాలని... మీకు అండగా ఉంటామనే భరోసా కల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. అనంతరం ప్రమాదంలో మృతిచెందిన 44 కుటుంబాల వారికి రూ.5 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడిన వారి కుటుంబానికి రూ.3 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్నిసీఎం గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009 సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకు పంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మత పెద్దలకే అప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్ కమిటీ ఛైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ ఫహీం ఖురేషి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్షల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్

పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు ఆదేశం

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**సిద్దిపేట, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**

మిరుదొడ్డి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను శనివారం జిల్లా కలెక్టర్ కె.హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంటర్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేలా ఏర్పాట్లు ఉండాలని, ఎక్కడా మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని, పూర్తి తనిఖీల తర్వాతే విద్యార్థులను లోపలికి పంపాలని స్పష్టం చేశారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. విజిటర్ రిజిస్టర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్, మిగతా పరీక్షలను కూడా విజయవంతంగానిర్వహించాలని సూచించారు.



## జిల్లా అదనపు కలెక్టర్‌గా శ్రీనివాస్ రావు బాధ్యతల స్వీకరణ

**మంచిర్యాల, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**

మంచిర్యాల రాజస్వ మండల అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు శనివారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పని చేసిన పి.చంద్రయ్య పదోన్నతి పై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా విధులు నిర్వహిస్తున్నారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 28 ( వుదయం ప్రతినిధి):**



కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొన సాగించ డానికి ఫిబ్రవరి 28 వ తేదీ నుండి మార్చి 31 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అ మ ల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ నితిక పంత్ శనివారం రోజు ఒక ప్రకటన లో తెలిపారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి/ఎఎస్పీ లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు. ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు. చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జనం గుండెల్లో బిజెపి

కేంద్రమంత్రి బండి సంజయ్ గురించి మాట్లాడే అర్హత, స్థాయి చల్లా హరి శంకర్‌కు లేదు

బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్

**కరీంనగర్, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురించి మాట్లాడే నైతిక అర్హత, స్థాయి బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షులు చల్లా హరి శంకర్ కు లేదని, ఆయన స్థాయిని మించి విమర్శలు చేసి అవాకులు చేవాకులు పేలితే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని, నోరు అదుపులో పెట్టుకోవాలని బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ హెచ్చరించారు. శనివారం కరీంనగర్లోని మైత్రి హోటల్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సోమిడి వేణు ప్రసాద్ మాట్లాడారు.మహాశక్తి అమ్మవార్ల ఆశీస్సులు దయ పుష్కలంగా ఉండి, ధర్మబద్ధంగా బండి సంజయ్ ఉండబట్టే రెండుసార్లు కరీంనగర్ ప్రజలు ఆయనను ఆశీర్వదించి ఎంపీగా గెలిపించారని తెలిపారు. జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ లు కలిసి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన బండి సంజయ్ అన్నీ తానై బిజెపి కార్పొరేటర్ల విజయంలో ప్రధాన భూమిక పోషించారన్నారు. ముఖ్యంగా మహిళలు రాజకీయంగా ఎదగడానికి బండి సంజయ్ మంచి అవకాశం ఇచ్చారని, వాళ్లందర్నీ కార్పొరేటర్ లుగా గెలిపించడానికి సంజయ్ ఎంతో శ్రమించారని, నేడు 19 మంది మహిళా కార్పొరేటర్లను చేసిన ఘనత బండి సంజయ్ దేన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ పనితనం గురించి, ఆయన చేస్తున్న అభివృద్ధి గురించి కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ నాయకులకు అర్థం కావడం లేదన్నారు. మెదడు ఉన్నోళ్లకు చెప్తే అర్థమవుతుంది కానీ మెదడు లేని వాళ్లకు ఎంత చెప్పినా అర్థం కాదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. కరీంనగర్ పార్లమెంటులో బండి సంజయ్ చేసిన అభివృద్ధి పనులపై ఓ పుస్తకమే రిలీజ్ చేశారని, ఆ పుస్తకం చదివితే బండి సంజయ్ ఏం చేశారూ. కేంద్రం కరీంనగర్ కోసం ఏం చేసినదనేటోళ్లకు కొద్దిగా నైనా జ్ఞానం వస్తుందన్నారు.ముందుగా బండి సంజయ్ కుమార్ గురించి అనవసర వ్యాఖ్యలు చేస్తున్న టిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆ బుక్కును పూర్తిగా చదివి బండి సంజయ్ ఇన్నేళ్లలో ఏమేమి పనులు చేయించారో అనే విషయాన్ని తెలుసుకోవాలని, అవసరమైతే ఆయనకు బుక్కు పంపిస్తామన్నారు. అసలు చల్ల హరి శంకర్ ను జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రెండు చోట్ల ఘోరంగా ఓడగొట్టిన ఇంకా బుద్ధి రాలేదన్నారు. బిఆర్ఎస్ నాయకులను ప్రజలు ఛీ కొడుతున్న బుద్ధి రావడం లేదనీ, ఇంకా గాలి మాటలు మాట్లాడుతూ ప్రజల్లో మరింత చులకన అవుతున్నారన్నారు.కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం సంజయ్ చేస్తున్న కృషిని ప్రధాని మోదీ గుర్తించారనీ, క్యాబినెట్లో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కి అవకాశం ఇచ్చారని, దేశ నాయకులకు బండి సంజయ్ గురించి అర్థమైంది కానీ, కరీంనగర్లో ఉన్న నాయకులకు అర్థం కాకపోవడం దౌర్భాగ్యమన్నారు. కేంద్రం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులతో కరీంనగర్ అభివృద్ధి చెందిందా... అప్పటి బిఆర్ఎస్ కరీంనగర్ అభివృద్ధి కోసం నిధులు ఇచ్చిందా అనే విషయాన్ని టిఆర్ఎస్ నేతలకు దమ్ముంటే స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.స్మార్ట్ సిటీ కింద పనుల కోసం కేంద్రం తన వాటా డబ్బులు ఇస్తే... అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ప్రభుత్వం తన వాటా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు . కరీంనగర్ మున్సిపల్ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన నిధులు ఏమైనా కేటాయించిందా అనే విషయంపై టిఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అబద్ధాలు చెబితే గెలవలేదని, ప్రజల మనసులో ఉంటే బీజేపీ పై , కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్, బండి సంజయ్ పై ఉన్న నమ్మకంతోనే బల్దియాలో విజయం సాధించామన్నారు.. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి విఆర్ఎస్ ఇచ్చారన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ చీఫ్ , మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏకైక కూతురు కల్వకుంట్ల కవిత నే బిఆర్ఎస్ పార్టీ నమ్మకద్రోహమైన పార్టీగా , అవినీతి పార్టీ అని గగ్గోలు పెడుతుంటే బిఆర్ఎస్ నేతలు ముందు వాటికి సమాధానం చెప్పకుండా, బిజెపిపై వ్యాఖ్యలు చేయడానికి సిగ్గు ఉండాలన్నారు.

కరీంనగర్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంకల్పంతో ఉన్నారని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారాలతో కరీంనగర్ నగరపాలక సంస్థకు మరింత అభివృద్ధి చేసే దిశలో ఉన్న కేంద్ర మంత్రి సంజయ్ పై ఇకపై బి ఆర్ ఎస్ నేతలు అనవసర వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆయన ఘాటుగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్నం ప్రకాష్, తాటి ప్రభావతి, గాజె శివరామ్, మేకల వెంకటేశ్, భూపతి రవీందర్, బండ రమణ రెడ్డి, దేవసాని సరస్వతి, కర్రి అనిల్, కోలిపాక శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, 28 ఫిబ్రవరి (వుదయం ప్రతినిధి)**

అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆమనగల్ మున్సిపల్ పట్టణంలో 12, 13 వార్డులలో తమ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆమనగల్ మున్సిపాలిటీ సుందరాంగంగా తీర్చిదిద్దుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ ,వైస్ చైర్మన్ తల్లోజు గీత ,వార్డు మెంబర్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కర్తాల్ మండల ముఖ్య నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## కృతజ్ఞత సభకు మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం

*మార్చి 1న కరీంనగర్ లో జరిగే సభకు భారీగా తరలి రావాలని ఉద్యమకారులకు పిలుపు*

**పెద్దపల్లి, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం మార్చి 1న కరీంనగర్ ఫిలిం భవన్‌లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సభకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించాలని కోరమని ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి అసెంబ్లీ సమావేశాలలో చర్చిస్తామని హామీ ఇచ్చారని తెలిపినట్టు చెప్పారు. కార్యక్రమంలో నూనె రాజేశం ,కందుల సదాశివ , చంద్రకళ , బత్తుల శంకర్, సుధాకర్, సురేష్, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్

నల్లపాటి వెంకటేశ్వర రావు




**హైదరాబాద్, 28 ఫిబ్రవరి (వుదయం ప్రతినిధి) :**

శ్రీ నిధి గ్లోబల్ స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వర రావు, శ్రీమతి నల్లపాటి రాజేశ్వరి స్కూల్ ప్రెసిడెంట్, స్కూల్ ప్రిన్సిపాల్ కోమల దేవి ఈ సైన్సు ఫెయిర్‌ను శనివారం ప్రారంభించారు. విద్యార్థులు సృజనాత్మకత, వినూత్న ఆలోచనలతో ప్రాజెక్టులు తయారుచేసి ప్రతిభ చాటారు. సమాజానికి ఉపయోగపడే అంశాలను రూపొందించి భళా అనిపించారు. చింతల్ పద్మ నగర్ ఫేస్ 2 లోని శ్రీ నిధి గ్లోబల్ స్కూల్ నిర్వహించిన సైన్సు స్పార్క్స్ పేరుతో శనివారం నిర్వహించిన 'సైన్సు ఫెయిర్' ఇందుకు వేదికైంది. విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థుల మేధోమథనం, కొత్త ఆవిష్కరణలు, విజ్ఞాన శాస్త్ర అద్భుతాలతో 'సైన్స్ స్పార్క్స్' వేడుకలు కనుల విందుగా జరిగింది. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారిని భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పద్మ నగర్ లో శ్రీ నిధి గ్లోబల్ స్కూల్ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తో పాటు పేరెంట్స్, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.



# శారద పీఠం భూములు కొనసాగింపు

- జలమండలికి కేటాయింపులు రద్దు
- నిర్మాణాల స్థితిపై తాజా సమాచారం తెలియజేయనందుకు అధికారులపై సీఎం ఆగ్రహం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**

కోకాపేటలో శారదా పీఠానికి కేటాయించిన భూమిని పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పీఠం భూములు జల మండలికి కేటాయించిన నేపథ్యంలో అక్కడ సాగుతున్న నిర్మాణ పనుల విషయాలను పీఠం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం సమావేశమయ్యారు. కోకాపేట భూముల్లో పీఠం ఆధ్వర్యంలో వివిధ నిర్మాణాల తాజా స్థితిని ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. పీఠం భూములను జలమండలికి కేటాయించే సమయంలో నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడంపై ముఖ్యమంత్రి మండిపడ్డారు. జల మండలికి కేటాయింపులు రద్దు చేసి పీఠానికే ఆ భూములు కొనసాగించాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి నిర్మాణాలు, ఇతర పరిస్థితులను వివరించాలని ముఖ్యమంత్రి, పీఠం ప్రతినిధులకు సూచించారు.




## ప్రతి కేసులో వేగవంతమైన దర్యాప్తు జరగాలి

### ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 28(వుదయం ప్రతినిధి) :**

ప్రతి కేసులో నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరగాలని, బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ స్పష్టం చేశారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో శనివారం నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ ఎస్టీ, మిస్సింగ్ కేసుల వివరాలను సమగ్రంగా సమీక్షించారు. అత్యాచార, పోక్సో కేసులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేసి నిందితులను కోర్టు ముందు నిలపాలని ఆదేశించారు.జిల్లాలో లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేసి అమలు చేయాలని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్న కేసులను తక్షణమే పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పురోగతి సాధించాలని, సీసీ కెమెరాల వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా విని, సమయానుకూలంగా స్పందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## సురక్షిత డ్రైవింగ్‌కు స్పష్టమైన చూపే కీలకం

- నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించొచ్చు
- ఎల్లారెడ్డి డిఎస్పి ఎస్.శ్రీనివాస్ రావు

**కామారెడ్డి, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**

ప్రతి వాహనదారుడు క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని అరైవ్-ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా నాగిరెడ్డిపేటలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని శనివారం ఎల్లారెడ్డి డిఎస్పి ఎస్.శ్రీనివాస్ రావు ప్రారంభించారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అరైవ్-ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా, కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎల్లారెడ్డి డియస్పి యస్. శ్రీనివాస్ రావు ప్రారంభించారు. రాజంపేట సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఎల్లారెడ్డి వారి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో డాక్టర్ రామ్మోహన్ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన డ్రైవర్లకు కంటి అద్దాలను ఎల్లారెడ్డి డియస్పి శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి సీఐ, నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా డియస్పి యస్. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. వయస్సు పెరిగే కొద్దీ కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్యాసింజర్ వాహనాలను నడిపే డ్రైవర్లు తమ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చే బాధ్యత డ్రైవర్లపై ఉందని పేర్కొన్నారు. కంటి చూపు సమస్యలతో వాహనం నడపడం ప్రమాదాలకు దారితీసే అవకాశముందని, అందువల్ల డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్, రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అధిక వేగం, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ వినియోగం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ శిబిరం నిర్వహణకు సహకరించిన రాజంపేట సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి నాగిరెడ్డిపేట ఎస్‌హెచ్‌ఓ భార్గవ్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డి, నాగిరెడ్డిపేట ఎస్‌హెచ్‌ఓ భార్గవ్ గౌడ్, పోలీసు సిబ్బంది, పలువురు డ్రైవర్లు, వైద్యులు పాల్గొన్నారు.



# దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయండి






అదనపు కలెక్టర్ శ్రీను

**నారాయణపేట టౌన్ ఫిబ్రవరి 28**

**(వుదయం ప్రతినిధి)**

గ్రామ స్థాయిలో మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేసి దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ యస్ శ్రీను అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జీపీవోలకు మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను మాట్లాడుతూ మీసేవ కేంద్రాల్లో స్వీకరించే దరఖాస్తులను వేగవంతంగా,పారదర్శకంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్‌ను అధికారులు సమర్థవంతంగా వినియోగించాలన్నారు. సమర్పించిన దరఖాస్తులు డిప్యూటీ తహసీల్దార్ల స్థాయిలో పరిశీలనకు వెళ్లి,అక్కడ దరఖాస్తుల వివరాలు,పత్రాలను వెరిఫికేషన్ చేసి తుది ఆమోదం లేదా తిరస్కరణ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ముఖ్యంగా ఆదాయ,నివాస, కుల ధృవపత్రాలు వంటి సేవల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం పొందేలా ఈ విధానం దోహదపడుతుందని తెలిపారు.పూర్తిగా డిజిటల్ విధానంలో పరిశీలన నిర్వహించడం వల్ల సేవలు త్వరితగతిన పూర్తవుతూ, పారదర్శకత పెరిగి ప్రజలకు సమయపాలనతో కూడిన మెరుగైన సేవలు అందుతాయని వివరించారు.ఈ శిక్షణలో భాగంగా యాప్ డౌన్‌లోడ్ విధానం,లాగిన్ ప్రక్రియ, ఫీల్డ్ వెరిఫికేషన్ నమోదు,ఫోటో అప్‌లోడ్,రిపోర్ట్ సమర్పణ తదితర అంశాలపై ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ కొంగళి విజయ్ కుమార్ పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. అధికారుల సందేహాలకు వివరణాత్మక సమాధానాలు అందించి,యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఈ మీ సేవ సూపరిండెంట్ దయాకర్ రెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,గ్రామ పరిపాలన అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల ,ఫిబ్రవరి 28**

**(వుదయం ప్రతినిధి)**



ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలకు హాజరైన విద్యార్థుల వివరాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి పనితీరు, సిట్టింగ్ ఏర్పాట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ల పర్యవేక్షణ తదితర అంశాలపై పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్లు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కలెక్టర్‌కు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు మరియు ఇతర సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ పుస్తకాలను, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకుండా ప్రతి ఒక్కరికి తనిఖీలు నిర్వహించాకే ఆయా పరీక్ష హాల్స్ లోకి పంపించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. వైద్య సిబ్బంది పరీక్షలు ముగిసే వరకు ఆయా పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స చేసేందుకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాలు,

పరీక్ష అనంతరం జవాబు పత్రాలు సహా అన్ని గోప్యమైన (కాన్ఫిడెన్షియల్) పత్రాలను నిబంధనల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటిస్తూ సురక్షితంగా రవాణా చేయాలని ఆదేశించారు. అనంతరం పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా తగిన మౌలిక సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని పరీక్షల సిబ్బంధికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, ఆయా పరీక్షా కేంద్రాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బండి వెంకట కృష్ణారెడ్డి

**వేంసూరు ,ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి)**





మండల పరిధిలోని కందుకూరు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా బండి వెంకటకృష్ణారెడ్డి శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు. సత్తుపల్లి ఏఎంసి వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పారెడ్డి కొప్పుల వెంకటేశ్వర రెడ్డి మోరంపూడి పుల్లయ్య మట్టా ప్రసాద్ దేవదాయ శాఖ ఖమ్మం జిల్లా ఇన్స్పెక్టర్ ఆర్ సమత తాసిల్దార్ మాణిక్ రావు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ప్రతాపురం నారాయణాచార్యులు సీనియర్ అసిస్టెంట్ మధు పాయ్ చౌదరి ఆఫీస్ సబార్డినేట్ కర్ణ అర్చకులు గోపాలచార్యులు దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# షైన్ పాఠశాలలో అలరించిన సైన్స్ ఎక్స్పో



**హనుమకొండ, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) :**

సివి రామన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు హనుమకొండలోని రామ్ నగర్ షైన్ ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు అనేక రకాల సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. భౌతిక, రసాయనిక, జీవ,వృక్ష శాస్త్రాలకు సంబంధించి అనేక రకాల ప్రాజెక్టులను విద్యార్థులు తయారుచేసిన అనేక రకాల ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా షైన్ విద్యా సంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో మొత్తం సైన్స్ తో ముడిపడి ఉంటాయని సైన్స్ లేకుండా ప్రపంచం ముందుకు సాగటం కష్టమని వివరించారు... అందుకు తగ్గట్టుగా నేటి విద్యార్థులు సైన్సును ఒక సబ్జెక్టుగా కాకుండా విద్యార్థులు జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ అనేది మంచికి వాడితే మెరుగైన ఫలితాలు ఇస్తుందని చెడుగా వాడితే అది మానవ మనుగడకే ప్రమాదం అని సూచించారు విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ గొప్పగా వాడుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశించారు ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ మూగల రామకుమార్, షైన్ ఉన్నత పాఠశాల రాంనగర్ ప్రిన్సిపాల్ ప్రగతి రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# మేమేమైనా టెర్రరిస్టులమా సార్

- ఖమ్మం వెలుగుమట్లలో ఈటెల ముందు భోరుమన్న భూదాన బాధితులు.. గుండెల్ని పిండేస్తున్న గూడు చెదిరిన పేదల ఆక్రందనలు!

**ఖమ్మం ,ఫిబ్రవరి 28**

**(వుదయం ప్రతినిధి)**



ఖమ్మం జిల్లా వెలుగుమట్ల.. ఒకప్పుడు పేదల ఆశలకు, కలలకు సాక్ష్యంగా నిలిచిన ఆ ప్రాంతం, ఇప్పుడు కన్నీటి సంద్రంగా మారింది. రెక్కలు ముక్కలు చేసుకుని, పైసా పైసా కూడబెట్టి కట్టుకున్న ఇళ్లు కళ్లెదుటే నేలమట్టం అవుతుంటే ఆ పేదలు గుండెలు పగిలేలా రోదించారు. తమకు జరిగిన అన్యాయాన్ని, అధికారుల అమానుషత్వాన్ని బీజేపీ జాతీయ నాయకులు, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ముందు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ చెప్పుకున్నారు. వెలుగుమట్ల భూదాన భూముల బాధితులను పరామర్శించడానికి వెళ్లిన ఈటెల రాజేందర్ కుదుపుకోతను, అక్కడ నెలకొన్న హృదయ విదారక దృశ్యాలను చూసి చలించిపోయారు.శత్రువుల మీద దాడి చేసినట్లు 4000 మంది పోలీసులతో వచ్చారు పొద్దు పొద్దున్నే నాలుగు వేల మంది పోలీసు బలగాలను, మున్సిపాలిటీ వాళ్ళను, రెవెన్యూ వాళ్ళను వేసుకుని వచ్చారు సార్. మేమేమైనా టెర్రరిస్టులమా? దేశద్రోహులమా? ఎందుకు సార్ మా మీద ఇంత దౌర్జన్యం? కనీసం రెండు గంటల సమయం అడిగినా ఇవ్వలేదు. ఇంట్లోని వస్తువులు, కనీసం గ్యాస్ బండలు, పిల్లల పుస్తకాలు కూడా తీసుకోనివ్వకుండా ఇళ్లను కూల్చేశారు.." అంటూ మహిళలు ఈటెల ముందు భోరుమన్నారు. గర్భవతులు, చిన్న పిల్లలు నాలుగు రోజులుగా చెట్ల కిందే నిద్రపోతున్నారని, చీకట్లోనే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రూ.28 లక్షలు అప్పు చేసి ఇల్లు కట్టుకున్నా.. అంతా మట్టిలో కలిసిపోయిందిఒక తండ్రి తన గోడును వెళ్లబోసుకున్న తీరు ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టిస్తుంది. "నాకు ఇద్దరు పిల్లలు సార్, ఒకరు డిగ్రీ, ఒకరు పీజీ చదువుతున్నారు. నాకున్న పది లక్షలు, భార్య నాలుగు లక్షల బంగారం అమ్మి, మరో 14 లక్షలు అప్పు తెచ్చి మొత్తం 28 లక్షలు పెట్టి ఇల్లు కట్టుకున్నాను సార్. ఇప్పుడు ఆ ఇల్లు మట్టి దిబ్బ అయింది. నేను ఆ అప్పులు ఎలా తీర్చాలి? నా పిల్లలను ఎలా చదివించుకోవాలి?" అంటూ ఆ తండ్రి పడుతున్న ఆవేదన వర్ణనాతీతం.హైకోర్టు స్టేటస్ కో (Status Quo) ఉన్నా కూల్చేశారు!బాధితులు చట్టపరంగా తమకున్న హక్కులను కూడా అధికారులు కాలరాశారని ఆరోపిస్తున్నారు. "గత 8 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాము. మాకు ఇంటి నంబర్లు ఇచ్చారు, పన్నులు కడుతున్నాము. అన్నింటికీ మించి హైకోర్టు నుండి 6 ఆర్డర్లు ఉన్నాయి, 'స్టేటస్ కో' (ఎలా ఉన్నది అలానే ఉంచాలి) అని స్పష్టమైన ఆదేశాలు ఉన్నా కలెక్టర్, అధికారులు ఖాతరు చేయలేదు.



హైకోర్టును గౌరవించని వాళ్లు ఇక మాకు ఎక్కడ న్యాయం చేస్తారు సార్?" అని ఒక విద్యావంతురాలైన బాధితురాలు ప్రశ్నించడం అధికారుల తీరుపై అనుమానాలను రేకెత్తిస్తోంది.రియల్ ఎస్టేట్ మాఫియా కోసమే మా ఇళ్ల కూల్చివేతఈ కూల్చివేతల వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని బాధితులు ఆరోపిస్తున్నారు. "ఇది భూదాన భూమి కాదు సార్, ఇదంతా ఒక రియల్ ఎస్టేట్ కుట్ర. స్థానిక నాయకులు (కొంతమంది పేర్లు ప్రస్తావిస్తూ) ఇక్కడ 100 కోట్ల రూపాయల విలువైన విల్లాలు కట్టుకోవడానికి, 62 ఎకరాల ఈ భూమిని కబ్జా చేయడానికి పేదలమైన మా పొట్ట కొట్టారు. పెద్దోళ్ల ఫామ్ హౌస్ లు అక్రమంగా ఉన్నా కూల్చరు, కానీ 50 రూపాయల గజం కొనుక్కుని గుడిసెలు వేసుకున్న మా ఇళ్లు మాత్రం కూల్చేస్తారా?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈటెల రాజేందర్ భరోసాబాధితులు రాత్రికి రాత్రే కప్పుకోవడానికి వేసుకున్న ప్లాస్టిక్ కవర్లు, కూలిపోయిన రేకుల షెడ్లను ఈటెల రాజేందర్ స్వయంగా పరిశీలించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు,

తదితరులు పాల్గొన్నారు.

# అధికార దుర్వినియోగానికి తలొగ్గే ప్రసక్తే లేదు

- సిద్ధాంతాలకు కట్టుబడిన పార్టీ సిపిఐ పార్టీ
- సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

**రామకృష్ణాపూర్/ఫిబ్రవరి 28**

**(వుదయం ప్రతినిధి)**




ప్రజా తీర్పును రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు అవహేళన చేస్తున్నారు,గౌరవించడం లేదని, తమ రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి అడ్డదిడ్డంగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని సిపిఐ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ..క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పీఠంపై కాంగ్రెస్ పార్టీ కుట్రలు, కుతంత్రాలు చేస్తుందని కాంగ్రెస్ కుట్ర రాజకీయాలను త్వరలోనే బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. సిపిఐ , బిఆర్ఎస్ పార్టీల మధ్య చిచ్చుపెట్టి అడ్డదారిలో మునిసిపాలిటీ చైర్పర్సన్ సీటు కైవసం చేసుకోవాలని మంత్రి వివేక్, కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారని దుయ్యబట్టారు. డబ్బు అహంకారంతో ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ అబద్దపు ప్రచారాలతో పబ్బం గడుపుకోవాలని చూడడం సిగ్గుచేటని విమర్శించారు. మున్సిపాలిటీ ఎన్నికలకు ముందే సిపిఐ, బిఆర్ఎస్ పార్టీ కలిసి పోటీ చేశాయని, ఇరు పార్టీలు కలిసి చైర్ పర్సన్ అభ్యర్థులుగా డాక్టర్ సంధ్యారాణి పేరును అధికారికంగా ప్రకటించామని ప్రజలు ఆశీర్వదిస్తే 14 సీట్లు గెలుచుకున్నామని తెలిపారు. సిపిఐ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. పదవుల కోసం సిద్ధాంతాలను అమ్ముకునే సంస్కృతి తమ వద్దలేదని అధికార దుర్వినియోగానికి తలొగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

zఅభివృద్ధి పనులను పక్కనపెట్టి కేవలం అధికార బలంతో కౌన్సిల్ ఎన్నికలను అడ్డుకోవాలని చూడడం ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్య అని ధ్వజమెత్తారు. క్యాతనపల్లి లో సిపిఐ, బిఆర్ఎస్ మధ్య ఎలాంటి విభేదాలు లేవని, అభ్యర్థుల ఎంపిక కూడా పరస్పర అవగాహనతోనే జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, మంత్రి వివేక్ చేస్తున్న కుట్రలను, విష ప్రచారాలను ప్రజలు నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం కూడా మున్సిపాలిటీ పీఠం కోసం పెట్టినవే అని అన్నారు. ఎన్నికను వాయిదా వేయడం కుట్ర కాకపోతే మునిసిపాలిటీ కార్యాలయంలోని సీసీటీవీ విజువల్స్ బాహ్య ప్రపంచానికి వెల్లడించి తమ నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిట్టపల్లి పౌలు , దుర్గ రాజ్, వనం సత్యనారాయణ, వెంకటస్వామి, సాంబయ్య, మొండి, గోపి, మణెమ్మ, నిర్మల, రవీందర్ ,రాజేష్, గురవయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కూలీకి పనిదినాలు కల్పించడమే లక్ష్యం

ఊర్కొండపేట సర్పంచ్ అబ్దుల్ రషీద్

**ఊర్కొండ , ఫిబ్రవరి 28**

**(వుదయం ప్రతినిధి)**



ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రతి కూలీకి పూర్తిస్థాయిలో ఉపాధి హామీ పనిదినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఊర్కొండపేట గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్ అధికారులను కోరారు.శనివారం ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో సందర్శించి,పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని పేద కూలీలకు ఉపాధి హామీ పథకం ఒక ఆసరా అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పని కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ప్రస్తుతం ఎండలు ముదురుతున్న నేపథ్యంలో,పని ప్రదేశంలో కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా తాగునీటి సౌకర్యం, ప్రథమ చికిత్స కిట్లు మరియు నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి కూలీలు సహకరించాలని కోరారు.మస్టర్ల నమోదులో మరియు వేతనాల చెల్లింపులో ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శి ఇబ్రాహీం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమర చింతల శ్రీనివాసులు,ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## రామన్ ప్రభావానికి నివాళిగా

# సైన్స్ వేడుకలు

లోటస్ ఐఐటీ–నీట్ పాఠశాలలో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రయోగాలు

**కోదాడ, ఫిబ్రవరి 28(వుదయం)**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక లోటస్ ఐఐటీ–నీట్ ఫౌండేషన్ పాఠశాలలో శుక్రవారం వైభవంగా కార్యక్రమం నిర్వహించారు. భారత భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి.వి. రామన్ ఆవిష్కరించిన 'రామన్ ప్రభావం'కు గుర్తుగా ఈ వేడుకలు జరిపారు.విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులుగా కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నంబాబు, డా. గంట నాగమణి (ఎం.డి.) హాజరై ప్రదర్శనలను వీక్షించి విద్యార్థులను అభినందించారు.చిన్న వయస్సు నుంచే శాస్త్రీయ ఆలోచనలు, పరిశోధనల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని వారు సూచించారు. భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జి.నందకిషోర్ సింధు, ప్రిన్సిపల్ డి. సైదులు యాదవ్, డైరెక్టర్లు టి. అంజయ్య, కె. చంద్రశేఖర్, కరస్పాండెంట్ బి. రామారావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు కంటిచూపే రక్షణ కవచం

: జిల్లా ఎస్పీ డా. శబరీష్ పిలుపు



**మహబూబాబాద్,**

**ఫిబ్రవరి 28(వుదయం ప్రతినిధి)**

వాహనాలను నడిపే ప్రతి డ్రైవర్‌కు స్పష్టమైన కంటిచూపు అత్యంత అవసరమని, కంటిచూపు లోపాలు రోడ్డు ప్రమాదాలకు ఒక ప్రధాన కారణమని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్, తెలిపారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్‌లో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీస్ శాఖ చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా అగర్వాల్ హాస్పిటల్ సౌజన్యంతో లారీ, ఆటో, డీసీఎం, గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ శబరీష్ కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, డ్రైవర్లు తమ కంటి చూపును తరచుగా పరీక్షించుకోవడం ద్వారా కంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగం, నిర్లక్ష్యపు మరియు ర్యాష్ డ్రైవింగ్‌ను పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. అలాగే వాహనాలలో అధిక లోడ్‌తో ప్రయాణించడం ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు.ప్రత్యేకంగా లారీ డ్రైవర్లు మరియు ఎక్కువ దూరం వాహనాలు నడిపే డ్రైవర్లు నిద్రమత్తు వచ్చినప్పుడు వెంటనే వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో ఆపి కొంతసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత మాత్రమే ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించారు. అలసటతో లేదా నిద్రమత్తులో వాహనం నడపడం తీవ్రమైన ప్రమాదాలకు కారణమవుతుందని హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.అనంతరం జిల్లా ఎస్పీ జర్నలిస్టులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ అడ్మిన్ గంద్రతి మోహన్,కేసముద్రం సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు క్రాంతి కిరణ్, రమేష్ బాబు, కరుణాకర్, నరేష్ మరియు పోలీస్ సిబ్బంది, డా. అగర్వాల్స్ వైద్య సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథం

# పెంపొందించుకోండి



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బాలుర పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ప్రారంభం

**కోదాడ, ఫిబ్రవరి 28(వుదయం)**

విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని పరిశోధన రంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట రత్నం బాబు సూచించారు. శనివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌ను ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుంటేనే భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగగలరన్నారు. పరిశోధనలపై ఆసక్తి పెంచుకుని శాస్త్రవేత్తల ఆశయాలను సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు సైన్స్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.సైన్స్ ఫెయిర్‌ను విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ చైర్‌పర్సన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుర్వావమ్మ సైదీ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఏఎస్ఐ బిక్షపతి




జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు...

**జగిత్యాల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి)**

పోలీస్ శాఖలో గత 36 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఏఎస్ఐ బిక్షపతి కి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువాలతో సన్మానించారు సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖ లో విధులు నిర్వహించి సేవలు మరువమన్నారు పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చునన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ ఆర్ఐ లు కిరణ్ కుమార్ ఎస్ఐ సతీష్ సిబ్బంది పాల్గొన్నారు

# మల్లన్న పల్లకి సేవ ఊరేగింపు

**కోరుట్ల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి)**



కోరుట్ల పట్టణంలో గల శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం జాతర సందర్భంగా శనివారం మల్లన్న స్వామి పల్లకి సేవ ఊరేగింపుగా తీసుకెళ్లారు ఇట్టి పల్లకి సేవ ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నేత్రపర్వంగా స్వామివారి
# కల్యాణ మహోత్సవం

- కళ్యాణోత్సవాన్ని ఆద్యంతం తిలకించి తరించిన భక్తజనం
- ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్ సత్యప్రసాద్
- నమో నరసింహ నామస్మరణ తో మారుమ్రోగిన కల్యాణ వేదిక



**ధర్మపురి ఫిబ్రవరి28 (వుదయం ప్రతినిధి):**

ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండ వ రోజు పాల్గుణశుద్ధ ద్వాదశి శనివారం ప్రధాన ఘట్ట మైన స్వామివారి కల్యాణం నేత్ర పర్వం గా,నమోనారసింహనామ స్మరణ తో మార్మోగింది.ఆరు బయట అందంగా అలంకరించిన కల్యాణ వేదికపై గోధూళి సుముహూర్తాన అంగరం గ వైభవంగా జరిగింది. మొదటగా యోగా,ఉగ్ర నరసింహ, వెంకటేశ్వర స్వామివార్ల ఉత్సవ మూర్తులను ఆలయం నుండి సాంప్రదా య రీతిలో మేళతాళా లతో ఆలయం నుండి నూతన కల్యాణ వేదికపైకి తీసుకువచ్చి ఆసీనుల ను చేయగా నేరేళ్ల. శ్రీనివాసచార్యులు ఇంటి వద్ద నుండి సాంప్రదా యరీతిలో ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహిం చారు.అనంతరం మంత్రి స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించా రు.అనంతరం ప్రభుత్వం తరపు న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులు స్వామివార్లకు పట్టు వస్త్రాలను,తలంబ్రాలు సమర్పించారు.ధర్మపురి మున్సిపాలిటీ కార్యాలయం నుండి చైర్మన్ నాగలక్ష్మి,కమిషనర్ శ్రీనివాస రావు సాంప్రదాయ రీతిలో స్వామి వారికి పట్టు వస్త్రాలు తలంబ్రా లను,పూస్తే మట్టెలు, సమర్పించా రు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ పర్యవేక్షణలో యజ్ఞ చార్యులు, పురుషోత్తమాచార్య నేతృత్వంలో ఆలయ ముఖ్య అర్చకులు నంబి. శ్రీనివాసాచార్య లు,ఉప ప్రధాన అర్చకులు నేరేళ్ళ శ్రీనివాసచార్యులు,నంబి నరసిం హమూర్తి, అర్చకులు ర మ ణాచార్యులు, వ ంశీక ృష్ణ, అ శ్విన్, విజయ్,అరుణ్ ,కిరణ్, వేదపండితు లు బొజ్జ రమేష్ శర్మ రుత్వికులు, యజ్ఞోప వీత ధారణ తదితర కార్యక్రమాలను సాంప్రదాయ రీతిలో అర్చకులు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరం గ వైభవంగా కళ్యాణం నిర్వహిం చారు.అశేష భక్త జనం దూర ప్రాంతాల నుండి హాజరు కాగా నేత్రప ర్వంగా ఆద్యంతం భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించి తరించిపో యారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ మాట్లా డుతూ భక్తులు పెద్దఎత్తున వచ్చి స్వామివారి కల్యాణం తిలకించా లని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కొరు కున్నట్లు తెలిపారు. కళ్యాణానికి హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ సంద ర్భంగా ఈఓ మాట్లాడుతూ సాంప్ర దాయ రీతిలో స్వామివారి కల్యాణానికి ఏర్పాటు చేశామని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందు కు విడిదికి అన్ని ఏర్పాట్లు పూర్త య్యాయని స్వామివారి కల్యాణానికి సహక రించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



***టిటిడి ధర్మ శాలలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మంత్రి అడ్లూరి, కలెక్టర్ సత్యప్రసాద్***

వర్తక వ్యాపారులు రైస్మిల్లర్స్ దాతల సహకారంతో వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా మంత్రి అడ్లూరి.లక్ష్మణ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్న దాన కార్యక్రమం ప్రారంభించారు. మంత్రి అన్నదానానికి తనవంతు సహకరంగా 50వేల రూ అందజే శారు.అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం తెలంగాణ రాష్ట్రం, మహారాష్ట్ర నుండి పుట్ట బంగారం కు వచ్చే భక్తులు స్వామివారి మొదటి రోజు నుండి మొదటి తెప్పోత్సవం డోలోత్సవం తిలకి స్తారు.



పోలీస్ శాఖ ఆధ్వర్యం లో ఎలాంటి అవాంఛ నీయ సంఘట నలు జరగ కుండా ఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యం లో బందోబస్తు ఏర్పాట్లను సిఐ రాంనరసింహా రెడ్డి, ఎస్సై మహేష్ పర్యవేక్షిం చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ గౌడ్,తహశీల్దార్ శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు.రామన్న,కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు సంఘనబట్ల. దినేష్,ధర్మకర్తల మండలి సభ్యులు,అధికారులు,ప్రజా ప్రతినిధులు,దేవస్థానం సిబ్బంది,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

## బీసీల సమస్యలపై
# ఆర్. కృష్ణయ్యతో నూనె హరిబాబు చర్చ

**వేంసూర్ ,ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి)**



జాతీయ బీసీ జేఏసీ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ లో యావత్ బీసీ సమాజానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృత స్థాయిలో సమావేశం నిర్వహించబడింది.

ఈ సమావేశంలో బీసీ వర్గాలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ సమస్యలపై లోతైన చర్చ జరిగింది. రాష్ట్రంలో బీసీలకు రాజ్యాంగబద్ధంగా కల్పించాల్సిన హక్కులు, రిజర్వేషన్ల సరైన అమలు, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, బీసీ కార్పొరేషన్ల బలోపేతం, స్వయం ఉపాధి పథకాల విస్తరణ, స్థానిక సంస్థలు మరియు శాసనసభల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం వంటి అనేక ముఖ్య అంశాలు సమావేశంలో ప్రస్తావించబడ్డాయి.ఈ సందర్భంగా నూనె హరిబాబు యాదవ్, బీసీ జేఏసీ కో-కన్వీనర్, తెలంగాణ గ పలు కీలక అంశాలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ బీసీ సమాజం ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను వివరంగా ఆర్ కృష్ణయ్య దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా బీసీ యువతకు ఉపాధి అవకాశాల లోపం, కార్పొరేషన్ రుణాల పరిమితులు, గ్రామీణ స్థాయిలో బీసీల ఆర్థిక వెనుకబాటు, రాజకీయ ప్రాతినిధ్యం పెంపు అవసరం, మరియు బీసీ గణన (కాస్ట్ సెన్సస్) నిర్వహణ వంటి అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని హరిబాబు యాదవ్ స్పష్టంగా వెల్లడించారు.

బీసీ వర్గాలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని, బీసీ హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశం నిర్ణయించింది. జాతీయ స్థాయిలో బీసీల హక్కుల కోసం బలమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కూడా సూచించబడింది.

# పోలీసు సేవలకు ఘన వీడ్కోలు

- –కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమం
- –శాలువా, పూలమాలతో సత్కరించి సాదరంగా సాగనంపిన – రామగుండం సిపి

**మంచిర్యాల /ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి)**



పోలీసు వ్యవస్థలో దశాబ్దాల పాటు నిస్వార్థ సేవలు అందించి పదవి విరమణ పొందుతున్న అధికారుల సేవలు వెలకట్టలేనివని రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా కొనియాడారు. శనివారం రామగుండం కమిషనరేట్ పోలీసు కార్యాలయంలో పదవీ విరమణ కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి పి మాట్లాడుతూ.. పోలీస్ పదవి విరమణ పొందుతున్న అధికారులను, వారి సతీమణులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు., కుటుంబాలకు దూరంగా ఉంటూ, ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమించడం గర్వకారణమని అన్నారు. ముఖ్యంగా వివిధ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో వీరి పాత్రను అభినందించారు. లక్షట్ పేట చెందిన నూనె శ్రీనివాస్1989లో పోలీసు కానిస్టేబుల్స్‌గా తమ వృత్తి జీవితాన్ని ప్రారంభించి, సుమారు 37 ఏళ్ల పాటు పోలీసు శాఖలో వివిధ హోదాల్లో అత్యుత్తమ సేవలు అందించారు. వీరి సుదీర్ఘ ప్రస్థానం నిబద్ధతతో కూడినదని, దశాబ్దాల పాటు ప్రజల రక్షణ కోసం వారు చేసిన కృషి వెలకట్టలేనిదని సీపీ ఈ సందర్భంగా కొనియాడారు. పోలీసు విధుల్లో వారు గడించిన అపారమైన అనుభవం, వృత్తి పట్ల చూపిన అంకితభావం నేటి యువ పోలీసు అధికారులకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఎస్పీ పేర్కొన్నారు. క్లిష్ట సమయాల్లోనూ ధైర్యంగా బాధ్యతలు నిర్వహించి, వ్యవస్థలో తమదైన ముద్ర వేసిన ఇలాంటి అధికారుల సేవలను శాఖ ఎల్లప్పుడూ స్మరించుకుంటుందని ఆయన అభినందించారు. పదవీ విరమణ అనంతరం వీరు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి పూర్తి ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో గడపాలని సీపీ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా,పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల కరతాళ ధ్వనుల మధ్య అధికారులకు సాదరంగా వీడ్కోలు పలికారు.

# బొంతపల్లి జాతర ఉత్సవాల గోడపత్రిక విడుదల



**జిన్నారం ఫిబ్రవరి 28(వుదయం ప్రతినిధి)**

గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వీరన్న గూడెం శ్రీ భద్రకాళి వీరభద్రస్వామి జాతర ఉత్సవాల గోడ పత్రికను ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఈవో శశిధర్ గుప్తాలు శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... ఈ నెల 12 13 14 తేదీలలో జరిగే అగ్ని గుండాలు స్వామివారి కల్యాణోత్సవం రథోత్సవం కార్యక్రమాలలో భక్తజనం పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఏడు జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.

## మారుతినగర్, హౌజింగ్ బోర్డు కాలనీల్లో
# పర్యటించిన మేయర్ కోలగాని శ్రీనివాస్

**కరీంనగర్, ఫిబ్రవరి 27, (వుదయం ప్రతినిధి):**



నగరంలోని అన్ని డివిజన్లలో పరిసరాలను పరిశుభ్రంగా మార్చి పారిశుధ్య పనులను మరింత మెరుగు పరచాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులు, కార్మికులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్య నిర్వాహణలో భాగంగా శుక్రవారం 7వ ,36 వ డివిజన్ లలో మేయర్ పర్యటించారు. మొదటగా 36 వ డివిజన్ లో కార్పొరేటర్ తోట అనిల్ తో కలిసి మారుతినగర్ జెండా చౌరస్తా వద్ద పారిశుధ్య కార్మికుల హాజరు రికార్డును తనిఖీ చేశారు. పారిశుధ్య అధికారులు, కార్మికులు పారిశుధ్య పనులు చేపడుతున్న తీరు వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య పనుల నిర్వహణపై కార్మికులకు పలు సూచనలు చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకు రావాలని కార్మికులకు సూచించారు. అనంతరం 7 వ డివిజన్ హౌజింగ్ బోర్డులో కార్పోరేటర్ ఆకుల నందిని ఉదయ్ తో కలిసి పాదయాత్ర ద్వారా వీధుల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. పలు కాలనీల్లో పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేస్తున్న కార్మికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హౌజింగ్ బోర్డులో స్థానికంగా రెండు పార్కులను సందర్శించారు. పార్కులో వాకర్ల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. వాకర్లు మేయర్ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నగర పారిశుద్యాన్ని మరింత మెరుగు పరిచేందుకు కార్మికులు, అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. కార్మికులు, సిబ్బంది ప్రతి రోజు విధులకు తప్పక హాజరై పరిసరాలను పరిశుభ్రం చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు జవానులు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు స్పందించి వెనువెంటనే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు అవసరాలను బట్టి కావల్సిన పనిముట్లు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ల వారిగా స్వచ్ఛ ఆటో వాహానాలు ప్రతి ఇంటి నుండి చెత్తను వేరు వేరుగా సేకరించేలా జవానులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉదయం పారిశుధ్య పనులు కొనసాగే సమయంలో జవానులు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు, ససూపర్ వైజర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్ వాహనాల ద్వారా చెత్తను ఎప్పటికప్పుడు డీఆర్ సీసీలు, డంపు యార్డుకు తరలించాలన్నారు. సెగ్రిగేషన్ ప్రక్రియను తప్పక పాటించి డంపు యార్డుకు వెళ్లే చెత్తను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి స్వచ్ఛ ఆటోలో తడి, పొడి చెత్తకు సంబంధించి పార్టేషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎక్కడ జీవిపి, గార్బేజ్ పాయింట్ల వద్ద చెత్త కనబడకుండ చూడాలని, గార్బేజ్ పాయింట్ల వద్ద చెత్త పడకుండ జవానులు బాధ్యత వహించాలని ఆదేశించారు. డివిజన్లలో కార్మికులను సర్దుబాటు చేస్తూ పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డివిజన్లలో పార్కులను కూడ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పార్కులలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించాలన్నారు. వాకర్లు, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కుల నిర్వహణ చేపట్టాలన్నారు. డివిజన్ లలో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఓపెన్ డ్రైనేజీలు ఉన్న చోట చెత్త, సిల్టును తొలగించి మురుగు నీరు నిలువకుండ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా రెండు లేక మూడు డ్రైనేజీలు ఒకే చోట కలిసే జంక్షన్ వద్ద, కల్వర్టుల వద్ద చెత్త పేరుకు పోకుండ చూడాలని, చెత్త, సిల్టును ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. డివిజన్ లలో పారిశుధ్యం మెరుగ్గా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని, ఆదిశగా పారిశుధ్య అధికారులు, సిబ్బంది, కార్మికులు పారిశుధ్య పనులు చేయాలని ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు కూడ తమ ఆరోగ్యం పట్ల కూడ శ్రద్ధ వహించాలని పనులు చేసే సమయంలో నగరపాలక సంస్థ ద్వారా అందించిన అప్రాన్ లు, చేతులకు గ్లౌజులు, బూట్లు తప్పక ధరించాలన్నారు. తెల్లవారు జామున రోడ్లను శుభ్రపరిచే సమయం కారర్మికులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పారిశుధ్య పనులపై సూపర్ వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు, జవానులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత సమస్యను వెంటనే పరిష్కరించేలా పారిశుధ్య కార్యక్రమాలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు తోట అనిల్, ఆకుల నందిని ఉదయ్, ఎంహెచ్ఓ సుమన్, సానిటేషన్ సూపర్ వైజర్ శ్యామ్ రాజ్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీధర్,
జవానులు, మాజీ కార్పోరేటర్ ఆకుల పద్మప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంఈఓ గా కురుమయ్య



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ మండల విద్యాధికారిగా సీనియర్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ డి. కురుమయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు.

మండలంలో సీనియర్ హెడ్‌మాస్టర్లకు ఎంఈఓ బాధ్యతలు ఇవ్వాలనే నిబంధనల ప్రకారం కురుమయ్యకు నియామక పత్రాలను డీఈఓ రమేష్ కుమార్ అందజేశారు.గతంలో ఎంఈఓగా పనిచేసిన భాస్కర్ రెడ్డి, కురుమయ్య కంటే జూనియర్ కావడంతో ఆయనను ఆ బాధ్యతల నుంచి తప్పించారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కురుమయ్యకు అభినందనలు తెలిపారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను బలోపేతం చేయడానికి పాఠశాలల పర్యవేక్షణను క్రమం తప్పకుండా కొనసాగిస్తానని నూతన మండల విద్యాధికారి కురుమయ్య ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు మరియు ఇతర ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు

## ధర్మపురిలో కాంగ్రెస్ ఐక్యతకు
# బ్రహ్మోత్సవాలు వేదిక

- అపోహలకు తెరదించిన దినేష్ పదవుల కంటే పార్టీ సిద్ధాంతాలకే ప్రాధాన్యం
- మంత్రి అడ్లూరితో కలిసి బ్రహ్మో ఉత్సవాల్లో పాల్గొన్న దినేష్



**ధర్మపురి ఫిబ్రవరి28 (వుదయం ప్రతినిధి):**

ధర్మపురి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జైత్రయాత్రను చూసి ఓర్వలేక, పార్టీలో చీలిక తేవాలని చూసిన కుట్రలన్నీ ఒక్కసారిగా తుడిచిపెట్టుకుపోయాయి.

సీనియర్ నేత దినేష్ పార్టీ మారుతున్నారంటూ సోషల్ మీడియా వేదికగా సాగిన ప్రచారా నికి స్వయంగా ఆయనే తెరదిం చారు.ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ప్రారంభ వేడుకల్లో రాష్ట్ర మంత్రి అడ్లూరి తో కలిసి దినేష్ పాల్గొనడంతో ఇన్నాళ్లూ గోబెల్స్ ప్రచారం చేసిన వారి నోళ్లు మూతపడ్డాయి.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ధర్మపురిలోని 15 వార్డులకు గాను 15 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ చేసింది. అయితే, చైర్మన్ ఎంపిక ప్రక్రియను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ శ్రేణుల మధ్య చిచ్చు పెట్టాలని విపక్షాలు ప్లాన్ చేశాయి. చైర్మన్ పదవి కోసం పోటీ పడిన మండల పార్టీ అధ్యక్షుడు సంఘ నభట్ల దినేష్ భార్య సంతోషిని, వేముల నాగలక్ష్మిల్లో పార్టీ అధిష్టానం నాగలక్ష్మి వైపు మొగ్గు చూపింది. ఈ క్రమంలో దినేష్ అసంతృప్తిగా ఉన్నారని, ఆయ న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో విభేదించి బీజేపీ లేదా బీఆర్ఎస్ లోకి వెళ్తున్నారంటూ ప్రత్యర్థులు పెద్ద ఎత్తు న దుష్ప్రచారం చేశారు. శుక్రవార ం ధర్మపురి క్షేత్ర బ్రహ్మోత్సవాల ప్రారంభ వేడుకలు ఈ పుకార్లన్నింటికీ స్వస్తి పలికాయి. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి సంఘనభట్ల దినేష్ ఒకే వేదికపై మెరవడమే కాకుండా, ఉత్సవాల్లో క్రియాశీ లకంగా పాల్గొ న్నారు. నూతన మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి రాజేష్,కౌన్సిలర్లు, ధర్మకర్త మండలి సభ్యులతో కలిసి ఒకే కుటుంబ సభ్యుల్లా వారు స్వామివారిని దర్శించుకున్నారు.మేమంతా మంత్రి అడ్లూరి నాయకత్వంలో ఐక్యంగా ఉన్నాం.పదవుల కన్నా పార్టీ సిద్ధాం తాలే మాకు ముఖ్యం.అని ఈ సంద ర్భంగా కాంగ్రెస్ శ్రేణులు స్పష్టం చేస్తు న్నాయి.మంత్రితో దినేష్ భుజం భుజం కలిపి నడవడంతో, కాంగ్రెస్‌లో చీలిక వస్తుందని ఆశపడ్డ కుట్రదారుల ఆశలు అడియాశలయ్యాయి.

## బొల్లారం పబ్లిక్ స్కూల్లో
# ఘనంగా సైన్స్ డే వేడుకలు



**జిన్నారం ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి)**

బొల్లారం డివిజన్ పరిధిలోని బొల్లారం పబ్లిక్ స్కూల్లో శనివారం సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డివిజన్ యువజన నాయకులు ఆనంద్ కృష్ణ రెడ్డి మరియు వి.ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన వినూత్న ప్రాజెక్టులను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా సి.వి రామన్ జన్మదిన సందర్భంగా సైన్స్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. నేటి రోజుల్లో సైన్స్ ప్రాధాన్యతపై విద్యార్థుల ఆసక్తిని కనబరుస్తున్నారని అన్నారు. పరికరాల ఉపయోగం వాటి సద్వినియోగం అంశాలను కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించిన విద్యార్థుల మేధోశక్తిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రభు, సిబ్బంది, వార్తాహరులు కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, శేఖర్, నర్సింహారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత శిక్షణ ప్రవేశ పరీక్ష

**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 28(వుదయం జిల్లా ప్రతినిధి):**

*ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగాఉన్న నిరుద్యోగులకు ఐదు నెలల ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 1 ఆదివారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం వరకు హన్మకొండ సుబేదారీ లో ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల యందు ఆఫ్ లైన్ పద్ధతి లో ప్రవేశ పరీక్ష నిర్వహించబడును అని షెడ్యూల్ కులాల అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ కె. జగన్ మోహన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు కావున దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ యొక్క హాల్ టికెట్ ను tsstudycircle.co.in వెబ్ సైటు నుండి డౌన్లోడ్ చేసుకోగలరు. హాల్ టికెట్ తో పాటు అభ్యర్థులు తమ ఆధార్ కార్డ్ ను మరియు బ్లాక్ బాల్ పెయింట్ పెన్నును వెంట తీసుకొని ప్రవేశ పరీక్ష సెంటర్ కి గంట ముందు రాగలరు అని తెలిపారు.*

# అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు



*కిష్టారెడ్డి పేటలో భవనం, గోడ కూల్చివేత*



**అమీన్‌పూర్ ,ఫిబ్రవరి 28(వుదయం ):**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట గ్రామంలో అక్రమ నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 164లో అనుమతులు లేకుండా నిర్మించిన భవనాన్ని మున్సిపల్ సిబ్బంది జేసీబీ సాయంతో కూల్చివేశారు.అదేవిధంగా సర్వే నంబర్ 213లో అక్రమంగా నిర్మించిన గోడను కూడా తొలగించారు. ముందుగా పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ యజమానులు స్పందించకపోవడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.అనధికార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు కొనసాగిస్తున్నామని, పట్టణాభివృద్ధి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడకూడదని ప్రజలకు సూచించారు.



# చక్కని ఆరోగ్యం

## శాకాహారులకు ప్రొటీన్లు ఎలా?

మాంసాహారులకు గుడ్లు, చికెన్, మటన్... వంటివాటి నుంచి మాంసకృత్తులు సమృద్ధిగా అందుతాయి.



భారతీయ వైద్య పరిశోధనా మండలి(ఐసీఎమ్ఆర్–ఎన్ఐఎన్)సిఫారసుల ప్రకారం 19–50 ఏళ్ల సాధారణ మహిళలకు 46–50 గ్రా. వరకూ ప్రొటీన్ అవసరమట. అదే జిమ్ వర్కవుట్లు చేసే ఆడవాళ్లు వారి శరీర బరువుని బట్టి 66–110 గ్రా. వరకూ తీసుకోవచ్చని ఓ అంచనా. బలమైన ఎముకలు, రోగనిరోధకశక్తి, గర్భధారణ సమయంలో శిశువు అభివృద్ధి, రుతుక్రమం సాఫీగా సాగడం... ఇవన్నీ ప్రొటీన్ మీద ఆధారపడి ఉంటాయి. అయితే, చాలామంది మహిళలు రోజూ తగినంత ప్రొటీన్ తీసుకోవడం లేదనేది ఆరోగ్య నిపుణుల ఆందోళన. ప్రొటీన్ ఎందులో ఉంటుంది... పెసరపప్పు, సెనగలు, మినపప్పు, పాలు, పాల సంబంధిత ఉత్పత్తులు అంటే పెరుగు, పనీర్ వంటివాటిల్లో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. సోయాబీన్స్ నుంచి ఒక రోజుకు అవసరం అయిన మాంసకృత్తుల్లో 72 శాతం పొందవచ్చు. అయితే, ఇందుకోసం మనం ఆహారంలో కనీసం 30 గ్రాములైనా సోయాబీన్స్‌ని చేర్చుకోవాలి. నువ్వులూ, అవిసె గింజలూ, గుమ్మడిగింజల్లో ఏదో ఒక రకాన్ని పెద్ద చెంచా చొప్పున ఆహారంలో చేర్చుకున్నా మంచిదే. వీటి నుంచి రోజువారీ అవసరాల్లో 30 శాతం మాంసకృత్తులు శరీరానికి లభిస్తాయి. పిస్తా, జీడిపప్పులతో పోలిస్తే బాదం నుంచి మాంసకృత్తులు అధికం. అలాగని వీటిని మరీ ఎక్కువ తీసుకోవాల్సిన అవసరం లేదు. రోజూ ఓ పది గింజల్ని నానబెట్టుకుని తిన్నా చాలు. ఇక, మొక్కజొన్నలో మాంసకృత్తులు అధికం. సగం పొత్తు తిన్నా... తగినన్ని మాంసకృత్తులు లభిస్తాయి. వేరుసెనగ చట్నీ, పీనట్ బటర్‌ల నుంచి కూడా కావలసినన్ని ప్రొటీన్లు అందుతాయి.

## వేడి ఆవిర్లు తగ్గించే వెల్లుల్లి..!



వెల్లుల్లికి వంటింటి ఔషధంగా పేరు. ఘాటైన వాసనతో పాటు శక్తిమంతమైన యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలెన్నో దీన్లో ఉంటాయి. ఇది ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. అవేంటంటే... రోజూ వెల్లుల్లిని ఆహారంలో భాగం చేసుకుంటే పెద్ద పేగు క్యాన్సర్ ముప్పు తగ్గుతుందట. ఇది కొలెస్ట్రాల్ స్థాయుల్ని నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. శీతకాలంలో వచ్చే శ్వాసకోస సమస్యల్నే కాదు... రోగాలను అడ్డుకునే ఇమ్యూనిటీని వెల్లుల్లి బలపరుస్తుంది. ఇందుకు ఇందులోని అల్లిసినే కారణమట. ఇది ఎముకల బలం తగ్గడాన్ని నివారిస్తుంది. మగవాళ్లతో పోల్చితే మహిళల్లో నిద్రలేమి సమస్యలు, కీళ్ల నొప్పులూ ఎక్కువే. వీటి నుంచి వెల్లుల్లి ఉపశమనం కలిగిస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు... మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజన్ లోపం వల్ల వచ్చే సమస్యల్నీ తగ్గిస్తుంది. ముఖ్యంగా వేడి ఆవిర్లు, మూడ్ స్వింగ్స్ అదుపులో ఉంటాయి.

## మీది జిడ్డు చర్మమా?

జిడ్డు చర్మతత్వంతో చాలామంది అసౌకర్యానికి గురవుతుంటారు. కానీ ఈ రకమైన చర్మతత్వం వల్ల కొన్ని ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు నిపుణులు. సాధారణంగా ఈ తరహా చర్మతత్వం ఉన్నవారు తమ చర్మాన్ని పొడిగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. ఈ క్రమంలోనే జిడ్డును తగ్గించే క్రీములు



వాడడం, పౌడర్ సాయంతో చర్మం పొడిగా కనిపించేలా చేయడం.. వంటివి చేస్తుంటారు. కానీ, దీనివల్ల తమ సమస్యను వారు మరింత పెంచుకుంటున్నట్లే అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో జిడ్డు చర్మతత్వం కలిగిన వారికి ఉండే కొన్ని అపోహలు, వాటి వెనకున్న వాస్తవాలేంటో తెలుసుకుందాం రండి..

'అసలే చర్మం జిడ్డుగా ఉంది... దీనికి తోడు సన్‌స్క్రీన్ రాసుకుంటే ఇంకా జిడ్డుగా తయారవుతుంద'ని కొంతమంది సన్‌స్క్రీన్ రాసుకోవడం మానేస్తారు. కానీ ఇది సరికాదు. సన్‌స్క్రీన్ వాడకపోతే సూర్యకాంతిలోని అతినీలలోహిత కిరణాల ప్రభావం నేరుగా చర్మంపై పడుతుంది. తద్వారా చర్మం నల్లబడడం, ముడతలు పడడం వంటి సమస్యలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే సన్‌స్క్రీన్ తప్పనిసరిగా రాసుకోవాలి. ఇది అతినీలలోహిత కిరణాల ప్రభావం చర్మంపై పడకుండా అడ్డుగోడగా నిలుస్తుందంటున్నారు నిపుణులు. జిడ్డు చర్మం ఉన్న వారిలో చాలామంది తమ చర్మం సహజసిద్ధమైన నూనెల్ని ఉత్పత్తి చేస్తున్నప్పుడు బయటి నుంచి మాయిశ్చరైజర్ అందించాల్సిన అవసరమేముందని అనుకుంటారు. కానీ ఇది పొరపాటు! ఎలాంటి చర్మానికైనా మాయిశ్చరైజర్ రాయడం తప్పనిసరి. అయితే ఆయిలీ స్కిన్ ఉన్నవారు మాత్రం ఆయిల్ బేస్డ్ కాకుండా నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌ని ఎంచుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు.. ఇది అప్లై చేయడానికి ముందుగా టోనర్‌తో చర్మాన్ని శుభ్రపర్చుకుని ఆ తర్వాత మాయిశ్చరైజర్‌ని రాసుకోవాలి. దీనివల్ల చర్మానికి తగిన పోషణ అందడమే కాదు.. జిడ్డుగా కనిపించకుండానూ ఉంటుందంటున్నారు నిపుణులు. జిడ్డు చర్మతత్వం ఉన్న వారు తమ చర్మం ఉత్పత్తి చేసే అధిక నూనెల్ని పౌడర్‌తో కవర్ చేసుకోవాలనుకుంటారు. అయితే దీనివల్ల సమస్యకు తాత్కాలిక పరిష్కారం దొరికినా.. ఈ పౌడర్ చర్మ రంధ్రాలను మూసేయడం వల్ల మొటిమల సమస్య వచ్చే అవకాశం ఉంటుందట. ఫలితంగా చర్మం మరింత జిడ్డుగా మారుతుందట. అందుకే పౌడర్‌ని ఉపయోగించడం కంటే సహజమైన ఉత్పత్తులను ఉపయోగించి జిడ్డుదనాన్ని కాస్త తగ్గించుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

చురుకుదనాన్నీ పెంచుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే తులసి, అల్లం, పసుపు... వంటివి ఆహారంలో భాగం చేయాలి. గోరువెచ్చని నీరు తాగాలి. చల్లని పదార్థాలకు దూరంగా ఉండాలి.

## డెలివరీ తర్వాత బరువు తగ్గాలంటే..!

ప్రసవానంతర సమస్యల్ని దూరం చేయడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వ్యాయామం చేస్తూ.. క్యాలరీలు తక్కువగా, పోషకాలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాల్ని డైట్‌లో చేర్చుకుంటే ప్రసవానంతరం త్వరగా బరువు తగ్గచ్చట! ప్రసవం తర్వాత శరీరం శక్తిని కోల్పోయి పూర్తిగా బలహీనపడుతుంది. అయితే ఈ శక్తిని తిరిగి కూడగట్టుకోవాలంటే.. వ్యాయామం చక్కటి మార్గం అంటున్నారు నిపుణులు. వ్యాయామం చేసే క్రమంలో ఎండార్ఫిన్లు, డోపమైన్, సెరటోనిన్.. వంటి హ్యాపీ హార్మోన్లు శరీరంలో విడుదలవుతాయి. ఇవి శరీరంలో శక్తిని పెంచడంతో పాటు ప్రశాంతతను అందిస్తాయని చెబుతున్నారు. బిడ్డకు జన్మనిచ్చాక నిద్రలేమి, అలసటతో తీవ్రమైన ఒత్తిడి ఎదురవుతుంటుంది. అయితే విభిన్న వ్యాయామాలు, యోగా, ధ్యానం.. వంటివి ఒత్తిడిని తరిమికొట్టి మానసిక ప్రశాంతతను అందిస్తాయి. ఇలా ప్రశాంతంగా ఉండడం వల్ల బిడ్డ ఎదుగుదలకు పరోక్షంగా మేలు జరుగుతుందని చెబుతున్నారు నిపుణులు. గర్భధారణసమయంలో దృఢంగా ఉంచడానికి కొన్ని వ్యాయామాలు ఎలా మేలు చేస్తాయో.. ప్రసవానంతరం కూడా కొన్ని వర్కవుట్లు తిరిగి పూర్వపు స్థితికి తీసుకురావడంలో సహకరిస్తాయి. ముఖ్యంగా డెలివరీ తర్వాత అధిక బరువును తగ్గించుకోవడం, పొట్ట తగ్గించుకోవడంలో ఇవి మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. బిడ్డ పుట్టాక కొంతమంది తల్లులు నిద్రలేమి సమస్యను ఎదుర్కొంటుంటారు. ఇలాంటి వాళ్లు వ్యాయామాలు చేయడం వల్ల సుఖంగా నిద్ర పట్టే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. సుఖ ప్రసవమైనా, సిజేరియన్ అయినా..



డెలివరీ అయిన ఆరు వారాల తర్వాతే వ్యాయామం మొదలుపెట్టమని సలహా ఇస్తుంటారు వైద్యులు. అయినా ఈ క్రమంలో ముందు ఓసారి డాక్టర్ వద్ద ఆరోగ్య పరిస్థితిని సమీక్షించుకున్నాకే ఎక్సర్‌సైజ్ ప్రారంభించడం మంచిది. అలాగే దీన్ని బట్టే మీరు ఎలాంటి వ్యాయామాలు చేయచ్చో కూడా చెబుతారు. సాధారణంగా బ్రిస్క్ వాకింగ్, ఈత, యోగా, సైక్లింగ్, పిలాటిస్, తక్కువ తీవ్రత ఉండే ఏరోబిక్ వ్యాయామాలు, పరుగు–జాగింగ్.. వంటివి ప్రసవానంతర సమస్యల నుంచి త్వరగా కోలుకునేందుకు తోడ్పడతాయంటున్నారు నిపుణులు. అలాగే ఒకేసారి ఎక్కువ సమయం వ్యాయామాలు చేయకుండా.. క్రమంగా కొంత సమయాన్ని పెంచుకుంటూ పోవడం మంచిదంటున్నారు నిపుణులు.

## అందుకే.. వీటికి దూరంగా..!

మధుమేహం ఉన్నవారితో పాటు, అధిక బరువు తగ్గాలనుకునే కొంతమంది చక్కెరకు బదులుగా కృత్రిమ తీపి పదార్థాలను తీసుకుంటుంటారు. అయితే ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కృత్రిమ తీపి పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని కృత్రిమ తీపి పదార్థాల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కొన్ని పదార్థాల్లో అయితే అసలు క్యాలరీలే ఉండవు. అందుకే కొంతమంది తమ ఫిట్‌నెస్ కాపాడుకోవడానికి, బరువు తగ్గడానికి ప్రయత్నించే వారు కూడా కృత్రిమ తీపి పదార్థాలను తమ ఆహారంలో భాగం చేసుకుంటారు. అయితే ఆరోగ్యకరమైన బరువు ఉండాలంటే శరీరానికి అవసరమైన నిర్ణీత క్యాలరీల విషయంలో రాజీ పడకూడదంటున్నారు నిపుణులు. కృత్రిమ తీపి పదార్థాలు సహజసిద్ధంగా లభించే పదార్థాలను ఎప్పటికీ భర్తీ చేయలేవు. కాబట్టి క్యాలరీలు తగ్గించాలనుకునే వారు.. సహజంగా లభించే ప్రత్యామ్నాయ పదార్థాలను ఉపయోగించడమే మంచిదంటున్నారు నిపుణులు. అలాగే ప్రత్యేకించి మధుమేహ రోగులు కృత్రిమ తీపి పదార్థాలను వాడే విషయంలో సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.



ఆహార పదార్థాల్లాగే కృత్రిమ తీపి పదార్థాలు కూడా అందరికీ పడకపోవచ్చు. కొంతమందిలో వీటిని తీసుకోవడం ద్వారా కడుపుబ్బరం, జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వీలైనంతవరకు వీటికి దూరంగా ఉండడమే మంచిదంటున్నారు.

## చలికి చురకపెట్టే..

శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తుందీ ప్రాణాయామం. అందుకే చలికాలంలో చేయాలి. మ్యాట్‌పైన పద్మాసనంలోనో, వజ్రాసనంలోనో లేదంటే మామూలుగానో కూర్చోండి. నడుమును నిటారుగా ఉంచి ఫొటోలో చూపినట్లు ఎడమచేతి వేళ్లను చిన్ ముద్రలో ఉంచండి. ఇప్పుడు కుడిచేతి చూపుడు, మధ్య వేళ్లను మడిచి మిగిలిన వేళ్లను చాపి ఉంచండి... దీన్నే విష్ణు ముద్ర అంటారు. కుడి నాసికా రంధ్రాన్ని మూయడానికి బొటనవేలినీ, ఎడమ నాసికా రంధ్రాన్ని మూయడానికి ఉంగరం, చిటికెన వేళ్లనూ ఉపయోగిస్తాం. సూర్య భేదన ప్రాణాయామంలో ముందుగా ఎడమ నాసికా రంధ్రాన్ని మూసి ఉంచి కుడి వైపు నుంచి శ్వాస తీసుకోవాలి. ఇప్పుడు బొటనవేలితో కుడి నాసికా రంధ్రాన్ని కూడా మూసి ఉంచి ఉండగలిగనంతసేపు ఉండి, ఆపై ఎడమవైపు నుంచి ఉంగరం, చిటికెన వేళ్లను తీసి గాలిని పూర్తిగా వదిలేయండి. ఇలా చేస్తే ఒక రౌండ్ పూర్తి అయినట్లు. ఇలా ప్రతిసారీ గాలిని కుడివైపు నుంచి తీసుకొని, ఎడమవైపు నుంచి పూర్తిగా విడిచిపెట్టాలి. ఇలా కొన్నిసార్లు చేయాలి. బీపీ, గుండె జబ్బులు, మూర్ఛవ్యాధి, అలర్జీ, జ్వరంతో ఉన్నప్పుడు ఈ ప్రాణాయామం చేయరాదు. చలికాలంలో బద్ధకాన్ని వదిలిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, దగ్గు, కఫ దోషాలను అదుపు చేస్తుంది. జీర్ణశక్తినీ,



## నిద్రకూ ఓ ప్రయాణం..!

పని ఒత్తిడి, ఉరుకుల పరుగుల జీవనశైలి, స్క్రీన్ సమయం పెరగడం... ఇవన్నీ నిద్రకు ఆటంకం కలిగించేవే. దాంతో ఆరోగ్యకరమైన నిద్రవేళలకు దూరమవుతున్న వారే ఎక్కువ. ఇలా నిద్రలేమితో బాధపడుతున్న వారిలో మహిళలే అధికమట. జెన్ జీలు, మిలీనియల్ అమ్మాయిలు కూడా ఈ జాబితాలో చేరిపోతున్నారు. ఈ సమస్య నుంచి బయటపడటానికే 'స్లీప్ టూరిజా'న్ని ఎంపిక చేసుకుంటున్నారీ తరం అమ్మాయిలు. ప్రశాంతంగా నిద్రపోవడానికే ఈ ప్రయాణాలు. అందుకు తగినట్లే ఏర్పాట్లు కూడా ఉంటాయట. ప్రత్యేకంగా డిజైన్ చేసిన స్లీప్ సూట్స్, సౌండ్ ప్రూఫ్ గదులు, అరోమాథెరపీ, నిద్ర పట్టడానికి



మసాజ్, వ్యాయామ సెంటర్లు అందుబాటులో ఉంటాయట. అలానే నిద్రలేమి సమస్యకు కారణాలు తెలుసుకుని చికిత్స అందించేందుకు వైద్యులూ ఉంటారట. అవసరమైతే ఐస్‌బాత్, శాండ్, సౌండ్ థెరపీలూ అందిస్తారట. ఇదివరకు విదేశాల్లో మాత్రమే అందుబాటులో ఉండే ఈ విధానం... ఇప్పుడు టైర్–1,2 నగరాలకూ విస్తరిస్తోంది. స్లీప్ సెంటర్లూ పెరుగుతున్నాయట. అవసరం అయితే ప్రయత్నించి చూడండి.

## ఆహారం విషయంలో ఈ పొరపాట్లు వద్దు!

అసలే చలికాలం.. ఎండ తక్కువగా రావడంతో సరిపడా 'డి' విటమిన్ శరీరానికి అందదు. చల్లటి వాతావరణం కారణంగా వ్యాయామాలు చేయడానికి శరీరమూ సహకరించదు. వీటికి తోడు ఆకలేయదు.. దాహమూ కాదు. ఇవన్నీ రోగనిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపుతాయంటున్నారు నిపుణులు. ఇవే కాదు.. ఈ కాలంలో తీసుకొనే ఆహారం విషయంలో తెలిసో తెలియకో చేసే కొన్ని పొరపాట్లు కూడా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరిస్తున్నారు. ఇలా జరగకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇంతకీ ఏంటా పొరపాట్లు? వాటిని సరిదిద్దుకొనే మార్గాలేంటో తెలుసుకుందాం రండి.. ఆహారాన్ని వృథా చేయడం ఇష్టం లేక ఉదయం మిగిలినవి రాత్రికి, రాత్రి మిగిలినవి మరుసటి రోజు తినడం చాలామందికి అలవాటు. కొంతమంది చలికాలంలోనూ ఇలాగే చేస్తుంటారు. కానీ ఇది ఆరోగ్యకరం కాదంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ కాలంలో జీర్ణశక్తి తక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో ఒక పూట మిగిలినవి మరో పూట తినడం వల్ల అరుగుదల శక్తి మరింతగా తగ్గిపోతుందట! తద్వారా అవి జీర్ణం కాక కడుపుబ్బరం, గ్యాస్ట్రిక్, వికారం, వాంతులు.. వంటి సమస్యలు తలెత్తే



ప్రమాదం ఉంటుందట! అందుకే ఈ కాలంలో ఏ పదార్థం తీసుకున్నా వేడివేడిగా తీసుకోవడమే శ్రేయస్కరం అంటున్నారు నిపుణులు. సాధారణంగానే చలికాలంలో జీర్ణశక్తి మందగిస్తుంటుంది. దీనికి తోడు ఈ చలికి ఉదయాన్నే నిద్ర లేచి వ్యాయామం చేయాలనిపించదు. తద్వారా బరువు తగ్గే ప్రక్రియకు ఆటంకం కలుగుతుంది. కాబట్టి ఇలాంటి సమయంలో నెయ్యిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మరింత బరువు పెరుగుతాం అనుకుంటారు కొందరు. ఈ ఆలోచనతోనే దాన్ని పూర్తిగా పక్కన పెట్టేస్తుంటారు. కానీ ఇది పొరపాటు అంటున్నారు నిపుణులు. ఎందుకంటే మంచి కొవ్వులు అధికంగా ఉండే నెయ్యి కడుపు నిండిన భావనను కలిగిస్తుందట. తద్వారా చిరుతిండ్ల పైకి మనసు మళ్లకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే ఇది ఆహారపు కోరికల్ని తగ్గించి శరీరంలో పేరుకుపోయిన కొవ్వుల్ని కరిగించేందుకు సహకరిస్తుంది. ఈ రెండు ప్రయోజనాలూ బరువు పెరగకుండా అదుపులో ఉంచుకునేందుకు దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు. అందుకే ఏ కాలమైనా టీస్పూన్ నెయ్యిని తీసుకోవడం ఆరోగ్యకరం అని చెబుతున్నారు. శీతాకాలంలో వాతావరణం సహజంగానే పొడిగా ఉంటుంది. దీనికి తోడు దాహం వేయట్లేదని కొంతమంది నీళ్లు సరిగ్గా తాగరు. ఫలితంగా శరీరం డీహైడ్రేట్ అవడం, చర్మం పొడిబారడం.. వంటి సమస్యలొస్తాయి. అయితే ఇలాంటి సమయంలో కొంతమంది అదే పనిగా స్నాక్స్, ప్రిజర్వేటివ్స్ కలిపిన పదార్థాలు.. వంటివి తీసుకుంటారు. వీటిలో కొన్నిటిని నీటి శాతం పూర్తిగా తొలగించి తయారుచేస్తుంటారు. ఇలాంటి పొడి పదార్థాలు ఈ కాలంలో తీసుకోవడం వల్ల శరీరం మరింత డీహైడ్రేట్ అవుతుంది.. చర్మం ఎక్కువగా పొడిబారుతుంది. అందుకే ఈ కాలంలో ఇలాంటి వాటికి దూరంగా ఉండాలంటున్నారు నిపుణులు. ఈ చల్లటి వాతావరణంలో వేడివేడిగా టీ, కాఫీ తాగితే ఆ హాయే వేరుగా ఉంటుంది కదూ! అయితే కొంతమంది వీటిని అమితంగా తీసుకుంటుంటారు. ఫలితంగా ఇందులోని కెఫీన్ శరీరాన్ని డీహైడ్రేట్ చేసి నిద్ర సమయాలకు అంతరాయం కలిగిస్తుందట. అలాగే ఇది శరీరంలో నీటిని నిలుపుకొనే సామర్థ్యాన్ని తగ్గించి మూత్రవిసర్జనను పెంచుతుందట. దీనివల్ల కూడా శరీరం డీహైడ్రేట్ అయి అలసట దరిచేరుతుంది. కాబట్టి ఈ సమస్యలేవీ ఎదురుకాకుండా జాగ్రత్తపడాలంటే.. టీ, కాఫీలు మితంగా తీసుకోవడంతో పాటు కావాలంటే మధ్యమధ్యలో తులసి, అల్లం, దాల్చినచెక్కతో తయారుచేసిన పానీయాలు తాగడం మేలంటున్నారు నిపుణులు. శీతాకాలం పండగల సీజన్ కూడా! క్రిస్మస్, సంక్రాంతి.. ఇలా పండగలన్నీ వరుస పెట్టి వస్తుంటాయి. ఇలాంటి ప్రత్యేక సందర్భాల్లో స్వీట్లు, కేక్స్, చాక్లెట్స్.. వంటివి తెగ లాగించేస్తుంటాం. ఇదీ సరికాదంటున్నారు నిపుణులు. చక్కెరలు అధికంగా ఉండే ఈ పదార్థాలు రోగనిరోధక శక్తిని తగ్గించడంతో పాటు అలసటగా అనిపించేలా చేస్తాయట. వివిధ వ్యాధులు, ఇన్ఫెక్షన్లతో పోరాడే తెల్లరక్తకణాలను నాశనం చేస్తాయట. అందుకే చలికాలంలో స్వీట్లు తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. అలాగే ఆయా తీపి పదార్థాల తయారీలో చక్కెరకు బదులుగా బెల్లం, ఖర్జూరాలు, తేనె.. వంటివి వాడడం ఉత్తమం అంటున్నారు.

## దేశ జీడీపీ వృద్ధి 7.8 శాతం




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి సంబంధించి దేశ జీడీపీ వృద్ధి రేటు 7.8 శాతంగా నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కొత్త సిరీస్‌లో జీడీపీడేటాను విడుదల చేసిన కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ, అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో నమోదైన వృద్ధి గతేడాది కాలంలో నమోదైన 7.4 శాతం కంటే ఎక్కువగానే ఉందని తెలిపింది. గతంలో జీడీపీ డేటాను 2011-12 బేస్ సంవత్సరంతో లెక్కించేవారు, తాజా గణాంకాలు 2022-23 ఆర్థిక సంవత్సరం ఆధారంగా గణిస్తారు. వృద్ధిని పాత వివరాలతో కాకుండా ఇటీవలి ఆర్థిక పరిస్థితులతో పోల్చారు.




# ఇన్వెస్టర్ల హాట్ ఫేవరేట్‌గా మారిన తేజస్ నెట్వర్క్




టాటా గ్రూప్‌కు చెందిన టెలికాం ఎక్విప్‌మెంట్ తయారీ సంస్థ తేజస్ నెట్‌వర్క్ షేర్లు ప్రస్తుత స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్టర్ల హాట్ ఫేవరెట్‌గా నిలిచాయి. ప్రస్తుతం ఇండియా వేగంగా డిజిటల్ విప్లవం దిశగా అడుగులు వేస్తుండగా.. స్వదేశీ టెక్నాలజీ ఉత్పత్తులకు డిమాండ్ భారీగా పెరిగింది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మేక్ ఇన్ ఇండియా', 'పీఎల్ఐ' పథకాల ద్వారా దేశీయంగా టెలికాం పరికరాలను తయారు చేసే కంపెనీలకు విపరీతమైన ప్రోత్సాహం లభిస్తోంది. ఈ నేపథ్యంలో, తేజస్ నెట్‌వర్క్ తన వ్యాపార సామర్థ్యాన్ని మెరుగుపరుచుకుంటూ, భారీ ఆర్డర్లను దక్కించుకోవడంలో సక్సెస్ సాధించింది. ఫలితంగా మార్కెట్ ఒడిదుడుకుల్లో ఉన్నప్పటికీ ఈ షేర్ వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతున్నారు. ఈ కంపెనీ షేర్ ధర పెరగడానికి ప్రధాన కారణం 5ఉ నెట్‌వర్క్ విస్తరణ. దేశవ్యాప్తంగా 5ఉ సేవలను వేగవంతం చేసే క్రమంలో బీఎస్ఎన్ఎల్ (ః*ఔఒ) వంటి ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేట్ టెలికాం ఆపరేటర్ల నుండి కూడా తేజస్ నెట్‌వర్క్‌కు భారీ ఆర్డర్లు అందుతున్నాయి. టాటా సన్స్ ఈ కంపెనీలో ప్రధాన వాటాదారుగా ఉండటం వల్ల, మేనేజ్‌మెంట్ పరంగా, ఆర్థికంగా ఈ సంస్థకు గట్టి భరోసా లభిస్తోంది. కేవలం దేశీయ మార్కెట్ మాత్రమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆప్టికల్ నెట్‌వర్కింగ్, వైర్‌లెస్ ఉత్పత్తులకు ఉన్న డిమాండ్‌ను తేజస్ నెట్‌వర్క్ అందిపుచ్చుకుంటోంది. రాబోయే కాలంలో డేటా వినియోగం మరింత పెరగనుండటం, గ్రామ గ్రామానికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలనే లక్ష్యాలు ఈ కంపెనీ వృద్ధికి ఇంధనంలా మారుతున్నాయి. కాగా ఆర్థిక విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. స్టాక్ మార్కెట్‌లో స్వల్పకాలికంగా ధరల హెచ్చుతగ్గులు సహజమైనప్పటికీ, దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు తేజస్ నెట్‌వర్క్ ఒక మంచి అవకాశం అని చెబుతున్నారు. కంపెనీ యొక్క ఆర్డర్ బుక్ బలంగా ఉండటం, టాటా గ్రూప్ మద్దతు, భవిష్యత్తు టెక్నాలజీపై చేస్తున్న పరిశోధనలు ఈ షేర్‌ను రేసులో ముందుంచుతున్నాయి. టెలికాం రంగంలో చైనా ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించాలనే ప్రపంచ దేశాల నిర్ణయం కూడా తేజస్ నెట్‌వర్క్ వంటి సంస్థలకు అంతర్జాతీయంగా కొత్త ద్వారాలను తెరుస్తోంది.

# ఇన్‌స్టాలో ప్రాణాలు కాపాడే ఫీచర్..



ఇన్‌స్టాగ్రామ్ టీనేజర్‌ల ప్రాణాలు కాపాడేందుకు సరికొత్త ఫీచర్ తీసుకువచ్చింది. టీనేజర్‌లు ఎవరైనా ఆత్మహత్య గురించి లేదా స్వీయహాని లాంటి పదాలను పదే పదే వెతికితే వెంటనే తల్లిదండ్రులకు అలర్ట్ మెసేజ్ వెళుతుంది.ఇన్‌స్టా మాతృ సంస్థ మెటా ప్రకారం.. ఇన్ స్టాలో ఎవరైనా సూసైడ్ సంబంధిత సమాచారం వెతికినట్టయితే వెంటనే సంబంధిత సమాచారం రాకుండా బ్లాక్ చేస్తుందని తెలిపింది. అంతే కాకుండా సెర్చ్ చేసినవారికి తక్షణసాయం కోసం హెల్ప్ లైన్‌కు మళ్లిస్తుందని పేర్కొంది. అయినప్పటికీ పదే పదే సెర్చ్ చేస్తే వినియోగదారుడికి మరింత సహాయం అవసరం అని నేరుగా తల్లిదండ్రులకు సమాచారం అందిస్తుందని తెలిపింది. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌కు లింక్ చేసిన ఈమెయిల్, కాంటాక్ట్ వివరాలు బట్టి ఈమెయిల్, టెక్స్ట్ మెసేజ్ లేదా వాట్సాప్ ద్వారా వార్నింగ్ మెసేజ్ పంపబడతాయని మెటా పేర్కొంది. అంతే కాకుండా తల్లిదండ్రులకు యాప్ లో సైతం నోటిఫికేషన్ వెళుతుందని తెలిపింది. ఈ ఫీచర్ వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలతో మాట్లాడి సమస్య పరిష్కరించడానికి, వారిని హాని చేసుకోకుండా కాపాడటానికి ఉపయోగపడుతుందని పేర్కొంది. ఇక ఈ ఫీచర్ మొదట యూఎస్, యూకే, ఆస్ట్రేలియాలో అందుబాటులోకి వస్తుందని తెలిపింది.

## కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు..

# భారీ నష్టాల్లో సెన్సెక్స్, నిఫ్టీ




అంతర్జాతీయ పరిస్థితులు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరు స్టాక్ మార్కెట్ల పై తీవ్రంగా చూపింది. ఈ రోజు ఉదయం నుంచి ప్రతికూల వాతావరణం ఎదుర్కొన్న భారతీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్ సుమారు 900 పాయింట్లు, నిఫ్టీ 300 పాయింట్ల మేర పతనం కావడానికి ఈ అంతర్జాతీయ పరిణామాలు కారణమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొత్త టారిఫ్ విధింపుల హెచ్చరికలు, అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇన్వెస్టర్లలో ఆందోళన కలిగించాయి. దీనికి తోడు, ముడి చమురు ధరలు బ్యారెల్కు 72 డాలర్లకు చేరడం, అమెరికా డాలర్ బలపడటం వంటి అంశాలు భారత రూపాయి పై ఒత్తిడి పెంచి, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఈఎఎఒ) నిధులను వెనక్కి తీసుకోవడానికి దారితీశాయి. అలాగే ఐటీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ంఎ) వల్ల తలెత్తే అంతరాయాలపై భయాలు ఇన్వెస్టర్లను కలవరపెట్టాయి. ఆంత్రోపిక్ వంటి కంపెనీలు కొత్త ఏఐ టూల్స్ విడుదల చేయడంతో, సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగ కోతలపై ఆందోళన మొదలైంది. ఇది కాకుండా, క్యూ3 (ఖ3) జీడీపీ గణాంకాలు వెలువడనున్న నేపథ్యంలో దేశీయంగా కూడా కొంత అస్థిరత చోటుచేసుకుంది. బ్యాంకింగ్, ఆటో, ఎఫ్ఎంసీజీ రంగాల్లో భారీగా లాభాల స్వీకరణ జరగడం వల్ల మార్కెట్లు కోలుకోలేకపోయాయి.

## బొగ్గు దిగుమతులు 30% తగ్గించుకోండి

బొగ్గు దిగుమతులను కనీసం 30% తగ్గించుకోవాలని విద్యుత్‌ప్లాంట్లకు కేంద్రం సూచించింది. దేశీయ బొగ్గు కలిపి వాడడాన్ని (బ్లెండింగ్) పెంచడం ద్వారా, ఈ ఏడాది కనీసం 15 మిలియన్ టన్నుల బొగ్గు దిగుమతిని నిలువరించవచ్చని భావిస్తోంది. ఈ ప్రణాళికతో దగ్గరి సంబంధాలున్న ప్రభుత్వ, పరిశ్రమ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద థర్మల్ బొగ్గు దిగుమతిదారుగా మనదేశం ఉంది. 2025లో ఇండొనేషియా, దక్షిణాఫ్రికా, రష్యా వంటి దేశాల నుంచి వచ్చిన 50 మిలియన్ టన్నుల బొగ్గును మనదేశంలోని విద్యుత్ ప్లాంట్లు వినియోగించాయి. ఈ ఏడాది 15 మి.టన్నుల మేర బొగ్గు దిగుమతుల్లో కోత వేయాలని కేంద్రం భావిస్తోందని తెలుస్తోంది. దేశంలో నాలుగింట మూడొంతుల విద్యుదుత్పత్తికి బొగ్గు పైనే జరుగుతోంది. దేశీయంగా నాణ్యమైన బొగ్గు లభిస్తున్నందున, ఇబ్బందులే ఉండవని విద్యుత్తు ప్లాంట్లకు ప్రభుత్వం వివరిస్తున్నట్లు సమాచారం. వేసవి కోసం బొగ్గు సరఫరా పెంపు..కోల్ ఇండియా: వేసవిలో విద్యుత్ వాడకం పెరుగుతుంది కాబట్టి, అదనపు విద్యుత్తు ఉత్పత్తి చేసేలా ప్లాంట్లకు బొగ్గు సరఫరా పెంచే పనిలో ఉన్నట్లు కోల్ ఇండియా తెలిపింది.

# అమెరికా పరిణామాలను గమనిస్తున్నాం

టారిఫ్‌లపై అమెరికా సుప్రీం కోర్టు తీర్పు అనంతరం, అగ్రరాజ్య పరిణామాలను గమనిస్తున్నట్లు వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ పేర్కొన్నారు. తీర్పు తర్వాత వాణిజ్య ఒప్పందం చర్చల విషయంలో భారత ధోరణి మారుతుందా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ 'అమెరికాతో కలిసి తుదిరూపునిచ్చిన సంయుక్త ప్రకటనను రు చూసే ఉంటారు. ఏవైనా పరిస్థితుల్లో మార్పులు ఉంటే, ఒప్పందం కూడా అందుకు తగ్గట్లే మారుతుందని అందులో ఉంది. ఇరు వర్గాలూ ఒప్పంద సమతౌల్యం కోసమే చూస్తాయ'ని అన్నారు. సంయుక్త ప్రకటన రెండు దేశాలకూ ప్రయోజనాన్నే అందించగలదని వివరించారు. 150 రోజుల వ్యవధికి ప్రపంచ దేశాల ఉత్పత్తులపై 10% టారిఫ్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈనెల 24న ప్రకటించి, తదుపరి ఆమొత్తాన్ని 15 శాతానికి పెంచుతున్నట్లు తెలిపారు. మధ్యంతర వాణిజ్య ఒప్పందంలో భాగంగా భారత వస్తువులపై సుంకాన్ని 50% నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా అంతక్రితం ప్రకటించింది. డెయిరీ, సోయాల్, పౌల్ట్రీ, జీఎమ్ ఆహారం, బియ్యం, గోధుమలు, మొక్కజొన్న వంటి అంశాల్లో మన రైతులకు పూర్తి రక్షణ ఉందని గోయల్ పేర్కొన్నారు.






## ఆ టీమ్‌తో జాగ్రత్తగా ఉండాలి



టీ20 ప్రపంచకప్‌లో ఆదివారం వెస్టిండీస్‌తో జరిగే మ్యాచ్ భారత్‌కు డూ ఆర్ డై లాంటిది. ఆ గేములో ఓడితే టోర్నీ నుంచి నిష్క్రమించాల్సిందే. ఈ క్రమంలో భారత జట్టుకు మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ఓ హెచ్చరిక చేశాడు. విండీస్‌ను తేలికగా తీసుకోవద్దన్నాడు. 'సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో భారత బ్యాటింగ్ తేలిపోయింది. అందుకే రైట్-లెఫ్ట్ కాంబినేషన్ అవసరమని వారు గుర్తించారు. గత మ్యాచ్ నుంచి నేర్చుకోవడం చాలా ముఖ్యం. వెస్టిండీస్ పూర్తిగా భిన్నమైన సవాల్. వాళ్లని తేలికగా తీసుకోలేం. వాళ్ల బ్యాటర్ల టాప్ ఫామ్‌లో ఉన్నారు. బౌలర్లు కూడా రాణిస్తున్నారు. ప్రత్యర్థి తప్పులు చేస్తే సరైన సమయంలో శిక్షిస్తారు. వెస్టిండీస్ బ్యాటర్లను కట్టడి చేయడానికి భారత్ పక్కా ప్లాన్‌తో రావాలి. ఆ జట్టు బ్యాటర్లు తొలి బంతి నుంచే షాట్స్ ఆడతారు. అందుకే భారత్ తెలివిగా ఆడాలి. ప్రణాళికలతో రావాలి. ఆదివారం జరిగే మ్యాచ్ కచ్చితంగా అద్భుతంగా ఉంటుంది.'అని గవాస్కర్ చెప్పుకొచ్చాడు.

# ఇంగ్లండ్.. హ్యాట్రిక్ కొట్టేనా?




న్యూజిలాండ్ వర్సస్ ఇంగ్లాండు మ్యాచ్‌లో సెస్‌పై దృష్టి పెట్టిన న్యూజిలాండ్‌కు మంచి ఆరంభం దక్కినా, ఆ జోరును భారీ స్కోర్‌గా మార్చుకోలేకపోయింది. పవర్ ప్లేలో దూకుడుగా ఆడి 56 పరుగులు జోడించిన ఓపెనర్లు టిమ్ సీఫర్ట్ (35), ఫిన్ అలెన్ (29) ఔటయ్యాక ఇన్నింగ్స్ గాడి తప్పింది.మిడిలార్డర్‌ను ఇంగ్లండ్ స్పిన్నర్లు బిగుసుకుపట్టారు. ఆదిల్ రషీద్ (2-28), విల్ జాక్స్ (2-23) కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో కివీస్ పరుగుల వేగం తగ్గింది. చివర్లో సారథి మిచెల్ శాంట్నర్ (9 నాటౌట్) ఆఖరి బంతిని సిక్సర్‌గా మలచడంతో న్యూజిలాండ్ 7 వికెట్లకు 159 పరుగులు చేసి, ఇంగ్లండ్‌కు 160 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.నాకౌట్ దశలో వరుసగా రెండు విజయాలతో జోరుదున్న ఇంగ్లండ్, ఈ మ్యాచ్‌లోనూ అద్భుత నియంత్రణ ప్రదర్శించింది. 180కు పైగా స్కోర్ చేసే స్థితిలో కనిపించిన కివీస్‌ను స్పిన్ ఉచ్చులో పడేసి 159కే పరిమితం చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్‌కు సీఫర్ట్, అలెన్ జంట వేగవంతమైన ఆరంభం అందించింది. జోఫ్రా ఆర్చర్ తొలి ఓవర్లో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసినా, తర్వాత సీఫర్ట్ వరుస బౌండరీలు, సిక్సర్‌తో ఒత్తిడి తిప్పికొట్టాడు.64 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యాన్ని చెరిపేసేందుకు కెప్టెన్ హ్యారీ బ్రూక్ ఆదిల్ రషీద్‌ను రంగంలోకి దింపగా ఫలితం దక్కింది. భారీ షాట్ ప్రయత్నంలో సీఫర్ట్ స్టంపౌట్ కావడంతో ఆ జోడీ విడిపోయింది. వెంటనే విల్ జాక్స్ బౌలింగ్‌లో అలెన్ ఔటవడంతో కివీస్‌కు వరుస దెబ్బలు తగిలాయి.రచిన్ రవీంద్ర (11), గ్లెన్ ఫిలిప్స్ (39) ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశారు. మూడో వికెట్‌కు 31 పరుగులు జోడించిన తర్వాత రవీంద్రను రెహాన్ అహ్మద్ పెవిలియన్‌కు పంపించాడు. అనంతరం మార్క్ చాప్‌మన్ (15)తో కలిసి ఫిలిప్స్ రన్‌రేట్ పెంచే యత్నం చేశాడు. అయితే డ్రింక్స్ బ్రేక్ అనంతరం చాప్‌మన్ స్టంపౌట్ కావడం మరో మలుపు.ఫామ్‌లో లేని డారిల్ మిచెల్ (3)ను లియామ్ డాసన్ ఔట్ చేయడంతో కివీస్ ఒత్తిడిలోకి వెళ్లింది. చివరి ఓవర్లో శాంట్నర్ సిక్సర్‌తో ముగింపు ఇచ్చినా, న్యూజిలాండ్ ఆశించిన స్థాయిలో స్కోర్ చేయలేకపోయింది.

# ఇవాళ ఓడితే ఇంటికే పాకిస్తాన్




టీ20 వరల్డ్ కప్ లో ఇవాళ పాకిస్తాన్ కు డూ ఆర్ డై మ్యాచ్. గట్టిగా కష్టపడితే సెస్‌లో పాకిస్తాన్ అడుగుపెట్టే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇంగ్లాండ్ చేతిలో శుక్రవారం న్యూజిలాండ్ మ్యాచ్ ఓడిపోయిన నేపథ్యంలో పాకిస్తాన్ జట్టుకు సెస్ ఛాన్సులు కాస్త పెరిగాయి. ఈ టోర్నమెంట్ భాగంగా ఇవాళ పాకిస్తాన్, శ్రీలంక మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ పై ఆతిథ్య శ్రీలంకపై భారీ విజయాన్ని నమోదు చేయాలి పాకిస్తాన్. అదే జరిగితే సెస్ పాకిస్తాన్ వెళ్లే ఛాన్స్ లు ఉంటాయి. ఈ మ్యాచ్ లో పాకిస్తాన్ మొదట బ్యాటింగ్ చేస్తే, శ్రీలంక పైన 65 నుంచి 70 పరుగుల తేడాతో విజయం సాధించాలని కథనాలు వస్తున్నాయి. ఒకవేళ శ్రీలంక మొదట బ్యాటింగ్ చేసి, పాకిస్తాన్ ఛేజింగ్ చేస్తే, 13 ఓవర్లలో టార్గెట్ ఎంత ఉన్నప్పటికీ ఫినిష్ చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు. అలా జరిగితేనే నెట్ రన్ రేట్ విషయంలో పాకిస్తాన్ కు అడ్వాంటేజ్ ఉంటుంది. అదే సమయంలో న్యూజిలాండ్ కంటే మెరుగైన రన్ రేట్ సాధిస్తుంది. తద్వారా సెస్ కు పాకిస్తాన్ వెళ్లే ఛాన్సు ఉంటాయి. అలా జరగకపోతే పాకిస్తాన్ ఇంటిదారి పట్టడం గ్యారెంటీ. అప్పుడు న్యూజిలాండ్‌కు సెస్ ఛాన్సు ఉంటాయి. మరిఇలాంటి నేపథ్యంలో పాకిస్తాన్ ఎలా మ్యాచ్ ఆడుతుందో చూడాలి.

## మళ్లీ డకౌతే..

### గంభీర్, సూర్య ఏమన్నారో చెప్పిన అభిషేక్

టీ20 వరల్డ్ కప్‌లో పేలవ ఫామ్‌తోఇబ్బంది పడిన భారత ఓపెనర్ అభిషేక్ శర్మ జింబాబ్వేపై హాఫ్ సెంచరీ బాది ఫామ్‌లోకి వచ్చాడు. ఈ మ్యాచ్‌కు ముందు అతను 0, 0, 0, 15 రన్స్‌తో విఫలమవ్వగా.. అతన్ని జట్టు నుంచి తప్పించాలన్న డిమాండ్ వ్యక్తమైంది.




కానీ, టీమ్ మేనేజ్‌మెంట్ అతనిపై నమ్మకం ఉంచి ఆడించగా.. జింబాబ్వేపై మెరుపులు మెరిపించి విమర్శకులకు సమాధానమిచ్చాడు. తన ఈ ఇన్నింగ్స్‌ను అభిషేక్ టీమ్ మొత్తానికి అంకితం చేశాడు. అతను మాట్లాడిన వీడియోను బీసీసీఐ శుక్రవారం సోషల్ డియాలో పోస్టు చేసింది. ప్రపంచకప్‌లో ఆరంభ మ్యాచ్‌ల్లో విఫలమవడంపై స్పందిస్తూ.. ఈ సమయంలో హెడ్ కోచ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్, సహచరులు తనకు మద్దతుగా నిలిచారని తెలిపాడు. మరో మ్యాచ్‌లో డకౌనా జట్టు నుంచి తప్పించమనే భరోసానిచ్చారని చెప్పాడు. 'నేను ఆశించిన ఆరంభం దక్కలేదు. ప్రారంభంలో నా ఆరోగ్యం కూడా బాగాలేదు. హాస్పిటల్ పాలయ్యా. వరల్డ్ కప్‌లాంటి టోర్నీలో దేశం తరపున తొలి మ్యాచ్‌ను అత్యుత్తమంగా ప్రారంభించాలనుకున్నా.ఇన్ని రోజులు సహచరులు నాకు మద్దతుగా ఉన్నారు. ముఖ్యంగా కోచ్, కెప్టెన్. మరో సున్నా చేసినా ఏం పర్వాలేదన్నారు. నువ్వు అన్ని గేములు ఆడతావని, జట్టును గెలిపిస్తావని చెప్పారు. ఆటగాడికి ఇలాంటి సపోర్ట్ చాలా ముఖ్యం.'అని అభిషేక్ చెప్పుకొచ్చాడు. తిరిగి ఫామ్ అందుకోవడం చాలా రిలీఫ్‌గా ఉందన్నాడు. 'నా కంటే నన్ను జట్టే నమ్మింది. అందుకే ఎమోషనల్ అయ్యా. 'అని చెప్పాడు.

# ఐపీఎల్ 2026 షెడ్యూల్ మరింత వెనక్కి..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ అభిమానులకు అలర్ట్. ఐపీఎల్ 2026 ( ఎఖఒ 2026) టోర్నమెంట్ కు సంబంధించిన కీలక అప్డేట్ వచ్చేసింది. ఈ టోర్నమెంట్ మార్చి 28వ తేదీ నుంచి ప్రారంభం కాబోతున్నట్లు నేషనల్ డియాలో కథనాలు వస్తున్నాయి. ముందుగా మార్చి 26వ తేదీ నుంచి ఈ టోర్నమెంట్ ప్రారంభమవుతుందని వార్తలు వచ్చినప్పటికీ.. రెండు రోజులు వెనక్కి వెళ్ళింది. అయితే దీనిపై ఇంకా అధికారిక




ప్రకటన రాలేదు కానీ, మార్చి 28వ తేదీ నుంచి టోర్నమెంట్ ప్రారంభించాలని ఐపీఎల్ కౌన్సిల్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మార్చి 28వ తేదీన ఐపీఎల్ 2026 టోర్నమెంట్ ప్రారంభమవుతే, మే 31వ తేదీ వరకు కొనసాగుతుంది. అంటే మార్చి 28వ తేదీన ప్రారంభ మ్యాచ్ జరిగితే, ఫైనల్ మ్యాచ్ 31వ తేదీన మేలో ఉంటుంది. ఈ మేరకు అతి త్వరలోనే అధికారిక ప్రకటన కూడా రాబోతున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ షెడ్యూల్ ఇప్పటికే రిలీజ్ అయినప్పటికీ.. ప్రారంభ తేదీని మాత్రం ప్రకటించలేకపోతున్నారు. దీనికి ప్రత్యేక కారణం ఉంది. ఈ ఎండాకాలం మొత్తం ఎన్నికల సీజన్ ఉంటుంది. కీలకమైన రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఏప్రిల్ నుంచి మే నెల పూర్తయ్యే వరకు మొత్తం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది. తమిళనాడు, వెస్ట్ బెంగాల్, కేరళ, పుదుచ్చేరి, అస్సాం రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మార్చి మొదటి వారంలో ఈ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆ షెడ్యూల్ వచ్చిన తర్వాత ఐపీఎల్ 2026 ( ఎఖఒ 2026) టోర్నమెంట్ ప్రారంభ తేదీ ఖరారు కాబోతుంది. అప్పుడే అధికారిక ప్రకటన వస్తుంది. ఇక ఈ ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వేదికలలో మార్పులు కూడా జరగబోతున్నట్లు తెలుస్తోంది. చెన్నై, కోల్ కత్తా, గౌహతి లాంటి వేదికలు ఇప్పటికే ఫైనల్ అయ్యాయి. అయితే ఈ వేదికలను మార్చాలా ? కొనసాగించాలా ? అనే దానిపై ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత నిర్ణయం తీసుకోనుంది ఐపీఎల్ యాజమాన్యం. ఇక మార్చి 28వ తేదీన తొలి మ్యాచ్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఆడే అవకాశాలు ఉన్నాయి. 2025 సమయంలో ఛాంపియన్ గా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు నిలిచిన సంగతి తెలిసిందే. దాదాపు 18 సంవత్సరాల తర్వాత టిల్ గెలిచింది బెంగళూరు. అయితే టిల్ గెలిచిన తర్వాత చిన్నస్వామి స్టేడియం దగ్గర తొక్కిసలాట కూడా జరిగింది. ఈ సంఘటనలో మొత్తం 11 మంది బెంగళూరు అభిమానులు కూడా మరణించారు. ఈ విషాద గాథ నేపథ్యంలో క్రికెట్ ప్రపంచం మొత్తం ఒక్కసారిగా మూగబోయింది. ఇక ఈ సంఘటనలో మొత్తం 11 మంది బెంగళూరు అభిమానులు మరణిస్తే, ఆర్సీబీ యాజమాన్యం, కర్ణాటక సర్కార్, కోహ్లీ భారీగా సాయం చేశారు.

## ఈ రోజు కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నాం

హుబ్బళ్లి వేదికగా కర్ణాటకతో జరుగుతున్న రంజీ ట్రోఫీ ఫైనల్‌లో జమ్మూకశ్మీర్ విజయం లాంఛనమే. ఈ నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌కు చెందిన టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ పర్వేజ్ రసూల్ ఆనందం వ్యక్తంచేశాడు. చాలా ఏళ్లుగా ఈ రోజు కోసమే ఎదురు చూశామన్నాడు. అలాగే దేశవాళీల్లో జమ్మూకశ్మీర్ జట్టు ప్రయాణాన్ని ఓ వార్తా సంస్థకు వివరించాడు. 'యుధ్వీర్‌సింగ్ కర్ణాటకలో జరిగిన మొదటి ఇన్నింగ్స్‌లో చివరి వికెట్ తీశాక



నేను చాలా ఆనందం వ్యక్తంచేశా. శనివారం (ఈ రోజు) జమ్మూకశ్మీర్ రంజీట్రోఫీ చాంపియన్స్‌గా అవతరించనుంది. ఇది ఇకపై కల కాదు.. వాస్తవం. మేం ఈ స్వప్నం సాకారం కావడం కోసం దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నాం' అని అతడు అన్నాడు. అలాగే అయిదు వికెట్ల ప్రదర్శన చేసిన బౌలర్ అఖిబ్ నబీని పర్వేజ్ రసూల్ ప్రశంసించాడు. 'మా కోసం అఖిబ్ నబీ అద్భుతం చేశాడు. ఇలాంటి ప్రదర్శనను ఎవరూ గుర్తించకుండా ఉండలేరు. త్వరలోనే అతడు టీమ్‌ఇండియాకూ ఎంపికవుతాడనిపిస్తోంది' అని పర్వేజ్ ఆనందం వ్యక్తంచేశాడు. తొలుత బ్యాటింగ్ చేసిన జమ్మూకశ్మీర్ తొలి ఇన్నింగ్స్‌లో 584 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసిన విషయం తెలిసిందే. తర్వాత కర్ణాటకను వారు 293 పరుగులకే కట్టడి చేశారు. అఖిబ్ నబీ 54 పరుగులిచ్చి 5 వికెట్లు తీసుకున్నాడు. దీంతో జమ్మూకశ్మీర్ 291 పరుగుల భారీ లీడ్ సాధించింది. జమ్మూకశ్మీర్.. రెండో ఇన్నింగ్స్‌లో లంచ్ బ్రేక్ అనంతరం.. 95 ఓవర్లు ముగిసేసరికి 4 వికెట్లు నష్టపోయి 285 పరుగులు చేసింది. ప్రస్తుతం లీడ్ 576 పరుగులుగా ఉంది.

# వుదయం సినిమా

# హిమయత్‌నగర్‌లో కలర్స్ హెల్త్ కేర్ 2.0

## ప్రారంభించిన హీరోయిన్ కేథరీన్ థెరీసా






నగరంలోని హిమయత్‌నగర్ తిరుమల ఎస్టేట్‌లో ప్రముఖ హెల్త్, వెల్‌నెస్ సంస్థ 'కలర్స్ హెల్త్ కేర్' తన నూతన బ్రాంచ్ 'కలర్స్ హెల్త్ కేర్ 2.0'ను ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి సౌతిండియన్ గ్లామరస్ హీరోయిన్ కేథరీన్ థెరీసా ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఆవిష్కరించారు.

ఆధునిక సాంకేతికతతో రూపుదిద్దుకున్న సౌకర్యాలను పరిశీలించిన కేథరీన్ థెరీసా, సంస్థ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఇటీవల ప్రతి ఒక్కరూ లైఫ్‌స్టైల్, ఫిట్‌నెస్, ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారు. ప్రజలకు అందం, ఆరోగ్యం కలగాలంటే ఇలాంటి ఆధునిక కేంద్రాలు అవసరం. 'కలర్స్ హెల్త్ కేర్ 2.0' ద్వారా నాణ్యమైన సేవలను అత్యాధునిక టెక్నాలజీతో అందించడం అభినందనీయం. ప్రతి ఒక్కరూ ఫిట్‌గా ఉండేందుకు సరైన ట్రీట్మెంట్ తీసుకోవాలి" అని పేర్కొన్నారు. కలర్స్ హెల్త్‌కేర్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట శివాజీ కూన మాట్లాడుతూ, "2004లో ప్రారంభమైన కలర్స్ హెల్త్ కేర్ లక్షలాది మంది కస్టమర్ల విశ్వాసాన్ని గెలుచుకుంది. 22 సంవత్సరాల నుండి 52 బ్రాంచిలు పూర్తయ్యాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా సేవలను అప్‌డేట్ చేస్తూ 2.0గా రూపాంతరం చెందింది. దేశవ్యాప్తంగా విస్తరణలో భాగంగా హిమయత్‌నగర్ బ్రాంచ్‌ను ప్రారంభించడం సంతోషకరం. హిమయత్‌నగర్ బ్రాంచ్‌ను ఆవిష్కరించిన కేథరీన్ థెరీసాకు కృతజ్ఞతలు. 22 ఏళ్ల అనుభవం మాకు మరింత నమ్మకం ఇచ్చింది. నగర ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ బ్రాంచ్‌ను ఏర్పాటు చేశాం. యూఎస్‌ఎఫ్‌డీఏ ఆమోదం పొందిన టెక్నాలజీతో అధిక బరువు, హెయిర్, స్కిన్ సమస్యలకు అంతర్జాతీయ ప్రమాణాల చికిత్సలను అందిస్తున్నాం ఆరోగ్యంగా, అందంగా ఉండాలన్న ప్రతి ఒక్కరి ఆశకు కలర్స్ హెల్త్ కేర్ ఎల్లప్పుడూ తోడ్పడుతుంది" అని అన్నారు. 5ఎం మీడియా ఆధ్వర్యంలో జైదీప్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి అభిమానులు, అతిథులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కొత్త బ్రాంచ్ ప్రారంభోత్సవానికి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# జీ5లో మార్చి 6 నుంచి గాంధీ టాక్స్ స్ట్రీమింగ్



థియేటర్లలో అద్భుతమైన స్పందన వచ్చిన తర్వాత 'గాంధీ టాక్స్' ఇప్పుడు మార్చి 6 నుండి జీ5లో ప్రపంచ డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధంగా ఉంది. ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళంలో అందుబాటులోకి రానుంది. మూవీమిల్, క్యోరియస్‌తో కలిసి జీ స్టూడియోస్ నిర్మించిన ఈ చిత్రం థియేటర్లలో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. కిషోర్ పాండురంగ్ బెలేకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'గాంధీ టాక్స్'లో విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి, అదితి రావు హైదరి, సిద్ధార్థ్ జాదవ్ వంటి అద్భుతమైన తారాగణం నటించింది. ఏఆర్ రెహమాన్ అందించిన మ్యూజిక్ ఈ చిత్రానికి మరింత ఆకర్షణగా నిలిచిన సంగతి తెలిసిందే. 'గాంధీ టాక్స్' అనేది వ్యక్తిగత నష్టం, ఆర్థిక ఒడిదుడుకులు, నైతిక సందిగ్ధతలను ఎదుర్కొన్న కొందరి వ్యక్తుల ప్రయాణం. వారి మార్గాలు, ప్రయాణాలు ఎలా కలిశాయి.. ఆ తరువాత కలిగిన పర్యవసానాలు ఏంటి? అనే ఆసక్తికరమైన అంశాలతో కథ సాగుతుంది. ఎలాంటి డైలాగ్స్ లేకపోయినా నటీనటుల పర్ఫామెన్స్, విజువల్స్, మ్యూజిక్‌తోనే కథను నడిపించిన తీరు అద్భుతంగా ఉంటుంది. ప్రేక్షకులకు లోతుగా లీనమయ్యే, కనెక్ట్ చేసేలా ఓ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను 'గాంధీ టాక్స్' ఇస్తుంది.

# VISA వింటారా సరదాగా నుంచి అనగా అనగా అమెరికా



అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'VISA వింటారా సరదాగా' చిత్రం నుండి తొలి గీతం 'అనగా అనగా అమెరికా' విడుదలైంది. విన్న తక్షణమే శ్రోతల హృదయాలను గెలుచుకుంటూ, అన్ని వేదికల్లోనూ విశేష స్పందనను సొంతం చేసుకుంటోంది. ఇప్పటికే టీజర్ అద్భుతమైన స్పందనతో అంచనాలను పెంచేయగా, ఇప్పుడు ఈ మధుర గీతం చిత్రంపై ఆసక్తిని రెట్టింపు చేసింది. 'అనగా అనగా అమెరికా' గీతం తక్షణ చార్ట్‌బస్టర్ అనడంలో సందేహం లేదు. మధురమైన సంగీతం, హృదయాన్ని తాకే సాహిత్యం, మనోహరమైన గానం, ఆకట్టుకునే విజువల్స్ ఇవన్నీ కలిసి ఎప్పటికీ మరిచిపోలేని ఒక అద్భుతమైన సంగీత అనుభూతిని అందిస్తున్నాయి.

ఈ పాటకు సనారె రాసిన సాహిత్యం వినసొంపుగా, అందరూ అనుభూతి చెందేలా ఉండి, శ్రోతల మనసులను తాకుతోంది. "అనగా అనగా అమెరికా.. కథ మొదలిక.. మది గదులని తెరువగా.." అంటూ అంటూ సాగిన సాహిత్యం కట్టిపడేసింది. ప్రతిభావంతులైన గాయకుడు సంజిత్ హెగ్డే తన మధుర గానంతో ఈ పాటకు ప్రాణం పోశారు. సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ ఎప్పటికీ నిలిచిపోయే శ్రావ్యమైన పాటలను రూపొందించడంలో తన నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకున్నారు.

# హన్సి ప్రొడక్షన్స్‌లో కొత్త చిత్రం



లవ్ డ్రామాలకు ఎప్పుడూ ఆదరణ ఉంటూనే ఉంటుంది. అందులోనూ ఎంటర్టైన్మెంట్ లవ్ డ్రామా జానర్స్ కు ప్రత్యేక ఆదరణ దక్కుతుంది. ప్రస్తుత ట్రెండ్ కు తగ్గట్టు హన్సి ప్రొడక్షన్స్ బ్యానర్ పై శనివారం గ్రాండ్ గా నూతన చిత్రం ప్రారంభమైంది. హన్సి ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మితమవుతున్న మొదటి చిత్రం ఈరోజు ఉదయం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి చిత్ర యూనిట్ తో పాటు సన్నిహితులు హాజరై విజయాశీస్సులు అందించారు. శ్రీ హన్సిక పెద్దిరెడ్డి నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి కో ప్రొడ్యూసర్ గా తవిటిరాజు తలచింతల వ్యవహరిస్తున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ రఘువర్ధన్ కోట్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్ర ప్రారంభోత్సవం సందర్భంగా ముహూర్తపు షాట్ కు శ్రీధర్ పెద్దిరెడ్డి క్లాప్ కొట్టారు. స్రవంతి పెద్దిరెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేయగా, శ్రీ హన్సిక పెద్దిరెడ్డి దర్శకుడికి స్క్రిప్ట్ ను అందజేశారు. ఈ చిత్రంలో యువ జంట జగన్ యోగి రాజు, నవ్య చిట్యాల హీరో హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ యంగ్ టాలెంట్ తో పాటు సీనియర్ నటులు దేవీ ప్రసాద్ ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. లక్ష్మణ్ మీసాల, పవన్ రమేష్, సునందిని, అంజు వాల్లుమన్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. నిర్మాత శ్రీ హన్సిక పెద్దిరెడ్డి మాట్లాడుతూ..''సినిమా అనేది నాకు ఒక కల. ఒక అభిరుచి. ఒక బాధ్యత. అదే ప్రేమతో ఇప్పుడు చిత్ర నిర్మాణంలోకి అడుగుపెడుతున్నాను. హన్సి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నా తొలి చిత్రాన్ని అత్యంత ప్రెస్టీజియస్‌గా నిర్మిస్తున్నాం. మా మొదటి ప్రాజెక్ట్ ఒక అందమైన ఎంటర్‌టైన్‌మెంట్ లవ్ డ్రామా. ప్రేమ, భావోద్వేగాలు, వినోదం ఈ మూడు ఎలిమెంట్స్ తో ప్రేక్షకులను అలరించేలా ఈ కథను ఎంపిక చేసుకున్నాం. ప్రేక్షకుల ఆశీస్సులు, మీడియా మిత్రుల ప్రోత్సాహం, సినీ పరిశ్రమలోని అందరి సహకారం మా బలం. మీ అందరి ప్రేమాభిమానాలతో ఈ ప్రయాణం విజయవంతం అవుతుందని విశ్వసిస్తున్నాను''అని అన్నారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ చేయనున్నట్టు దర్శకుడు రఘువర్ధన్ కోట్ల తెలియజేశారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు.

# రణబాలి నుంచి మ్యారేజ్ సాంగ్

## కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతూ బ్యూటిఫుల్ సాంగ్ రిలీజ్



విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న ఇటీవలే వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. అంగరంగ వైభవంగా జరిగిన వారి పెళ్లి వేడుక గురించి ప్రతి ఒక్కరూ మాట్లాడుకుంటున్నారు. ఈ సందర్భంగా ఈ కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతూ "రణబాలి"మూవీ టీమ్ ఈ చిత్రంలోని బ్యూటిఫుల్ వెడ్డింగ్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ భారీ పాన్ ఇండియా మూవీలో విజయ్ రణబాలిగా, రశ్మిక జయమ్మ పాత్రల్లో కనిపించనున్నారు. "రణబాలి"లో వీరి పెళ్లి వేడుక సందర్భంగా ఓ అందమైన పాట చిత్రీకరించారు. ఈ పాటలో అప్పట్లో పెళ్లి సందడి ఎంత సంప్రదాయంగా ఉండేదో చూపించారు. పసుపు దంచడం, గోరింటాకు రుబ్బడం, ఎద్దు బండి సవారీలో నూతన వధూ వరులను తీసుకురావడం, అత్తవారింట్లో నవ వధువు శుభప్రదంగా అడుగు పెట్టడం..ఇవన్నీ ఎంతో అందంగా ఈ పాటలో రూపొందించారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే 'ఎందయ్య సామీ, ఇంత కాస్తాందీ వెన్నెల, ఊపేస్తావుంది సిత్తరాల ఉయ్యాలా, వీచే గాలికి అత్తరద్దిందెవ్వరు, మారే ఝూముకి మందు పెట్టిందెవ్వరు, మాయదారి మనస్సాగక జాగరామన్నారా...' అంటూ సాగుతుందీ పాట. మ్యూజిక్ డైరెక్టర్స్ అజయ్ అతుల్ బ్యూటిఫుల్ గా ఈ పాటను కంపోజ్ చేశారు. రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో టీ సిరీస్ సమర్పణలో ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. "రణబాలి" సెప్టెంబర్ 11న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కు రాబోతోంది. ఇటీవల రిలీజ్ చేసిన ఈ చిత్ర టైటిల్ గ్లింప్స్ హ్యూజ్ రెస్పాన్స్ అందుకుంది. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య బ్రిటీష్ పాలనా కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా "రణబాలి" సినిమా రూపొందుతోంది.



# ఆర్కే ఫిలింస్ మహిళా కబడ్డీ



తెలంగాణ ఫిలింఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ తన ఆర్కే ఫిలింస్ బ్యానర్ పై నిర్మిస్తూ, దర్శకత్వం వహిస్తున్న చిత్రం మహిళా కబడ్డీ. ఈ చిత్రంలో ఇండియన్ వుమెన్స్ కబడ్డీ టీమ్ వైస్ కెప్టెన్ పూజ నర్వాల్, ఇండియన్ కబడ్డీ టీమ్ కోచ్ శ్రీనివాస్ రెడ్డి, హీరో సుమన్, అక్సాఖాన్, తులసి తో పాటు ఏడుగురు రియల్ కబడ్డీ ప్లేయర్స్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు . ఈ రోజు హైదరాబాద్ లో జరిగిన ప్రెస్ మీట్ లో ఈ చిత్ర వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూవీ టీమ్ ఇండియన్ వుమెన్స్ కబడ్డీ టీమ్ ప్లేయర్ పూజ నర్వాల్, ఇండియన్ కబడ్డీ టీమ్ కోచ్ శ్రీనివాస్ రెడ్డి, హీరో సుమన్, అక్సాఖాన్, తులసి, దర్శక నిర్మాత డా, ఆర్కే గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఇండియన్ కబడ్డీ టీమ్ కోచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పూజ నర్వాల్ వుమెన్ కబడ్డీ వరల్డ్ కప్ లో గోల్డ్ మెడలిస్ట్. నేను మన టీమ్ కు కోచ్ గా ఉన్నాను. ప్రో కబడ్డీ లీగ్ కు కోచ్ గా పనిచేశాను. త్వరలో వుమెన్ ప్రో కబడ్డీ లీగ్ కూడా రాబోతోంది. "మహిళా కబడ్డీ" సినిమా కోసం ఆర్కే గౌడ్ గారు నన్ను అప్రోచ్ అయ్యారు. మేమిద్దరం ఈ చిత్రం లో నటిస్తున్నాము. నాకు తెలిసిన విషయాలు ఆయనతో షేర్ చేసుకున్నాను. అలాగే ఇది మహిళల కబడ్డీ మూవీ కాబట్టి పూజ నర్వాల్ ను సంప్రదించి ఆమెతో ఈ కార్యక్రమంలో మాట్లాడిస్తే బాగుంటుందని అనుకున్నాం. క్రికెట్ తర్వాత కబడ్డీకే ఎక్కువ ఆదరణ ఉంది. క్రికెట్ లో మహిళల జట్టు ఎలా రాణిస్తున్నారో కబడ్డీలోనూ అలాగే ప్రతిభ చాటుతున్నారు అన్నారు.

# దైవ సన్నిధిలో అనన్య నాగళ్ల



వకీల్ సాబ్, మల్లేశం, పొట్టేల్, తంత్ర తదితర చిత్రాలలో ద్వారా హీరోయిన్గా నటించిన తెలుగు అమ్మాయి లాగల్ల నేడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి చెల్లెలు తాతాయగుంట అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ప్రస్తుతం ఆమె తెలుగు సినిమాలతో పాటు తమిళ్, హిందీ సినిమాలలో కూడా నటిస్తున్నారు. ఓ తమిళ్ చిత్ర షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె తాతాయుగుంట అమ్మవారిని దర్శనం పూర్తి చేసుకుని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. తాతయ్యగుంట అమ్మవారి గుడి చైర్మన్ మహేష్ యాదవ్ గారు ఆమెను ఆహ్వానించి పూజా కార్యక్రమాలు అన్ని ఆమె చేతుల మీదగా దగ్గర ఉండి చూసుకొని తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా నటి అనన్య నాగళ్ళ తనకు ఈ గుడిపట్ల అలాగే అమ్మవారి పట్ల ఉన్న విశ్వాసాన్ని తన మాటలలో తెలిపారు. తాను గతం నుండి అమ్మవారిని దర్శించుకోవాలని ఎన్నోసార్లు అనుకున్నప్పటికీ ఇప్పటికి ఆ సమయం వచ్చిందని, ఈ అమ్మవారి దేవాలయ విశిష్టత ఎన్నోసార్లు విన్నానని తెలిపారు. నేడు ఈ తాతాయుగుంట దేవాలయంలో అమ్మవారి దర్శనం ఒక అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. గతంలో కూడా తాతాయగుంట అమ్మవారి దేవాలయాన్ని నటి మీనాక్షి చౌదరి తదితరులు దర్శించుకోవడం జరిగింది.

# మృత్యుంజయ్ ట్రైలర్ విడుదల



ది కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీ విష్ణు ప్రస్తుతం హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహించిన 'మృత్యుంజయ్' అనే ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోన్నారు. ఈ చిత్రాన్ని లైట్ బాక్స్ మీడియా, పిక్చర్ పర్ఫెక్ట్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మించారు. 'సామజవరగమన'తో బ్లాక్ బస్టర్ హిట్ పెయిర్‌గా నిలిచిన శ్రీ విష్ణు, రెబా మోనికా జాన్ ఈ సినిమాతో మరోసారి ఆడియెన్స్‌ని పలకరించనున్నారు. 'మృత్యుంజయ్' టీజర్‌కు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గా రిలీజ్ చేసిన పాటకి కూడా యూట్యూబ్‌లో ఆదరణ దక్కింది. ఇక తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ రిలీజ్ చేశారు. ట్రైలర్‌ను రిలీజ్ చేసిన అనంతరం ఎన్టీఆర్ సోషల్ మీడియాలో పోస్ట్ వేస్తూ.. ''సన్నీ (సందీప్ గుణ్ణం) నా జీవితంలో ఓ భాగం. మా 18 సంవత్సరాల స్నేహంలో సన్నీలో నేను ఎన్నో గమనించాను. సన్నీకి తన తండ్రి గుణ్ణం గంగరాజు గారిలాగే ప్రత్యేకమైన కథలను గుర్తించే స్వభావం ఉంది. 'మృత్యుంజయ్' లాంటి ఓ యూనిక్ స్క్రిప్ట్‌తో అతను తన తొలి ప్రాజెక్ట్‌గా నిర్మాణంలోకి అడుగు పెడుతుండటం ఆనందంగా ఉంది' అని అన్నారు. మృత్యుంజయ్ ట్రైలర్ చూసి ఎన్టీఆర్ ప్రశంసల్ని కురిపించారు. ఉత్కంఠభరితంగా ఉందని, సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌లా ఉందని కొనియాడారు. తండ్రిని మిస్ అవుతున్న ఒక పిల్లవాడితో ఈ కథ ప్రారంభం అవుతున్నట్టుగా కనిపిస్తోంది. మళ్లీ ట్రైలర్ చివర్లో ఆ పిల్లాడికి, హీరో కథకి కనెక్ట్ చేసిన తీరు కూడా ఆకట్టుకుంటోంది. హీరోకి మాత్రమే కనిపించే ఆ హంతకుడు.. పోలీసులకు ఎందుకు కనిపించడం లేదు? అసలు ఆ వ్యక్తి ఎవరు? నేరం ఎలా జరిగింది? ఈ సమస్యను హీరో ఎలా పరిష్కరిస్తాడు? అనే ఆసక్తికరమైన ప్రశ్నలు తలెత్తేలా ట్రైలర్‌ను అద్భుతంగా కట్ చేశారు. సోషల్ మీడియా వేదికగా ఎన్టీఆర్ రిలీజ్ చేసిన ఈ ట్రైలర్ అందరిలోనూ మరింత ఉత్సుకతను పెంచేసింది. ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్‌గా రాబోతోన్న ఈ చిత్రంలో శ్రీ విష్ణు చాలా కొత్తగా కనిపించబోతోన్నారని స్పష్టంగా తెలుస్తోంది.

# హుషారు పిట్టలు నుంచి మంగళస్నానం



అన్షు, వాసవి గణేషన్ జంటగా రూపొందుతోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిలింస్ సంస్థలు విడుదల చేస్తున్నాయి. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం టీజర్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది. కాగా ఈ చిత్రం నుంచి తాజాగా మంగళస్నానం అనే హార్ట్ టచ్చింగ్ ఎమోషనల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఓ తండ్రి తన కూతురును ఎంత అల్లారు ముద్దుగా పెంచుకుంటాడో, ఆమెపై ప్రాణాలు పెట్టుకుని ఎలా ఉంటాడో ఈ పాటలో తెలుస్తుంది. తండ్రి కూతుళ్ల అనుబంధంతో ఈ పాట ఉంటుంది. ఎస్ఎస్ చిరంజన్ ఈ పాటకు సాహిత్యం అందించగా యోగి సురేష్, విహా ఈ గీతాన్ని ఆలపించారు. చరణ్ అర్జున్ సంగీతాన్ని అందించారు. త్వరలోనే చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈసందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ '' తండ్రి కూతుళ్ల మధ్య ఉండే అప్యాయత అనుబంధం తెలియజేసే పాట ఇది. ఈ సినిమా యువతీ యువకులు, వారి తల్లిదండ్రులు విడి విడిగా చూడాల్సిన కుటుంబ కథా చిత్రం. తప్పకుండా నేటి యువతకు హుషారు తెప్పించే చిత్రం ఇది. నా రియల్‌లైఫ్‌లో నా చుట్టుప్రక్కల జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తీశాను. ఈ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది. ఈ సినిమా చూసిన తరువాత అందరూ థ్రిల్ అయ్యి షాక్ అయ్యి ఔట్ అవుతారు' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ ''ఫస్టాఫ్ యూత్‌ఫుల్ కంటెంట్‌తో వెళ్లిన సెకండాఫ్‌లో ఓ మెచ్యూర్డ్ కంటెంట్ ఉంది. ఇది డెఫినెడ్‌గా మంచి సినిమా. ఈ సినిమా ద్వారా యూత్‌కు, తల్లిదండ్రులకు దర్శకుడు ఏదో విషయం చెబుతున్నాడు. ఈసినిమా చూసిన తరువాత అందరూ రెస్పాన్సబుల్‌గా ఫీల్ అవుతారు. ఓ మంచి విషయాన్ని ఓ ఎంటర్‌టైన్‌మెంట్ వేలో ఈ సినిమాలో దర్శకుడు చెప్పాడు. ఆర్టిస్టులు కూడా ఎంతో నేచురల్‌గా ఉంటుంది. ఖచ్చితంగా ఇది సక్సెస్‌ఫుల్ సినిమా' అన్నారు.

Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-3-95,Padmashali Street, Karimnagar-505001 Telangana. Editor : Sirikonda Maria, RNI No. TELTEL/2013/65079, E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.